
www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



20
కరీంనగర్
బుధవారం ○ 23-8-2017



- గోదావరికి జలకళ తీసుకువచ్చే ప్రాజెక్టు
- వలసపోయినవారు తిరిగివచ్చే అవకాశం
- ప్రాజెక్టును వెంటనే నిర్మించాలి
- పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ సభలో అన్ని వర్గాల డిమాండ్

'కాళేశ్వరం' తెలంగాణకు వరప్రదాయిని

కాళేశ్వరం ప్రాజెక్టుకు ప్రజామోదం లభించింది.. ఈ ప్రాజెక్టుతో పర్యావరణంపై పడనున్న ప్రభావం గురించి ప్రజల అభిప్రాయాన్ని సేకరించడానికి రేకుర్తి రాజశ్రీ గార్డెన్‌లో సమావేశం ఏర్పాటు చేశారు.. కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, ప్రజలు మాట్లాడుతూ తెలంగాణకు వరప్రదాయినిగా నిలవనున్న కాళేశ్వరం ప్రాజెక్టుకు వెంటనే అనుమతులివ్వాలన్నారు.. ఈ ప్రాజెక్టు ద్వారా గోదావరి సజీవంగా ఉండడంతోపాటు గ్రామాల్లోని చెరువులు నిండి భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు.. ఎస్సారెస్పీ నీటితో కళకళలాడే ఆయకట్టు ప్రాంతం సస్యశ్యామలమవుతుందని పేర్కొన్నారు. దీంతో వలసలు తగ్గి గ్రామాలకు పునర్వైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.. ప్రతి పక్షాలు, కొన్ని ప్రజా సంఘాలు నిరసన తెలిపాయి.. ప్రజాభిప్రాయ సేకరణ చట్టవిరుద్ధంగా జరుగుతున్నదని, వాయిదా వేయాలని డిమాండ్ చేశాయి..

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్

8లో, అభిప్రాయాలు 6లో



ప్రాజెక్టుకు మద్దతు తెలుపుతూ చేతులెత్తిన ప్రజాప్రతినిధులు, ప్రజలు



కార్యక్రమంలో మాట్లాడుతున్న సంజీవరెడ్డి

ఉపాధిహామీని ఎత్తివేయాలని ప్రభుత్వం కుట్ర

- ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి
- సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలి
- ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు జి సంజీవరెడ్డి

-గణేశ్‌నగర్

20లో



ప్రజాభిప్రాయ సేకరణ వాయిదావేయాలి

డీసీసీ అధ్యక్షుడు కటకం మృత్యుంజయం

6లో

గణేశ్ నవరాత్రోత్సవాలు,

బక్రీద్‌కు పటిష్ట బందోబస్తు

- విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తీసుకోవాలి
- కరీంనగర్ రేంజ్ డీఐజీ సి రవివర్మ

-కరీంనగర్ క్రైం

20లో



సమావేశంలో మాట్లాడుతున్న డీఐజీ రవివర్మ



- కార్యాలయంలోనికి చొచ్చుకెళ్లేందుకు కార్యకర్తల యత్నం
- అడ్డుకున్న పోలీసులు, బండి సంజయ్ సహా కార్యకర్తల అరెస్టు
- వినాయక చవితి ఏర్పాట్లలో జాప్యంపై ఆగ్రహం

-కరీంనగర్ టౌన్



బీజేపీ నాయకులు, కార్యకర్తల ఆందోళన

బీజేపీ బల్దియా ముట్టడి
ఉద్రిక్తం..

3లో

జాతీయ స్థాయి పోటీల నిర్వహణకు కృషి ...

హ్యాండ్‌బాల్ సంఘం జిల్లా కార్యదర్శి బాసరవేని లక్ష్మణ్



ఇంటర్వ్యూ

కరీంనగర్ స్పోర్ట్స్: హ్యాండ్‌బాల్ క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి బాసరవేని లక్ష్మణ్ అన్నారు. జిల్లాలో హ్యాండ్‌బాల్‌కు మంచి ఆదరణ ఉందని ఆయన తెలిపారు. పలువురు క్రీడాకారులు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా హాస్టల్‌లో ప్రవేశం పొంది పలు ఉద్యోగాలు సాధించారన్నారు. ఆయన ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు తెలిపారు.

ఆంధ్రజ్యోతి: జిల్లా క్రీడాకారుల ప్రతిభ ఎలా ఉంది?

లక్ష్మణ్: రాష్ట్రంలో జిల్లా హ్యాండ్‌బాల్ క్రీడాకారులకు తిరుగు లేదు. పురుషుల జట్టు, జూనియర్స్ జట్టుకు నేను కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి పలు కోచింగ్ క్యాంపులు నిర్వహించాము. జిల్లాకు చెందిన బాస మహేశ్ నేషనల్ హ్యాండ్‌బాల్ అకాడమీకి ఎంపికై అంతర్జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నాడు.. ఎం జయంత్, రమేష్, అనిల్ కుమార్ రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించి బంగారు పతకాలు సాధించారు.

ఆంధ్రజ్యోతి: హ్యాండ్‌బాల్ క్రీడాకారులకు ఉద్యోగ అవకాశాలు ఎలా ఉన్నాయి?

లక్ష్మణ్: హ్యాండ్‌బాల్ అంతర్జాతీయ స్థాయి క్రీడ. ప్రపంచంలో వేగవంతమైన క్రీడ. జాతీయస్థాయి, అంతర్జాతీయస్థాయిలో ప్రతిభ చాటిన క్రీడాకారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోలీస్, రైల్వేస్, డిఫెన్స్, ఆర్మీ విభాగాల్లో ఉద్యోగాలు కల్పిస్తున్నాయి. జిల్లాకు చెందిన ఎస్ శ్రీనివాస్, డి మల్లేష్, సంగీత్‌కుమార్, శ్రీనివాస్ వివిధ సంస్థల్లో ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

ఆంధ్రజ్యోతి: క్రీడాభివృద్ధికి మీరు తీసుకుంటున్న చర్యలు?

లక్ష్మణ్: జిల్లాలో హ్యాండ్‌బాల్ క్రీడకు మంచి ఆదరణ ఉంది. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేసి పోటీలు నిర్వహిస్తున్నాం. ఇది ఒలంపిక్ క్రీడ కాబట్టి విద్య, ఉద్యోగ రిజర్వేషన్లకు ఉపయోగపడుతుంది. జాతీయస్థాయి, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు ప్రయాణఖర్చులు, దుస్తులు పంపిణీ చేస్తున్నాము.

ఆంధ్రజ్యోతి: మీ భవిష్యత్ కార్యక్రమాలు ఏమిటి?

లక్ష్మణ్: కరీంనగర్‌లోనే కాకుండా తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర కార్యదర్శి ప్రతిభగల క్రీడాకారులను వెలికితీసేందుకు ప్రతిఏటా తెలంగాణ టాలెంట్ హంట్ నిర్వహిస్తాము.క్రీడాభివృద్ధికి ప్రణాళిక సిద్ధం చేశాం. వచ్చే విద్యాసంవత్సరం రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నాం.

ఆంధ్రజ్యోతి: మీ క్రీడా నేపథ్యం ఏమిటి?

లక్ష్మణ్: నేను మొదటి నుంచి హ్యాండ్‌బాల్ క్రీడాకారుడినే. అథ్లెటిక్స్, హ్యాండ్‌బాల్ పలు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నాను. హ్యాండ్‌బాల్ క్రీడలో మినీ నుంచి సీనియర్ నేషనల్ వరకు ఆంధ్రప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహించాను. మూడుసార్లు రాష్ట్ర జట్టుకు నాయకత్వం వహించాను. జిల్లా నుంచి మొదటి సీనియర్ నేషనల్ ఆడిన వ్యక్తిని నేను. ఇండియా క్యాంప్‌కు ఎంపికయ్యాను. హ్యాండ్‌బాల్ క్రీడలో గాంధీనగర్ గుజరాత్‌లో ఎన్ఐఎస్ చేశారు. వ్యాయామ విద్యను అభ్యసించాను. నా శిక్షణలో 300 మందికి పైగా శిక్షణ పొంది జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నారు.

పిల్లలు పిడుగులు





ఖేల్

ఈ పిల్లలు చూడడానికి అమాయకుల్లా ఉంటారు. కాని బరిలోకి దిగారంటే ప్రత్యర్థులకు చుక్కలు చూపుతారు..కుంగ్‌ఫూలో అద్భుతమైన ప్రతిభను చూపుతూ పలువురి మన్ననలు అందుకుం టున్నారు. వైవిధ్యమైన రీతిలో కుంగ్‌ఫూ విన్యాసాలు చేస్తూ ఎదుటి వారిని భయభ్రాంతులకు గురి చేస్తారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని తమో కుంగ్‌ఫూ మార్షల్ ఆర్ట్స్ అకాడమిలో రెండు సంవత్సరాలుగా కోచ్ ఆర్ ప్రసన్నకృష్ణ వద్ద శిక్షణ పొందుతున్న వీరు తమ ప్రతిభతో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటూ పతకాలను సాధిస్తున్నారు. ప్రత్యర్థుల దాడి నుంచి తమను తాము రక్షించుకోవడానికి వీలుగా కుంగ్‌ఫూలోని ఎనిమల్ స్టైల్స్‌ను, అటాకింగ్స్, బ్లాకింగ్ అంశాల్లో శిక్షణ పొందుతున్నారు. వెపన్, నాన్ చాక్, కర్రసాము, కత్తిసాము, తదితర అంశాలను ప్రదర్శించడం వీరి ప్రత్యేకత. పలు జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధించారు.. వీరిని ఆంధ్రజ్యోతి పలకరించగా వారు తెలిపిన అభిప్రాయాలు...

◆ కరీంనగర్ స్పోర్ట్స్

కుంగ్‌ఫూతో ఆత్మస్థైర్యం..

- ఆర్ ప్రసన్నకృష్ణ, కోచ్



కుంగ్‌ఫూ నేర్చుకోవడం వల్ల మొదటగా విద్యార్థులలో శారీరక శక్తి పెరుగుతుంది. ఎంతో ఆత్మస్థైర్యంగా, ధైర్యంగా ఉంటారు. కుంగ్‌ఫూ నేర్చుకున్న వారు ఎలాంటి ఆటలలోనైనా నైపుణ్యం సాధించ గలరు. కుంగ్‌ఫూ అనేది క్రీడనే కాదు. ఒక అద్భుతం, దాని గురించి మాటల్లో వివరించలేం. జిల్లా క్రీడాకారులు ఈ ఆటలో మంచి ప్రతిభను చాటుతున్నారు.

● అన్నయ్య స్ఫూర్తితో...

- సిహెచ్ హర్షిత



మా అన్నయ్యను చూసి నేను కూడా ప్రతి రోజు ఉదయం కుంగ్‌ఫూ తరగతులకు వెళ్తున్నాను. కుంగ్‌ఫూ క్రీడను చాలా కష్టంతో ఇష్టపడి నేర్చుకుంటున్నాను. ఈ శిక్షణతో భవిష్యత్తులో నేను రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాల్గొని పతకాలు సాధిస్తా. వరంగల్, కరీంనగర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి, ఢిల్లీలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నా.

తల్లిదండ్రుల ప్రోత్సాహంతో...

- జె శ్రీచరణ్



మాది చాలా పేద కుటుంబం. తల్లిదండ్రుల ప్రోత్సహంతో కుంగ్‌ఫూలో శిక్షణ తీసుకుంటున్నాను. రాష్ట్రంలో వివిధ జిల్లాలో జరిగినటు వంటి కుంగ్‌ఫూ కరాటే పోటీల్లో పతకాలు సాధించాను. మెరుగైన శిక్షణను తీసుకొని అంతర్జాతీయ స్థాయిలో బంగారు పతకాలు సాధిస్తాను. ఇప్పటి వరకు మూడు రాష్ట్ర స్థాయి, ఒక జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధించాను.

కుంగ్‌ఫూ అంటే నాకు చాలా ఇష్టం...

- సిహెచ్ చరణ్‌తేజ



నాకు చిన్నతనం నుంచి యుద్ధ కలలపైన ఆసక్తి ఉండేది.. దీనిని గమనించిన నా తల్లిదండ్రులు కుంగ్‌ఫూలో శిక్షణ ఇప్పిస్తున్నారు. ఫలితంగా రాష్ట్ర స్థాయిలో ఇప్పటి వరకు జరిగిన పోటీల్లో నేను పాల్గొని ప్రతిభ చాటాను. ప్రతి టోర్నమెంట్‌లో మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నాను. ఇంకా ఇలాంటి విజయాలు సాధిస్తా.

ఐఏఎస్ లక్ష్యంగా ముందుకు...

- ఈ అంజనా



నా తల్లిదండ్రుల ప్రోత్సహంతో కుంగ్‌ఫూలో శిక్షణ తీసుకుంటున్నాను. ఉదయం 5.30 గంటల నుంచి 7.30 గంటల వరకు శిక్షణలో పాల్గొంటాను. ఇది వరకు ఎన్నో రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని పలు పతకాలు సాధించాను. ఈ శిక్షణతో పొందిన ధైర్యం, సహస లక్షణాలతో భవిష్యత్తులో ఐఏఎస్ లక్ష్యంగా ముందుకు సాగుతున్నాను.

ఇల్లందకుంట ఆలయ సమాచారం

ఇల్లందకుంట: అపర భద్రాదిగా పేరుగాంచిన శ్రీసీతా రామచంద్రస్వామి దేవాలయంలో భక్తులతో కిటకిటలాడుతుంది. భక్తుల సౌకర్యార్థం పాలకవర్గం వివిధ రకాలైన ఆర్జిత సేవలను అందుబాటులో ఉంచింది. వచ్చే శ్రావణ మాసాన్ని దృష్టిలో ఉంచుకొని భక్తులు పెద్దఎత్తున తరలివస్తారని భావించిన పాలకవర్గం ఏర్పాట్లు చేస్తుంది.

ఉదయం 3:45 గంటలకు మంగళ వాయిద్యాలు

4:30 గంటలకు సుప్రభాతం

5 గంటలకు పూజ కార్యక్రమాలు

6 గంటల నుంచి 7గంటల వరకు ఆరాధన

7 గంటల నుంచి 11:50 గంటల వరకు స్వామివారి దర్శనం, తీర్థ ప్రసాద వితరణ, అర్చన, ఆర్జిత సేవలు జరుపబడును.

మధ్యాహ్నం 12 గంటలకు ద్వార బంధనం, రాజభోగం, ఆరగింపు



● 12గంటల నుంచి 6గంటల వరకు స్వామివారి సర్వదర్శనం సాయంత్రం: 6 నుంచి 7:30 గంటల వరకు స్వామి వారి లఘు దర్శనం రాత్రి 10 గంటలకు ద్వార బంధనం

ప్రభుత్వ పాఠశాలలకు క్రీడా నిధులు అందించాలి

● కట్ట సంతోష్, పెటా జిల్లా సభ్యుడు

ఉద్యోగి వాయిస్



కరీంనగర్ స్పోర్ట్స్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన క్రీడా నిధులు లేక పాఠశాలల్లో క్రీడలు కనుమరుగ వుతున్నాయి. జిల్లాలోని పాఠశాలల్లో క్రీడాకారులు తయారవుతున్నప్పటికి ఈ పాఠశాల స్థాయిలో నిధులు లేకవారు జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొనలేక పోతున్నారు. క్రీడలపై ఆసక్తి ఉన్న పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు తమ సొంత డబ్బులు వెచ్చించి క్రీడాకారులను జిల్లా రాష్ట్ర స్థాయి పోటీలకు తీసుకువెళుతున్నారు. దీంతో అనేక మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొన లేకపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ పాఠశాలలకు క్రీడా నిధులను అందించాలి. వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులను అప్‌గ్రేడ్ చే స్తున్నామని జీవోను విడుదల చేసినప్పటికీ ఆ ప్రక్రియను ప్రారంభించలేదు. ఇకనైనా పీఈటీ పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలి. సీపీఎస్ విధానా న్ని రద్దు చేసి ప్రభుత్వ ఉద్యోగులంద రికి జీపీఎఫ్ విధానాన్ని ప్రారంభించాలి. ఈ విద్యా సంవత్సరం నుంచైనా ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న క్రీడా వసతులను మెరుగు ప ర్చేందుకు అవసరమైన క్రీడా నిధులను ప్రభుత్వం అందించాల్సిన అవసరం ఉంది. మైదానాలు లేని ప్రభుత్వ పాఠశాలలకు మైదానాలను కేటాయించి వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులను మంజూరు చేయాలి. ఎస్‌జీఎఫ్ క్రీడలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన నిధులను విద్యా సంవత్సరం ప్రారంభంలోనే అందించాల్సిన అవసరం ఉంది.

మామిడికుంట చెరువులో చేపల మృతి

● సుమారు రూ. 5 లక్షల నష్టం



మృతి చెందిన చేపలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

తిమ్మాపూర్: మండలంలోని అల్గునూర్ గ్రామ శివారులోని మామిడికుంట చెరువులో మత్స్యకారులు పెంచుతున్న చేపలు మృతి చెందాయి. రెండు రోజుల నుంచి సుమా రు 5 లక్షల రూపాయల విలువ గల చేపలు మృతి చెందినట్లు స్థానిక మత్స్యకారులు తెలిపారు. చేపలు మృతికి కారణాలు తెలియరాలేదు. ఈ కుంటపై 73 కుటుంబాలు ఆధారపడి ఉన్నాయి. రవులు, బొచ్చెలు, బంగారుతీగ, బొమ్మె చేపలు చనిపోయిన వాటిలో ఉన్నాయి. మిగతా చేపలను వలలు వేసి పట్టుకొని అమ్మకానికి తరలించారు. ప్రభుత్వం ఆదుకోవాలని మత్స్యకారులు డిమాండ్ చేశారు. స్థానిక శాసనసభ్యులు రసమయి బాలకిషన్ చెరువు వద్దకు వెళ్లి పరిశీలించారు. చేపలు ఏ విధంగా చనిపోయాయో ల్యాబ్‌కి పంపి పరీక్షలు నిర్వహించాలని కోరారు. ప్రభుత్వ పరంగా మత్స్యకారులను ఆదుకుంటామన్నారు. ఎమ్మెల్యే వెంట సర్పంచ్ చిందం కిష్టయ్య, ఎంపీటీసీ స్వామిరెడ్డి, సిరిసిల్ల అంజయ్య, బొల్లాడి నర్సింహరెడ్డి, జూవ శ్రీనివాస్‌రెడ్డి, శిల్ల పర్శరాములు, సల్ల రాజయ్య ఉన్నారు.

73 కుటుంబాలు బతుకుతున్నాయి...



శిల్ల పర్శరాం, మత్స్యకారుడు

మామిడికుంట చేపలపై దాదాపు 73 కుటుంబాలు బతుకుతున్నాయి. రాత్రింభవళ్లు ఇక్కడే ఉండి చేపలను సంరక్షించుకుంటే ఈ విధంగా చనిపోవడం బాధాకరం.

రూ.2 లక్షలతో చేప పిల్లలను వేశాం...



తాటికొండ అనిల్, మత్స్యకారుడు, అల్గునూర్

మామిడికుంట చెరువులో 10 నెలల క్రితం కుటుంబానికి రూ.2 వేలు చొప్పున జమ చేసి రూ.2 లక్షలతో చేప పిల్లలను వేశాం. ప్రస్తుతం కిలో పైనే పెరిగాయి. 2 సంవత్సరాలు దీన్ని కాపాడాలి. కాని 10 నెలలకే మృతి చెందాయి.

ప్రభుత్వం ఆదుకోవాలి...



శిల్ల లక్ష్మయ్య, మత్స్యకారుడు, అల్గునూర్

చేపలు చనిపోవడానికి కారణాలు తెలియదు. కాని ఐదు లక్షల రూపాయలకు పైగా విలువైన చేపలు చనిపోయాయి. ప్రభుత్వం మా కుటుంబాల్ని ఆదుకోవాలి.

బ్యాంక్‌ల సమ్మె విజయవంతం

టవర్‌సర్కిల్: ప్రభుత్వరంగ బ్యాంక్‌ల్లోని ప్రభుత్వ వాటాను విక్రయిస్తూ ప్రైవేటీకరణ దిశగా ప్రభుత్వం చేపడుతున్న విధానాలను వ్యతిరేకిస్తూ మంగళవారం జిల్లాలోని అన్ని బ్యాంక్‌ల శాఖలు నిర్వహించిన సమ్మె విజయవంతమయింది. దేశ వ్యాప్త బ్యాంకింగ్ రంగంలోని 9 యూనియన్లు ఈ బంద్‌లో పాల్గొన్నాయి. అన్ని బ్యాంక్‌లు బంద్ పాటించడంతో ఖాతాదారులు ఇబ్బందులు పడ్డారు. యూనియన్ బ్యాంక్ ప్రధాన శాఖ ఎదుట మంగళవారం ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎ జగన్నాథం, రాహుల్‌రాజ్, కృష్ణమూర్తి, అంజనేయులు, సాగర్ (అధికారులు) ప్రదర్శనలో రియాజ్, సంపత్, శ్రీధర్, విజయ, శంకర్ (కరీంనగర్), రాకేష్ (చొప్పదండి), నాగరాజ్ (వెల్గి), హరిప్రసాద్, వెంకటేష్ (కొత్తపల్లి), ప్రేమల, కవిత, కొండయ్య, సుజాత, కనకరాజు (సిద్దిపేట), కిరణ్ (మహదేవపూర్), పావని, అనలక్ష్మి, శ్రీనివాస్ (ఆరెపల్లి) తదితరులు పాల్గొన్నారు. ఆంధ్రాబ్యాంక్ అవార్డు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నగరంలోని ఆంధ్రాబ్యాంక్ జోనల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం జోనల్ కార్యదర్శి శ్రీరాం భద్రయ్య, నాయకులు పి శంకర్, వి దామోదర్, కె సురేందర్, రాజ్‌కుమార్, పనికిరణ్, కరుణాకర్, బీమ్లా, సదానందం తదితరులు పాల్గొన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ ఆధ్వర్యంలో ఎస్‌బీఐ ప్రధాన కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం రీజియన్ కార్యదర్శి రాధాకిషన్, నాయకులు కె వెంకటేశ్వర్లు, ఎం రత్నాకర్, పవన్, మాధవి, పోచయ్య, శేఖర్, యాసిన్, ఈశ్వర్, వెంకట్ పాల్గొన్నారు. ముకరంపురలోని ఇండియన్ బ్యాంక్ జోనల్ కార్యాలయం వద్ద ఐబి ఈయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.



ఆంధ్రాబ్యాంక్ జోనల్ ఆఫీసు ఎదుట ధర్నా చేస్తున్న ఉద్యోగులు

ఈ ధర్నాలో ఇండియన్ బ్యాంక్, అలహాబాద్ బ్యాంక్, ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్, బ్యాంక్ ఆఫ్ మహరాష్ట్ర, బ్యాంక్ ఆఫ్ బరోడాలకు సంబంధించిన సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రాకేష్, ఖదీర్, రంజిత్, శ్రీకాంత్, సాయి, వెంకన్న, నరేష్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బల్దియా ముట్టడి ఉద్రిక్తం..

కరీంనగర్ టౌన్: వినాయక చవితి పండుగకు ముందస్తు ఏర్పాట్లు చేయడంలో నగరపాలక సంస్థ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ బీజేపీ నగరశాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన బల్దియా ముట్టడి కార్యక్రమం ఉద్రిక్తంగా మారింది. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండిసంజయ్‌కుమార్, నగర అధ్యక్షుడు బేతి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆర్టీసీ బస్టాండ్ మిడిల్ గేట్ నుంచి నిరసన ప్రదర్శనగా మున్సిపల్ కార్యాలయానికి చేరుకొన్నారు. మున్సిపల్‌ను ముట్టడించేందుకు ప్రయత్నించగా పోలీసులు మున్సిపల్ ప్రధాన ద్వారాన్ని మూసివేసి అడ్డుకున్నారు. దీంతో ప్రధాన ద్వారం వద్దనే బల్దియా అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కొందరు కార్యకర్తలు గేట్ పైకి ఎక్కి కార్యాలయంలోకి వెళ్లేందుకు ప్రయత్నించగా, మరి కొందరు ఒక్కసారి గా గేట్‌ను తోసుకొని లోనికి వెళ్లేందుకు విఫలయత్నం చేశారు. వన్‌టౌన్ సీఐ తుల శ్రీనివాస్, ఎస్ఐ సురేందర్‌లు గట్టిబందోబస్తు ఏర్పాటు చేసి లోనికి వెళ్లకుండా అడ్డుకోవడంతో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. సీఐ తుల శ్రీనివాస్ జోక్యంతో కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ హిందువుల పండుగల పట్ల వివక్షత చూపుతున్నారని, మెజార్టీ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రతి సంవత్సరం వినాయక చవితి పండుగకు ఏర్పాట్లు చేయకుండా కేవలం నిమజ్జనం రోజున తూతూ మంత్రంగా ఏర్పాట్లు చేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. మరో మూడు రోజుల్లో వినాయక చవితి నవరాత్రోత్సవాలు ప్రారంభం కానుండగా కనీసం టెండర్ ప్రక్రియ కూడా నిర్వహించ లేదని మండిపడ్డారు. ఇతర మతాలకు చెందిన పండుగల సమయంలో విస్తృత ఏర్పాట్లు చేసే అధికారులు మెజార్టీ హిందువుల పండుగల సందర్భంగా వివక్షత చూపిస్తున్నారని ఆరోపించారు. ఈరోజు నుంచే పనులు ప్రారంభించాలని లేని పక్షంలో ఇక్కడే ఆందోళన కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఆందోళన చేస్తున్న నాయకుల వద్దకు ఈఈ మోహన్‌కుమార్, బిల్‌కలెక్టర్ బాల్‌రెడ్డితో కలిసి రాగా, బండి సంజయ్ వారిని పండుగ ఏర్పాట్లపై నిలదీశారు. వెంటనే పనులు ప్రారంభించకుంటే మున్సిపల్ కార్యాలయానికి వినాయకులను తీసుకు వచ్చి పూజిస్తామని హెచ్చరించారు. తదుపరి జరిగే పరిణామాలకు అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అయితే టెండర్ ప్రక్రియను చేపట్టామని, పనులను త్వరలోనే ప్రారంభిస్తామని ఈఈ మోహన్‌కుమార్ చెప్పిన సమాధానానికి బీజేపీ కార్యకర్తలు శాంతించకుండా అక్కడే కూర్చొని ధర్నా చే శారు. దీంతో పోలీసులు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండి సంజయ్‌కుమార్, నగర అధ్యక్షుడు బేతి మహేందర్‌రెడ్డి, యువమోర్చా అధ్యక్షుడు బోయినపల్లి ప్రవీణ్‌కుమార్, పి.సుజాతరెడ్డి, సుంకె యశోధ, బండ అనిత, నాయకులు సంజిత్‌సింగ్, బండ రమణారెడ్డి, దుబాల శ్రీనివాస్, కచ్చు రవి, దుర్శేటి సంపత్, సింగిరాల రామరాజు, జవ్వాజి రమేశ్, లడ్డు ముందడా, పాదం శివరాజ్, ఎన్.భాస్కర్, పాశం తిరుపతి, జెల్లోజుచిట్టిబాబు, పసుల విజయ్, ఆకుల నరేశ్, సృజన్ తదితరులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.



ఈఈ మోహన్‌కుమార్‌తో వాగ్వాదం చేస్తున్న బండి సంజయ్‌కుమార్

ముగిసిన నవోదయ క్లస్టర్ క్రీడల పోటీలు

చొప్పదండి: నవోదయ విద్యాలయాల క్లస్టర్ లెవల్ (రాష్ట్ర స్థాయి) పోటీలు ముగిసాయి. ఖోఖో, కబడ్డీ, యోగా, చెస్ విభాగాలలో పోటీలను నిర్వహించి రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశారు. ఖోఖోలో అండర్14, అండర్-17, అండర్-19 బాల బాలికల విభాగం లో 12 మంది చొప్పున, కబడ్డీలో అండర్-14, అండర్-17, అండర్-19 బాల బాలికల విభాగాలలో 9 మంది చొప్పున రీజనల్ స్థాయికి ఎంపిక చేశారు. యోగాలో అండర్-14, అం డర్-17, అండర్-19లో బాలబాలికల విభాగాలలో అయిదుగురు చొప్పున, చెస్ అండర్-14, అండర్-17, అండర్-19 బాల బాలికల విభాగాలలో ముగ్గురు చొప్పున ఎంపిక చేశారు. ప్రిన్సిపాల్ మంగతాయారు, ఉపాధ్యాయులు పోటీలను పర్యవేక్షించారు. న్యాయనిర్ణేతలుగా ఖోఖోకు వి సూర్యప్రకాశ్, బి శ్రీనివాస్, కబడ్డీకి నిరంజన్, డి సత్యనంద్, చెస్‌కు కె అనూప్‌కుమార్, యోగాకు వి కిష్టయ్య వ్యవహరించారు.

రామడుగులో హ్యాండ్‌బాల్ సెలెక్షన్స్

రామడుగు: రామడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాలుర (అండర్-15) సెలెక్షన్స్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంఈవో వేణుకుమార్, హెచ్ఎం వసంత లక్ష్మిలు ప్రారంభించగా నాలుగు జిల్లాల పరిధిలోని 195 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జీ నర్సయ్య, బి లక్ష్మన్ కనుకయ్య, ఎన్ ప్రభాకర్, జీ శ్రీను, కాసర్ల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ నర్సింగ్ కోర్సుకు దరఖాస్తుల ఆహ్వానం

సుభాష్‌నగర్: జనరల్ నర్సింగ్, మిడ్ వైఫరీ మూడు సంవత్సరాల కోర్సులో ప్రవేశానికి స్త్రీ, పురుష అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఒక ప్రకటనలో తెలిపారు. 10+2 సైన్సు గ్రూప్ విద్యార్హత గల అభ్యర్థులు అర్హులుగా పేర్కొన్నారు. అభ్యర్థులు ఈ నెల 24వ తేదీ నుంచి సెప్టెంబర్ 4వ తేదీలోపు ప్రభుత్వ ప్రధాన హాస్పిటల్ ఆవరణలోని నర్సింగ్ స్కూల్ కార్యాలయంలో సమర్పించాలని కోరారు. వివరాలకు http//:dme.telangana.gov.in వెబ్‌సైట్‌లో సంప్రదించాలని సూచించారు.

గుంతల మయంగా రోడ్డు

- ఏళ్లుగా మరమ్మతులకు నోచుకోని టెలిఫోన్ క్వార్టర్స్ రోడ్డు
- పట్టని అధికారులు, ప్రజాప్రతినిధులు



కరీంనగర్ అర్బన్: కరీంనగర్ పట్టణం మున్సిపల్ కార్పొరేషన్ స్థాయికి ఎదిగినా మౌలిక వసుతులైన రోడ్లు మాత్రం అధ్వానంగా ఉన్నాయి. కరీంనగర్ స్మార్ట్ సిటీకి ఎంపికైనా పరిస్థితి మారడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. కరీంనగర్‌లోని ప్రధాన రోడ్లలో ఒకటైన టెలిఫోన్ క్వార్టర్స్ రోడ్డు ఏళ్ల తరబడిగా మరమ్మతుకు నోచుకోవడం లేదు. మంకమ్మతోటల, రాంనగర్, శివనగర్, సప్తగిరి కాలనీ, సంతోష్‌నగర్, తదితర ప్రాంతాల్లోని వాహనదారులు ఇదే మార్గంలో ప్రయాణిస్తారు. ఉజ్వలపార్క్, డీర్ పార్క్, మానేరు జలాశయంల వద్దకు వెళ్లాలన్నా ఇదే మార్గంలో ప్రయాణిస్తారు. రాంనగర్ నుంచి మానేరు బైపాస్ రోడ్డుకు లింక్‌గా ఉన్న ఈ టెలిఫోన్‌క్వార్టర్స్ రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వర్షపు నీటితో నిండిపోవటం మూలంగా వాహనదారులు, పాదచారులు వెళ్లడానికి వీలులేకుండా పోయింది. ప్రగతినగర్, మార్కండేయనగర్, రాంనగర్, సప్తగిరి కాలనీవాసులు పలు మార్లు మున్సిపల్ అధికారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులకు వినపతి పత్రాలు అందిస్తున్నా పట్టించుకోవట్లేదని ప్రజలు వాపోతున్నారు. రాంనగర్ నుంచి కొంద దూరం వరకు ఇటీవలనే కొత్తగా తారు వేసి మిగతాది వదిలిపెట్టారు. ఈ రోడ్డుపై అడుగు మందంలో మట్టి పేరుకు పోవటంతో వర్షాలు లేనపుడు వాహనాల రాకపోకలతో దుమ్ము అంతా ఇళ్లలోకి చేరి స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రోడ్డుపై గుంతల్లో వర్షపు నీరు నిలవడంతో పందులు కూడా స్వైరవిహారం చేస్తున్నాయి.

తీవ్ర ఇబ్బందిగా ఉంది..

-కొట్టె మల్లేశం, రాంనగర్



టెలిఫోన్‌క్వార్టర్స్ రోడ్డు గుండా వెళ్లాటానికి తీవ్ర ఇబ్బందిగా ఉన్నది. ఈ రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. అధికారులు మరమ్మతులు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. కొత్త తారు రోడ్డు వేసి ఇబ్బందులు తొలగించాలి.

'స్టల్ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం'

గణేశ్‌నగర్: ప్రభుత్వ హాస్టల్స్ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని తెలంగాణ విద్యార్థి వేదిక రాష్ట్ర సహాయ కార్యదర్శి మెంచు సందీప్ అన్నారు. మంగళవారం కరీంనగర్ రాంనగర్ ప్రభుత్వ ఎస్ఎంహెచ్ హాస్టల్స్ సందర్శించి నిరసన తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీవీవీ జిల్లా అధ్యక్షుడు కరికె మహేశ్, నాయకులు రాజు, కిశోర్, తిరుపతి, వినోద్, సురేష్, నర్సయ్య, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకులను పూజించాలని ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

టవర్‌సర్కిల్: హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విబ్జీయార్ స్కూల్ విద్యార్థులతో మట్టి గణపతిని పూజిద్దాం-పర్యావరణాన్ని రక్షిద్దాం అనే నినాదంతో నగరంలోని ముకరంపుర నుంచి శివ తియేటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. సంస్థ అధ్యక్షుడు ధనపురి సాగర్, సభ్యులు శ్రీనాథ్, జశ్వంత్‌సింగ్, సతీశ్ కుమార్, వేణుశర్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి సదయ్, ఇంచార్జి పాషా, ఉపాధ్యాయులు డి స్వర్ణలత, బి సంపూర్ణ, రంజితకౌర్, గౌతమి, సౌమ్య, జ్యోతి, సతీశ్ పాల్గొన్నారు.

మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుక

గణేశ్‌నగర్: మెగాస్టార్ చిరంజీవి 62వ జన్మదిన వేడుకను తెలంగాణ రాష్ట్ర చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిడిదొడ్డి నవన్‌కుమార్ ఆధ్వర్యంలో నగరంలోని తెలంగాణ చౌక్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిలుగా రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గందె మాధవి మహేశ్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కర్ర రాజశేఖర్ హాజరై కేక్‌ను కట్‌చేశారు. పొన్నం శ్రీనివాస్, ఆది మల్లేశం, కొత్వాల శ్రీనివాస్, నామాల శ్రీనివాస్, అజయ్, నరేష్, తమ్మనేవేని అంజియాదవ్, నరేందర్, పహద్, సంగెం చంద్రశేఖర్, కనకం శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

'సమాజ సేవలో వాసవీ క్లబ్'


విద్యార్థులకు బ్రెయిలీ పుస్తకాలు పంపిణీ చేస్తున్న క్లబ్ సభ్యులు

కరీంనగర్ కల్చరల్: సమాజ సేవలో వాసవీ క్లబ్ కపుల్స్ ముందుంజలో ఉంటోందని క్లబ్ అంతర్జాతీయ అధ్యక్షుడు సౌభాగ్య ఆదికేశవన్ అన్నారు. మంగళవారం సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్, పైపులైన్లు, వాష్‌రూంలను ప్రారంభించారు. సుభాష్‌నగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. మల్కాపూర్‌లోని ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలలో సిమెంట్ బెంచీలను ప్రారంభించారు. బ్రెయిలీ లిపి నోట్ పుస్తకాలను అందజేశారు. వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ జంధ్యం మధుకర్‌ను సత్కరించి వీసీఐ అధికార బాడ్జిని అందజేశారు. గవర్నర్ ముక్తా శ్రీనివాస్, డిప్యూటీ గవర్నర్ ఇల్లెందుల కిషోర్‌కుమార్, ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ సిరిపురం రాజేశ్, సత్యనారాయణ, శివలీల, జంధ్యం మాధవి, పబ్బా అరుణ, కొమురవెల్లి వెంకటేశం, తోట లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్లకు సన్మానం

సుభాష్‌నగర్: సీనియర్ సిటిజన్స్ డేను పురస్కరించుకొని మంగళవారం శాతవాహన లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డి తిరుపతి రెడ్డి, జి పర్శరాం అనే సీనియర్ సిటిజన్లను సన్మానించారు. అనంతరం రుబెల్లా, టీకాపై రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు డి రవీందర్‌రావు, కార్యదర్శి ప్రకాశ్, ప్రాంతీయ అధ్యక్షుడు నడిపెల్లి ప్రసాద్‌రావు, పి రాజు, వి కరుణాకర్, కె రాజ్‌కుమార్, బి అర్చన పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు యువత కృషి చేయాలి : సీఐ మహేష్ గౌడ్

గణేశ్‌నగర్: పర్యావరణ పరిరక్షణ కు యువత కృషి చేయాలని రెండో ఠాణా సీఐ మహేశ్‌గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం తెలంగాణ యువజన సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంకమ్మతోటలోని వికాస్ డిగ్రీ కళాశాలలో పర్యావరణ పరిరక్షణలో యువత పాత్ర అనే అంశంపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రెండవ ఠాణా సీఐ మహేశ్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మట్టి గణపతులను ప్రతిష్ఠించి పూజించి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. అనంతరం విద్యార్థులకు పూల మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సాయికృష్ణ, సంయక్త కార్యదర్శి జి సతీష్, కళాశాల ప్రిన్సిపల్ లింగమూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజా బహద్దూర్ వెంకటరామిరెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

గణేశ్‌నగర్: శ్రీరాజా బహద్దూర్ కొత్వాల్ వెంకటరామిరెడ్డి 149వ జయంతి వేడుకలను పురస్కరించుకొని రెడ్డి సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్‌లో మంగళవారం వెంకటరామిరెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రాజా బహద్దూర్ వెంకటరామిరెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీకి పదెకరాల స్థలం కేటాయించడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు గవ్వ వంశీధర్ రెడ్డి, ఎడబోయిన శ్రీనివాస్ రెడ్డి, గడ్డం జగత్‌పాల్‌రెడ్డి, దారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.


చిత్రపటానికి క్షీరాభిషేకం సంఘం నాయకులు

వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని వినతి

గణేశ్‌నగర్: వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ కనెక్షన్‌ను ఇచ్చి విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని బీజేవైఎం రాష్ట్ర ప్రశిక్షణ కమిటీ కన్వీనర్ గడ్డం ప్రశాంత్‌రెడ్డి మంగళవారం ఎన్‌పీడీసీఎల్ మాధవరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గడ్డం ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ గణపతి మండపాల నిర్వాహకులు అనధికార విద్యుత్ కనెక్షన్‌ను తీసుకోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఉచిత విద్యుత్ కనెక్షన్‌ను ఇచ్చి ప్రమాదాలు జరగకుండా, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో శివకుమార్, ఉరడి శివారెడ్డి, ఠాకూర్ తిరుమల్‌సింగ్, కిశోర్, అశోక్, మహమ్మద్ మునీర్‌ఖాన్, హరికృష్ణ గౌడ్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

శాంతియుత వాతావరణంలో పండుగలను జరుపుకోవాలి


కలెక్టర్‌తో చర్చిస్తున్న అక్బర్ హుస్సేన్

కరీంనగర్ టౌన్: మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే పండుగలైన గణేశ్ నవరాత్రోత్సవాలు, బక్రీద్ పండుగలను సోదరభావంతో శాంతియుత వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలని రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ సయ్యద్ అక్బర్ హుస్సేన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్‌ను కోరారు. అనంతరం సీపీ కమలాసన్ రెడ్డిని కలిసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో ముజఫరొద్దీన్, సయ్యద్ అహ్మద్ హుస్సేన్, ఉస్మాన్ అలీ, మాజిద్, ఆరిఫ్, ఫక్రుద్దీన్, యూసుఫ్, ఇమ్రాన్, అజ్గర్, సయ్యద్ అఫ్జల్, ఆబిద్, హర్షత్ పాల్గొన్నారు.

నేడు గణేశ్ ఉత్సవాలపై సమావేశం

కరీంనగర్ కల్చరల్: విశ్వ హిందూ పరిషత్, శ్రీగణేశ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం 4 గంటలకు సుభాష్‌నగర్‌లోని వీహెచ్‌పీ భవనంలో (ఎస్సీ,ఎస్టీ, హస్టల్ పక్కన) ఉత్సవాల నిర్వహణపై విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసి నట్లు వీహెచ్‌పీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇనుగంటి మధు సూధన్‌రావు, కోమాండ్ల రాజేందర్‌రెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం కార్యాలయంలో కార్య నిర్వాహక సమావేశం నిర్వహించారు. తోట ప్రదీప్‌కుమార్, టి రాజేందర్, గంప ఉమాపతి, జి రాజేందర్, జగదీష్, తంగెడ నవనీతరావు పాల్గొన్నారు.

నేడు టీడీపీ నియోజకవర్గ ముఖ్యనాయకుల సమావేశం

కరీంనగర్ టౌన్: టీడీపీ జిల్లా కార్యాయంలో బుధవారం కరీంనగర్ నియోజకవర్గ పార్టీ ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కొరటాల శివరామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ తాజుద్దీన్ ఆధ్వర్యంలో జరిగే ఈ సమావేశానికి నియోజకవర్గానికి చెందిన జిల్లా, రాష్ట్ర పార్టీ నాయకులు, అనుబంధ, నగర, మండల పార్టీ నాయకులు హాజరై కావాలని కోరారు.

ఆంగ్ల పాఠ్యపుస్తకంపై ఎస్ఆర్ఆర్‌లో ఒకరోజు వర్క్‌షాప్

సుభాష్‌నగర్: స్థానిక ఎస్సారార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం నూతనంగా రూపొందించిన డిగ్రీ ద్వితీయ సంవత్సరం ఆంగ్ల పుస్తకంపై ఒకరోజు వర్క్‌షాప్ నిర్వహించారు. కాకతీయ విశ్వవిద్యాలయ ఆంగ్ల విభాగం పూర్వ అధ్యక్షుడు కె దామోదర్‌రావు, కాకతీయ విశ్వవిద్యాలయం ఆంగ్ల భాష శిక్షణా సంస్థ సంచాలకులు ప్రొఫెసర్ వి శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపాల్ పి నితిన్, ఆంగ్ల విభాగం ఇంచార్జి డాక్టర్ ఎం శోభారాణి మాట్లాడారు. అధ్యాపకులు ఎ చంద్రశేఖర్, ఎం తిరుపతి, డాక్టర్ పి దినకర్, డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ ఎం నవీన్, డాక్టర్ ఎ రమేశ్, డాక్టర్ పి లక్ష్మిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి

4★

హుజూరాబాద్

బుధవారం 23 ఆగస్టు 2017

హుజూరాబాద్ । జమ్మికుంట । ఇల్లందకుంట । వీణవంక । సైదాపూర్

బీజేపీ నాయకుల ధర్నా


జమ్మికుంటలో ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

జమ్మికుంట: హుజూరాబాద్-జమ్మికుంట పట్టణాల మధ్య నిర్మిస్తున్న ఫోర్‌లేన్ నిర్మాణ పనుల్లో నాణ్యత లోపించిందంటూ బీజేపీ పట్టణాధ్యక్షుడు జీడి మల్లేష్ ఆధ్వర్యంలో స్థానిక మోత్కులగూడెం చౌరస్తాలో ధర్నా, రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. సుమారు గంట పాటు రోడ్డుపై బైఠాయించారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఫోర్‌లేన్ నిర్మాణ పనుల్లో అవకతవకలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రస్తుత పనులు మొత్తం నాసిరకంగా ఉన్నాయని ఆరోపించారు. సదరు కాంట్రాక్టర్ లైసెన్స్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై మంత్రి స్పందించకపోవడం బాధాకరంగా ఉందన్నారు. ఫోర్‌లేన్ నిర్మాణ పనులు నత్తనడుకన సాగడం వల్ల పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దశాబ్ధాల కాలం చెక్కు చెదురకుండా ఉండాల్సిన రోడ్డు ఇప్పుడే ఇంత అధ్వానంగా తయారైందని మండిపడ్డారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎరబెల్లి సంపత్‌రావు, నాయకులు ఆకుల రాజేందర్, రవిఠాకూర్, మధు, రవి, నాగేశ్వర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సుమారు వంద మంది వరకు పాల్గొన్నారు.

హుజూరాబాద్ సమగ్రాభివృద్ధికి మంత్రి కృషి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

హుజూరాబాద్ టౌన్: హుజూరాబాద్ సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ కృషి చేస్తున్నారని హుజూరాబా ద్ నగరపంచాయతీ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్, టీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్ అన్నారు. ఈ నెల 30న మంత్రి ఈటల రాజేందర్ ప్రారంభించబోయే పనులకు సంబంధించిన పోస్టర్‌ను టీఆర్ఎస్ నాయకులతో కలిసి వారు ఆవిష్కరించారు.

ఆర్టీసీ కార్మికుల రిలే నిరాహార దీక్ష

హుజూరాబాద్: తమ డిమాండ్ల సాధన కోసం ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఆర్టీసీ డిపో ఎదుట కార్మికులు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ నుంచి రావాల్సిన పేస్కేల్ అమలు చేయాలన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలన్నారు. అద్దె బస్సులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరాహార దీక్షకు పలువురు మద్దతు తెలిపిన వారిలో ఏఐఎస్ఎఫ్‌యూ, పీడీఎస్ నాయకులు లంకదాసరి కళ్యాణ్, బత్తుల అనిల్, బండారి భరత్‌లు ఉన్నారు. కార్యక్రమంలో డిపో అధ్యక్షుడు యాకుబ్ పాషా, సెక్రటరీ జూపాక సమ్మయ్య, ఎంఎస్ రెడ్డి, రవీందర్, ఎంఎం రెడ్డి, తిరుపతి, రాజేందర్, సంపత్, అయిలయ్య, వీటీపతి తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి..వాటిని సంరక్షించాలి

హుజూరాబాద్ రూరల్: మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాద్యత కూడా ప్రతి ఒక్క రూ తీసుకోవాలని హుజూరాబాద్ ఎంపీపీ వొడితెల సరోజనాదేవి అన్నారు. మంగళవారం మండలంలోని సింగాపూర్ గ్రామంలోని రాకాసి గుళ్ల వద్ద 200 మామిడి మొక్కలను నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ కౌరు రజిత-సుగుణాకర్‌రెడ్డి, ఎంపీడీవో ఉషశ్రీ, మార్కెట్ డైరెక్టర్ ఖాలీక్‌హుస్సేన్, పంచాయతీ కార్యదర్శి రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న ఎంపీపీ సరోజనాదేవి

ఇల్లందకుంట విద్యార్థినికి రెండో ర్యాంకు

ఇల్లందకుంట: తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ తిరుపతి ఆధ్వర్యంలో 34వ సనాతన ధార్మిక విజ్ఞాన పరీక్షలలో భాగంగా ఇల్లందకుంట హైస్కూల్ విద్యార్థిని అభినయకి జిల్లా స్థాయిలో రెండో ర్యాంకు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య తెలిపారు. కరీంనగర్ తిరుమల తిరుపతి దేవస్థాన కల్యాణ మండపంలో హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రోగ్రాం అసిస్టెంట్ గోపి బాబు చేతుల మీదుగా అభినయకు అవార్డుతో పాటు ప్రశంస పత్రం అందజేశారు. కార్యక్రమంలో సంగీతం మాస్టర్ లక్ష్మణాచారి, తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం ఇన్‌చార్జి మేకల శ్రీనివాస్ పాల్గొన్నారు.

మాంటీస్సోరీలో విద్యార్థులకు టీకాలు

హుజూరాబాద్ టౌన్: పట్టణంలోని మాంటీస్సోరీ, కృష్ణవేణి పాఠశాలలలో విద్యార్థులకు చెల్పూర్ పీహెచ్‌సీ వైద్యులు సుమన్ కుమార్ ఆధ్వర్యంలో మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్‌ను వేశారు. డాక్టర్ సుమన్‌కుమార్ మాట్లాడుతూ 15 ఏళ్ల లోపు పిల్లలకు మీ జిల్స్ రూబెల్లా వ్యాక్సిన్ తప్పకుండా వేయించాలన్నారు. ఏఈవో శంకర్‌రెడ్డి, సదానందం, శ్రీనివాస్, సంజీవరెడ్డి, మణెమ్మ, నీరజ, పద్మ, వసంత, సునీత, లలిత, ప్రధానోపాధ్యాయులు గీతాషాజు పాల్గొన్నారు.


విద్యార్థులకు టీకాలు వేస్తున్న వైద్యులు

నియామకం

వీణవంక: మండలంలోని తెలంగాణ ముదిరాజ్ మహా సభ యువజన విభాగానికి ప్రచార కార్యదర్శిగా చుక్కా రాజును నియామిస్తూ జిల్లా ప్రధాన కార్యదర్శి సంపత్ ఒక ప్రకటనలో తెలిపారు. తన నియమాకానికి కృషి చేసిన వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

గుడుంబా తయారీదారులకు పునరావాసం


గొర్రెలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, ఎక్సైజ్ సీఐ

వీణవంక: మండలంలోని బేతిగల్ గ్రామంలో గుడుంబా తయారు చేసి జీవనం కొనసాగిస్తున్న రెండు కుటుంబాలకు పునరావాసం ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో కింద గొర్రెలు పంపిణీ చేశారు. గుడుంబా తయారు చేసుకొని జీవనం కొనసాగించే వారికి తెలంగాణ ప్రభుత్వం గుడుంబాను నిర్మూలించడంతో పాటు తయరీదారులైన లోకిని రవి, లోకిని శ్రీనివాస్ అనే వారికి ఎంపీపీ కర్ర జయ చేతుల మీదుగా గొర్రెలను పంపిణీ చేశారు. ఎక్సైజ్ సీఐ అక్బర్ మాట్లాడుతూ మండలంలో గుడుంబాను పూర్తిగా నిర్మూలించామని, గుడుంబా తయారీదారులకు జీవనోపాధి కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్, ఎస్ఐ రాబర్ట్, సర్పంచ్ గొట్టుముక్కుల సంపత్‌రావు, ఎంపీటీసీ గొట్టుముక్కుల ప్రేమలత-రవీందర్‌రావు, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గొర్రె రాజమౌళి, ఈవోపీఆర్డీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

బైక్ దొంగతనం కేసులో జైలు

హుజూరాబాద్ లీగల్: కమలాపూర్ మండలం కమలాపూర్, గూడూరు గ్రామాలలో ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు నిందితులకు ఒక్కొక్కరికి నెల రోజుల జైలు శిక్షతో పాటు రూ. 500 జరిమానా విధిస్తున్న మున్సిప్ మేజిస్ట్రేట్ జి రాదిక మంగళవారం తీర్పు వెల్లడించారు. నిందితులు పి రవివర్మ (21), ఎండీ ముజాహిద్ (20), పృథ్వీ (20)లు జయశంకర్ జిల్లా ములుగుకు చెందిన వారు. కాగా ఈ కేసులో అప్పటి ఎస్ఐ గణేష్ చార్జ్‌షీట్ దాఖలు చేయగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ లక్ష్మినర్సయ్య కేసు వాదించారు.

ఎమ్మార్ టీకాలపై అవగాహన ర్యాలీ

సైదాపూర్: మండల కేంద్రంలో మంగళవారం వైద్య సిబ్బంది, విద్యార్థులు ఎమ్మార్ టీకాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వాసుపత్రి నుంచి పాత బస్టాండ్ వరకు ర్యాలీ తీశారు. 15సంవత్సరాలలోపు పిల్లలకు ప్రతి ఒక్కరికి ఎమ్మార్ టీకాలు వేయించాలని వారు తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, విద్యార్థులు తదితరులున్నారు.

'గెలుపోటములు సహజం'


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న నాయకులు

హుజూరాబాద్ టౌన్: క్రీడలలో గెలుపోటములు సహజమని, ఓటమితో కృంగిపోవద్దని నగర పంచాయతీ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్, ఎంపీపీ వొడితెల సరోజనాదేవి, మార్కెట్ చైర్మన్ ఎడవెల్లి కొండాల్‌రెడ్డి, ఆర్డీవో బోయపాటి చెన్నయ్యలు అన్నారు. మంగళవారం పట్టణంలోని హైస్కూల్ మైదానంలో మండల స్థాయి 63వ ఎస్‌జీఎఫ్ఐ క్రీడా పోటీలను వారు ప్రారంభించా రు. అంతకుముందు క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఓటమి పొందిన వారు నిరాశ నిస్పృహలకు లోను కాకుండా మరింత పట్టుదలతో ముందుకెళ్లాలని సూచించారు. ఓటమినే విజయ సోపానంగా మార్చుకోవాలన్నారు. గెలుపుతో ఆగిపోవద్దని ముందుకెళ్లాలన్నారు. క్రీడలలో పరస్పరం సహకరించుకోవాలన్నారు. ఆటలతో పాటు క్రీడలపై కూడ విద్యార్థులు శ్రద్ధ వహించాలన్నారు. శరీరాన్ని, మనస్సును ఏకీకృతం చేస్తూ ఏదైనా సాధించవచ్చునన్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ వైస్ చైర్‌పర్సన్ తాళ్లపెల్లి రజిత-శ్రీనివాస్, ఎంపీడీవో ఉషశ్రీ, ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు, టీఆర్ఎస్ నాయకులు, పీఈటీలు శ్రీనివాస్, రవీందర్ ఉన్నారు.

● **ఖోఖోలో బోర్నపెల్లి జట్టు విజేత**

మంగళవారం జరిగిన ఖోఖో పోటీలలో అండర్-14 బాలికల విభాగంలో బోర్నపల్లి జట్టు విజేత కాగా, ద్వితీయ స్థానంలో పట్టణంలోని శ్రీకాకతీయ పాఠశాల విద్యార్థులు నిలిచారు.

ప్రణాళికలు లేని పనులు

● **పైపులైన్ల నిర్మాణం పేరిట రోడ్లు ధ్వంసం**


ధ్వంసమైన రోడ్డు

జమ్మికుంట రూరల్: పట్టణంలో ప్రణాళికలు లే కుండా పనులు చేపట్టడం వల్ల కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన రోడ్లు ధ్వంసమవుతున్నాయి. మిషన్ భగీరథ పథకంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటికి మంచి నీటి సరఫరా చేయాలనే దృఢ సంకల్పంతో ఉన్న విషయం తెలిసిందే. ఈ మూడేళ్ల కాలంలో పట్టణంలోని పలు వీధుల్లో కోట్లాది రూపాయలు సీసీ, బీటి రోడ్లు నిర్మించారు. మిషన్ భగీరథ పైపులైన్లు వస్తాయని అధికారులకు ముందస్తు స మాచారం ఉన్నపటికి అవేమి పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ఫలితంగా నూతనంగా నిర్మించిన బీటీ, సీసీ రోడ్లను ధ్వంసం చేయాల్సి వస్తుంది. రోడ్డు అవతలి వైపు నుంచి సీసీ రోడ్లు వేసేందుకు వెసులుబాటు ఉన్నప్పటికి రాజకీయ జోక్యంతో సదరు కాంట్రాక్టర్ రోడ్లను ధ్వంసం చేస్తున్నారు. ఇటీవల నిర్మించిన రోడ్లు అన్ని ధ్వంసం కావడం పట్ల పట్టణ ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. పాలకులు, అధికారుల అవగాహన లోపం వల్లే రోడ్లు నాశనమవుతున్నాయని పట్టణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా పైపులైన్ల నిర్మాణం కోసం రోడ్లు తవ్వి, తర్వాత లేవల్ చేయకుండా విడిచి పెట్టడంతో ఇటివల కురిసిన వర్షాలతో రోడ్లు బురద మయంగా మారాయి.

అడుగు తీసి అడుగు వేయని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు మొద్దు నిద్రను వీడి కోట్లాది రూపాయల ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం కాకుండా, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడిగా నటరాజ్


ఎన్నికైన ఉత్సవ కమిటీ సభ్యులు

హుజూరాబాద్ టౌన్: హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడిగా బుర్ర నటరాజ్ మంగళవారం ఎన్నికయ్యారు. స్థానిక అయ్యప్ప స్వామి ఆలయంలో ఉత్సవ సమితి సమావేశమై కార్యవర్గాన్ని ఎన్నుకుంది. ప్రధాన కార్యదర్శిగా మాడ్గుల ప్రవీణ్, ఉపాధ్యాక్షులుగా మోతె తిరుపతి, సంపంగి రాజేందర్, సందమల్ల నరేష్, టీ శ్రవణ్, సహాయ కార్యదర్శిగా శ్రీనివాస్, శనిగరపు నరేందర్, అక్షిత్, కార్యవర్గ సభ్యులుగా మహేందర్, జైపాల్ ఎన్నికయ్యారు.

సమావేశంలో వీహెచ్‌పీ జిల్లా ఉపాధ్యక్షులు కల్లెపు సుధాకర్‌రావు, పట్టణ అధ్యక్షుడు కొమురవెల్లి రాజు, రమేష్‌రెడ్డి, కందుల శ్రీనివాస్‌రెడ్డి, బండి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్‌కు రూ. కోటి 62 లక్షలు మంజూరు

కరీంనగర్ టౌన్: కరీంనగర్ నగరపాలక సంస్థకు కోటి 62 లక్షల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్‌స్పేస్ అండ్ పార్క్స్ కోసం మంజూరు చేసింది. మంగళవారం డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ జీవో ఆర్‌టీ నెంబర్ 507/22.8.17ను విడుదల చేశారు. రాష్ట్రంలోని 12 జిల్లాలకు 18 కోట్ల రూపాయలను మంజూరు చేశారు. కార్పొరేషన్ నిధులతో నగరంలోని పార్కులు, హరితవనాలను అభివృద్ధి చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

ఆర్టీసీ ఈయూ నిరాహార దీక్ష

టవర్‌సర్కిల్: ఎంప్లాయీస్ యూనియన్ (ఈయూ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం కరీంనగర్ రీజియన్‌లోని అన్ని డిపోల్లో సామూహిక నిరాహార దీక్షలు చేపట్టారు. కరీంనగర్ బస్టాండ్ ఆవరణలో కరీంనగర్ ఒకటి, రెండవ డిపోల కమిటీ ఆధ్వర్యంలో సామూహిక నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు జక్కుల మల్లేశం గౌడ్ హాజరై మాట్లాడారు. అన్ని డిపోల్లో సీనియారిటీ ప్రకారం చార్టు వేయాలని డిమాండ్ చేశారు. దీక్షలో రీజియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్‌కె రాజు, టీఆర్ రెడ్డి, కె కొండయ్య, ఎల్ ప్రకాశ్‌నాయక్, కెఆర్ రెడ్డి, శేఖర్, ఎండి రజాక్, వి జగన్, ఇషాక్, ఎస్‌ఎం చారి, దిలీప్ కుమార్, పి రాజు, వి రాజయ్య, ఎ అంజయ్య, మాసిన్, పిఎం రెడ్డి, వీరయ్య, డి గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు. వేతన సవరణలో జాప్యాన్ని నిరసిస్తూ నగరంలోని జోనల్ వర్క్‌షాప్ వద్ద ఈయూ నాన్ ఆపరేషన్ కమిటీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టారు. దీక్షలో ఈయూ రాష్ట్ర కార్యదర్శి వి సురేందర్, ఎన్‌కె జలాలుద్దీన్ కూర్చొన్నారు. జోనల్ అధ్యక్ష, కార్యదర్శులు చింతం వీరయ్య, జక్కుల మల్లేశం దీక్షా శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వర్క్‌షాప్ నాయకులు సురేష్, బోయిని లచ్చయ్య, ప్రాన్సిస్ రెడ్డి, ఓఎం కృష్ణ, మహేందర్, కిషన్, యాసిన్, పల్లె సంపతయ్య, బొంకూరి ఎల్లయ్య, బాలరాజు, సిద్దిక్, ఉమాశంకర్, మల్లయ్య, పాల్గొన్నారు.


నిరాహార దీక్షలో పాల్గొన్న ఈయూ నాయకులు

మహిళలు, విద్యార్థినిలకు రక్షణగా షీటీం

● అవగాహన సదస్సులో షీటీం ఇన్‌చార్జి సీఐ శ్రీనివాస్‌రెడ్డి


అవగాహన సదస్సుకు హాజరైన విద్యార్థినిలు

కరీంనగర్ క్రైం: పోకిరీల నుంచి మహిళలు, విద్యార్థినిలకు రక్షణ కల్పించటం, వేధింపులకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించటానికే షీటీం పని చేస్తుందని కరీంనగర్ షీటీం ఇంచార్జి సీఐ బి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కరీంగర్ శ్రీగాయత్రి జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం వేణుమాధవ్ అధ్యక్షత షీటీం ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన సదస్సు జరిగింది. సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన సీఐ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డి శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

టీపీవైఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ప్రసాద్


ప్రసాద్


శ్రీనివాస్

సుభాష్‌నగర్: తెలంగాణ ఎరుకల విద్యార్థి, యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా సార్ల ఆంజనేయ ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షునిగా మానుపాటి శ్రీనివాస్‌లను నియమిస్తూ రాష్ట్ర అధ్య క్షుడు కెమసారం తిరుపతి ఉత్తర్వులు జారీ చేశారు. తమ నియమకానికి సహకరించిన వారంద రికి వారు ఇరువురు కృతజ్ఞతలు తెలిపారు.

'ఎన్‌సీబీసీ'తో బీసీలకు లబ్ధి

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి

కరీంనగర్ టౌన్: కేంద్ర ప్రభుత్వం వెనుకబడిన తరగతుల సంక్షేమ కోసం రాజ్యాంగ ప్రతిపత్తి కలిగిన ఎన్‌సీబీసీకి చట్టబద్ధత కల్పించడంతో బీసీలకు విద్య, ఉద్యోగ, పదోన్నతులు, ఆర్థిక, సామాజికంగా లబ్ధి చేకూరుతుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బీజేపీ జిల్లా కార్యాలయంలో మంగళవారం ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు చెన్న మాదవుని నరసింహరాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఓబీసీ మోర్చా జిల్లా పదాధికారుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలోని 50శాతం ఓబీసీలు అభివృద్ధి చెందితే దేశాభివృద్ధి వేగంగా జరుగుతుందని ఓబీసీ మోర్చా జిల్లా ఇంచార్జి కొరివి వేణుగోపాల్ అన్నారు. జిల్లా అధ్యక్షుడు నర్సింహరాజు మాట్లాడుతూ రానున్న రోజుల్లో జిల్లావ్యాప్తంగా మహాత్మా జ్యోతిభాపూలే హాస్టల్స్, విద్యాలయాలను సందర్శిస్తామని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు నాగేశ్వర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, దూలం కల్యాణ్‌కుమార్, రాములుకుమార్, రవియాదవ్, కొమురయ్య, కొత్తెట్టి శేఖర్, కిశోర్, కిరణ్, సంపత్, రేణు, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా అజంత

కరీంనగర్ అర్బన్: మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా జిల్లాకు చెందిన అజంతాను నియమిస్తూ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు నేరెళ్ల శారద ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా అజంతా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డిని హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. తన నియామకానికి సహకరించిన మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర అధికార ప్రతినిధి కొనగాల మహేశ్‌లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

'సమస్యలు పరిష్కరించండి'

సుభాష్‌నగర్: నగరంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలోని సమస్యలను పరిష్కరించాలని అవర్ వరల్డ్ చారిటబుల్ ట్రస్టు సీఈవో సాయికిరణ్ కోరారు. మంగళవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కాలనీలోని రోడ్లు మొత్తం గుంతలమయమైనాయని తెలిపారు. వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు.

బీడీ కార్మికుల పిల్లలకు ఉపకార వేతనాలు

సుభాష్‌నగర్: జిల్లాలోని బీడీ కార్మికులుగా పనిచేస్తున్న వారి పిల్లల కోసం కేంద్ర కార్మిక సంక్షేమశాఖ ఉపకార వేతనాలు మంజూరు చేసినట్లు బీడీ కార్మిక సంక్షేమ వైద్యశాల వైద్యాధికారిణి యు సుహాసిని ఒక ప్రకటనలో తెలిపారు.

కొనసాగుతున్న ఉద్యోగుల సమ్మె

సుభాష్‌నగర్: డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ పరిధిలోని మండల స్థాయి ఉద్యోగులు చేపట్టిన సమ్మె కొనసాగుతుంది. కలెక్టరేట్ ఎదుట గల సమ్మె శిబిరంలో మంగళవారం ఒంటి కాలుపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు.

ముగిసిన జిల్లా స్థాయి కళాశాలల స్విమ్మింగ్, సైక్లింగ్ పోటీలు

● హాజరైన 45 మంది క్రీడాకారులు

కరీంనగర్ స్పోర్ట్స్: జిల్లా జూనియర్ కళాశాలల క్రీడా సమాఖ్య (అండర్-19) ఆధ్వర్యంలో నిర్వహించిన కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల స్థాయి స్విమ్మింగ్, సైక్లింగ్ పోటీలు ముగిశాయి. జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో మంగళవారం నిర్వహించిన ఈ ఎంపిక పోటీలకు కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల నుంచి దాదాపు 45 మంది బాల, బాలికలు హాజరైనారు. ఉదయం జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి ఈ నాగేశ్వర్‌రావు పోటీలను అంబేద్కర్ స్టేడియం స్విమ్మింగ్ పూల్‌లో ప్రారంభించారు. పోటీల నిర్వహణను జిల్లా అండర్-19 ఎస్‌జీఎఫ్ కార్యదర్శి ఈ నాగేశ్వర్‌రావు పర్యవేక్షించగా స్విమ్మింగ్ కోచ్ సంపత్, పీడీ నారాయణ, తదితరులు పాల్గొన్నారు. బుధవారం రెండు జిల్లాల స్థాయిలో కబడ్డీ, నెట్‌బాల్ పోటీలను స్టేడియంలో బాల బాలికలకు నిర్వహించనున్నారు. క్రీడాకారులు విధిగా ఆన్‌లైన్ ఎలిజిబులిటీ ఫాంతో హాజరు కావాలని జిల్లా కార్యదర్శి కోరారు.


స్విమ్ డైవ్ చేస్తున్న క్రీడాకారులు

బిల్లులు ఇవ్వనందుకు వాల్వ్ తీసుకెళ్లిన కాంట్రాక్టర్

● 33,42 డివిజన్లలో నీటిసరఫరాకు అంతరాయం

కరీంనగర్ టౌన్: నగరపాలక సంస్థ పరిధిలో మంచినీటి పైపులైను పనులుచేయించుకున్న బల్దియా అధికారులు బిల్లులు ఇవ్వడం లేదని ఆరోపిస్తూ పైపులైను కాంట్రాక్టర్ వాల్వ్‌ను మంగళవారం తీసుకెళ్లి నిరసన తెలిపారు. మార్క్‌ఫెడ్ రిజర్వాయర్ పరిధిలో ఆ వాల్వ్ గుండా సరఫరా అయ్యే 33, 42 డివిజన్లలో నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని 42వ డివిజన్ కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్ మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. సమస్యను పరిష్కరించి నీటి సరఫరాకు అంతరాయం కలుగకుండా చూడాలని కోరారు. గురువారం వరకు సమస్యను పరిష్కరించకుంటే 33వ డివిజన్ కార్పొరేటర్, రెండు డివిజన్ల ప్రజలతో కలిసి మున్సిపల్ ముందు ఆందోళన చేస్తామని తెలిపారు. అధికారులు మంగళవారం రాత్రి వరకు కూడా వాల్వ్‌ను బిగించకపోవడంతో బుధవారం మంచినీటి సరఫరాకు అంతరాయం కలిగే అవకాశముందని ఆయన తెలిపారు.

గ్రంథాలయంలో టీవీ ప్రసార పాఠాలు ప్రారంభం

కరీంనగర్ కల్చరల్: జిల్లా కేంద్ర గ్రంథా లయంలో రాష్ట్ర ప్రభుత్వంతో ప్రసారం అవుతున్న మన టీవీ, టీ సాట్ విద్య, టీసాట్ నిపుణ తదితర ప్రసార పాఠాలను జాయింట్ కలెక్టర్, గ్రంథాలయ పర్సన్ ఇంచార్జి బద్రి శ్రీనివాస్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలతో పాటు ఈ పాఠాలను నిరు ద్యోగులు, వివిధ పోటీ పరీక్షల అభ్యర్థులు ఉప యోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి ఎవిఎన్ రాజు, డిప్యూటీ లైబ్రేరియన్ టి శ్రీలత, సిబ్బంది కె రవీందర్‌రెడ్డి, ఎ నాంపల్లి, పి నాగభూషణం, కె మల్లయ్య, జి సరిత, జె గౌతమి, ఎం శంకర్, ఎండి గఫార్, ఎం తిరుపతి, సుమన్, సంపత్, లక్ష్మి, పాఠకులు పాల్గొన్నారు.

'ఏడో వేతన సంఘం సిఫారసులను అమలు చేయాలి'

కరీంనగర్ టౌన్: కేంద్ర ప్రభుత్వ ఏడో వేతన సంఘం సిఫారసులను వెంటనే అమలుచేస్తూ సవరించిన జీతాలను ఇవ్వాలని ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు డిమాండ్ చేశారు. జాతీయ విశ్వవిద్యాలయాలు, కళాశాలల అధ్యాపక సంఘం పిలుపు మేరకు మంగళవారం కళాశాల ఆవరణలో భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ కళాశాల అధ్యాపక బాధ్యులు రవీందర్‌రావు, సత్యప్రకాశ్, పి.రాజేశ్, మహేశ్, జిల్లా బాధ్యులు కె.మల్లారెడ్డి, డాక్టర్ ఎ.శ్రీనివాస్, పర్వపల్లి రాజు, రాష్ట్ర బాధ్యులు డాక్టర్ వి.భిక్షపతి, ఎం.రాజేశ్, అధ్యాపకులు వి.శ్రీనివాస్, ఎస్.సురేశ్, హర్‌జిత్‌కౌర్, డాక్టర్ పి.ముత్తన్న, డాక్టర్ టి.యుగంధర్, వేణు, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ ఎం.శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ ఎం.మల్లారెడ్డి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభిప్రాయ సేకరణలో వినతుల వెల్లువ


కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

కొత్తపల్లి: కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో పర్యావరణ శాఖ అనుమతులపై మంగళవారం తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి మంగళవారం మండలంలోని రేకుర్తి గ్రామంలోని రాజశ్రీ గార్డెన్‌లో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు నిర్మాణం పనులపై ఎమ్మెల్యేలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పలు సంఘాల నాయకులు వారి వారి అభిప్రాయాలతో కూడిన వినతులను ప్రజాభిప్రాయ సేకరణ చైర్మన్ సర్పరాజ్ అహ్మద్‌కు అందించారు. రేకుర్తి గ్రామానికి చెందిన మైనార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ నందెల్లి ప్రకాష్ వినతి పత్రం అందించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రయోజనాలు 25 అంశాలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. మల్యాపూర్ గ్రామానికి చెందిన గౌడ కులస్తులు ప్రాజెక్టు వల్ల రైతులకు మేలు జరుగుతుందని అనుమతులు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ కాసారపు శ్రీనివాస్, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు. కాళేశ్వరం ప్రాజె క్టు పర్యావరణ అభ్యంతరం లేదని తెలియజేస్తు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌తో పాటు ఎమ్మెల్యే బొడిగె శోభ రైతులతో కలసి వినతి పత్రం అందించారు. పలువురు సిపిఐ, సిపియం, పలు సంఘాల నాయకులు తమ సమస్యలను విన్నవించారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి.
WhatsApp

విలేకరుల ఫోన్ నంబర్లు

మానకొండూర్	91005 73922
తిమ్మాపూర్	88863 61515
శంకరపట్నం	98665 69102
గన్నేరువరం	94413 92974
చిగురుమామిడి	94402 84269

ఆంధ్రజ్యోతి
5★
మానకొండూర్
బుధవారం 23 ఆగస్టు 2017
మానకొండూర్ । తిమ్మాపూర్ । శంకరపట్నం । గన్నేరువరం । చిగురుమామిడి

అరకొర నిధులు.. అప్పుల బాధలు...

● అసంపూర్తి నిర్మాణంలో పశువుల కొట్టాలు
● రైతుల ఆందోళన

చిగురుమామిడి: ప్రభుత్వం మంజూరు చేస్తున్న అరకొర నిధులతో పశువుల కొట్టాల నిర్మాణాలు పూర్తి కాకపోవడంతో రైతులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకంలో భాగంగా పశువుల కొట్టాలు నిర్మించుకోవడానికి ప్రభుత్వం రైతులకు 49వేలు మంజూరు చేస్తోంది. నిధులు సకాలంలో అందక, వచ్చినవి సరిపోకపోవడంతో రైతులు అప్పుల పాలవుతున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో నిర్మిస్తున్న పశువుల కొట్టాలు అసంపూర్తిగా ఉన్నాయి.
మండలంలో 30 పశువుల కొట్టాలు టెక్నికల్‌గా మంజూరయ్యాయి. కేవలం ఉల్లంపల్లి, కొండాపూర్, రేకొండ గ్రామాల రైతులు మాత్రమే కొట్టాలు నిర్మించుకునేందుకు ముందుకు వచ్చారు.
ప్రభుత్వం అందిస్తున్న 49వేల రూపాయలతో పనులు పూర్తవుతాయని ఆశించిన రైతులకు నిరాశే ఎదురైంది. ప్రస్తుతం పెరిగిన ధరలతో కొట్టం నిర్మాణానికి 79 నుంచి 85వేల వరకు ఖర్చవుతుందని రైతులు చెబుతున్నారు. దీంతో అప్పు చేసి పశువుల కొట్టాలు నిర్మించుకోవాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పెరిగిన ధరలకు అనుగుణంగా నూతన ప్రతిపాదనలు తయారు చేసి నివేదికను కలెక్టర్ దృష్టికి పంపించి పశువుల కొట్టాల నిర్మాణానికి 90వేలు మంజూరు చేసేలా కృషి చేయాలని మండలంలోని రైతులు కోరుతున్నారు.


అసంపూర్తిగా నిర్మించి ఉన్న పశువుల కొట్టాలు

● అప్పు చేయాల్సి వస్తోంది..
- కానవేని రాజు, రైతు



ఉపాధిహామీ పథకంలో భాగంగా రూ. 49వేలతో పశువుల కొట్టాలు నిర్మించుకోవాలని అధికారులు చెప్పడంతో పనులు ప్రారంభించాం. ప్రభుత్వం అందిస్తున్న నిధులు సరిపోవడం లేదు. కొట్టం నిర్మాణ పనులు మధ్యలోనే ఆగిపోవడంతో అప్పు చేయాల్సి వస్తోంది.

● రూ. 90వేలు చెల్లించాలి..
- కానవేని శ్రీనివాస్



పశువుల కొట్టాలు నిర్మించుకోవడానికి ప్రభుత్వం అందిస్తున్న నిధులు సరిపోవడం లేదు. కొట్టం నిర్మాణానికి దాదాపు 90వేలు ఖర్చు అవుతోంది. అధికారులు స్పందించి పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రభుత్వం నిధులు మంజూరు చేసేలా కృషి చేయాలి.

రసమయికి ఉపరాష్ట్రపతి అభినందన

తిమ్మాపూర్: భారత ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు మానకొండూర్ రసమయి బాలకిషన్‌ను మంగళవారం అభినందించారు. వెంకయ్య నాయుడుకు సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించిన ఆత్మీయ సన్మాన సభ కార్యక్రమానికి ముందు ముఖ్యమంత్రి కేసీఆర్ రసమయిని పరిచయం చేశారు. రసమయి తనకు తెలుసనని దేశంలో రసమయి అంటే తెలియని వారుండరా అని చిరునవ్వులు చిందించారు. ఎమ్మెల్యేగా ప్రజలకు మెరుగైన సేవలేస్తూ ఉన్నత పదవులు అధిరోహించాలని రసమయిని అభినందించారని ఎమ్మెల్యే కార్యాలయం తెలిపింది.



రసమయిని అభినందిస్తున్న ఉపరాష్ట్రపతి

వంకాయగూడెంలో భూ సర్వే


భూ సర్వే నిర్వహిస్తున్న అధికారులు

శంకరపట్నం: మండలంలోని వంకాయగూడెంలో రెవెన్యూ అధికారులు మంగళవారం భూసర్వే నిర్వహించారు. భూములకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ప్రతి సర్వే నంబర్‌కు సంబంధించిన భూముల వివరాలను సేకరించారు. రికార్డులలో దొర్లిన తప్పులను సరిచేయాలని అధికారులను రైతులు కోరారు. భూములకు సంబంధం లేని వారి పేర్లను రికార్డులనుంచి తొలగించాలన్నారు. పట్టాదారుల పేర్లను రికార్డు నుంచి తొలగించి అన్యాయం చేసినట్లు రైతులు అధికారులకు వివరించారు. కార్యక్రమంలో వీఆర్వో అశోక్, వనిత తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రికి ఆరెపల్లి నివాళి

మానకొండూర్: పరకాలకు చెందిన మాజీ మంత్రి బి సమ్మయ్య మృతదేహానికి మాజీ విప్, టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆరెపల్లి మోహన్ మంగళవారం పూల మాల వేసి నివాళులర్పించారు. సమ్మయ్య అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం తెలిసిందే. ఆరెపల్లి వెంట జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ కొండ్ర శంకర్, రమేశ్‌గౌడ్ ఉన్నారు.

పత్తిలో ఎండు తెగులు గమనించాలి

తిమ్మాపూర్: రైతులు పత్తిలో ఎండుతెగులును గమనించి నివారణకు చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి మమతారెడ్డి సూచించారు. మండలంలోని పోరండ్లలో ఎల్లారెడ్డి అనే రైతు చేనులో ఎండు తెగులును గమనించారు. తెగులును ముందుగానే గమనిస్తే నివారణకు మొదళ్ళ బాగా తడిచేటట్లుగా కాపర్ ఆక్సీక్లోరైడ్ మూడు గ్రాములు, లీటరు నీటికి కలిపి పోయాలని తెలిపారు. వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు చేయలన్నారు. తర్వాత 19:19:19 పది గ్రాములు, యూరియా 20 గ్రాములు లీటరు నీటితో కలిపి పిచికారి చేయాలని రైతులకు తెలియజేశారు.

తప్పిపోయిన విద్యార్థి అప్పగింత

తిమ్మాపూర్: భీమదేవరపల్లి మండలం ధర్మారం గ్రామానికి చెందిన వెనుట్ల అక్షిత అనే విద్యార్థి తప్పిపోగా ఎల్ఎండీ పోలీసులు మంగళవారం కుటుంబసభ్యులకు అప్పగించారు. ముల్కనూర్ గ్రామంలోని మోడల్ స్కూల్‌లో ఆరో తరగతి చదువుతోంది. హాస్టల్‌లో ఉండే అక్షిత ఆగస్టు 15న ఇంటికి వెళ్లింది. తిరిగి సోమవారం ఇంటి నుంచి ఉదయం స్కూల్‌కు ఆటోలో బయలు దేరి ముల్కనూర్ వద్ద దిగింది. ధర్మారం నుంచి కరీంనగర్ వైపు వస్తున్న ఆటోలో ఎక్కిన అక్షత దారి తప్పిపోయిందని తెలిసి ఆటోలో ప్రయాణిస్తున్న వారు ఎల్ఎండీ పోలీసులకు అప్పగించారు. ఎల్ఎండీ ఎస్సై కృష్ణారెడ్డి అక్షితను వివరాలు అడిగి బంధువులకు అప్పగించారు.


ఎల్ఎండీ పోలీసులతో అక్షిత

ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో మండలస్థాయి క్రీడలు ప్రారంభం

గన్నేరువరం: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో మండలస్థాయి క్రీడా ఎంపిక పోటీలను స్థానిక తహసీల్దార్ జె జయంత్, సర్పంచ్ జువ్వాడి మన్‌మోహన్‌రావు ప్రారంభించారు. పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను వచ్చే నెలలో జరిగే జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శంకర్, మండల విద్యాధికారి బీటీ లక్ష్మన్‌రావు, విద్యా కమిటీ చైర్మన్ మునిగంటి లింగం, వైస్ ఉపాధ్యక్షుడు జీల ఎల్లయ్య, కన్వీనర్ పీడీ సమ్మయ్య, పీఈటీలు శ్రీలత, శ్రీనివాస్, ప్రతిమ, నాగరాజు, స్వామిరెడ్డి పాల్గొన్నారు.


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న తహసీల్దార్

విద్యార్థులకు మీజిల్స్, రుబెల్లా వ్యాక్సినేషన్

తిమ్మాపూర్: మండలంలోని పోరండ్ల, మన్నెంపల్లి, మల్లాపూర్, పొలంపల్లి, నుస్తులాపూర్, రేణికుంట, వచ్చునూర్, గొల్లపల్లి, జూగుండ్ల గ్రామాల్లో 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలకు మీజిల్స్, రుబెల్లా టీకాలు వేశారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎం హెచ్‌వో డాక్టర్ రవీందర్, మండల వైద్యాధికారి, డాక్టర్ కె శ్రీకాంత్, సీహెచ్‌వో కె సుధాకర్, డీఈఎంవో దుర్గారావు, ఆరోగ్య పర్యవేక్షకులు సంపత్‌రెడ్డి, జీవన్‌రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.


టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

గన్నేరువరం: 15 సంవత్సరాల లోపు పిల్లలందరికీ రుబెల్లా టీకాలు వేయించాలని డిప్యూటీ ఎంహెచ్‌వో రవీందర్ తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ అంగన్‌వాడీ సెంటర్‌లో మొత్తం 3,400 మంది విద్యార్థులకు గానూ 2,900 మందికి ఎంఆర్ టీకాలు వేశామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ చాడ కృష్ణ, మోహన్‌రెడ్డి, బొజ్జ కనకయ్య, ఎంపీటీసీ అనుమండ్ల మల్లేశం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మానకొండూర్: మండలంలోని మానకొండూర్, వెల్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో మంగళవారం పలు గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాల విద్యార్థులకు యంఆర్ టీకాలను పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో డాక్టర్లు నిషాత్, స్వాతి, సీహెచ్‌వో సయ్యద్ అఫ్జల్, సూపర్‌వైజర్లు విక్టోరియా, రవికుమార్, స్వరూపరాణి, జుబేర్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ఐరిస్ పాఠశాలలో మట్టి వినాయకుల తయారీ

తిమ్మాపూర్: మండలంలోని ఐరిస్ వరల్డ్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులతో మట్టి వినాయకుల తయారీ, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. పాఠశాలలో మూడు నుంచి ఎనిమిదో తరగతి చదివే విద్యార్థులకు మట్టి గణపతి ప్రాముఖ్యత, దాని వల్ల పర్యావరణంపై కలిగే ప్రభావాన్ని వివరించారు. పర్యావరణ పరిరక్షణపై మేం సైతం అనే నినాదంతో విద్యార్థులతో మట్టి వినాయకులను తయారు చేయించారు. పాఠశాలలో వినాయక ప్రతిమను ప్రతిష్ఠించి నవరాత్రులు నిర్వహిస్తున్నట్లు పాఠశాల యజమాన్యం తెలిపింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాయుడు, శ్రీధర్, బిపిన్, రహీం, 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు.


మట్టి వినాయకులతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

తిమ్మాపూర్: మండలంలోని నల్లగొండ, మక్తపల్లిలోని శ్రీ హనుమాన్ దేవాలయంలో జరుగుతున్న రుద్ర చండీయాగంలో భాగంగా మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పూజరి నరేష్, సురేందర్‌రావు, శ్రీనివాస్, రఘు, నరేందర్, మల్లాపూర్ సర్పంచ్ కనకయ్య ఉన్నారు.

ప్రజల ఫిర్యాదుకు స్పందించిన సర్పంచ్

చిగురుమామిడి: మండలంలోని సుందరగిరిలో ప్రజలు చేసిన ఫిర్యాదుకు సర్పంచ్ స్పందించారు. గ్రామంలోని రెండు, మూడు వార్డుల్లో పారిశుద్ధ్యం పేరుకుపోయిందని సోమవారం గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదు చేశారు. గ్రామస్తుల ఫిర్యాదుకు ఆయన స్పందించి కూలీలను ఏర్పాటు చేసి మంగళవారం పారిశుద్ధ్యం పనులు నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి పనులను దగ్గరుండి పర్యవేక్షించారు.

సీఐ ఆకస్మిక తనిఖీ

శంకరపట్నం: మండలంలోని మొలంగూర్ క్రాస్ హైవే సమీపంలోని హోటళ్లను మంగళవారం హుజూరాబాద్ రూరల్ సీఐ రవికుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్రమంగా మద్యం సిట్టింగ్‌లు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట ఎస్సై ఎల్ శ్రీను ఉన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

శంకరపట్నం: మండలంలోని మొలంగూర్, కేశవపట్నం గ్రామాలలో ఇటీవల మృతి చెందిన మనీషా, మధునమ్మ కుటుంబ సభ్యులను మంగళవారం మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ ఆరెపల్లి మోహన్ పరామర్శించారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు చొడమల్లా వీరస్వామి, శంకరయ్య, రవి తదితరులు ఉన్నారు.

కాళేశ్వరంపై భిన్నాభిప్రాయాలు

కలెక్టర్‌కు వినతిపత్రాలను సమర్పించిన వివిధ సంఘాల ప్రతినిధులు

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: కాళేశ్వరం ప్రాజెక్టు, పర్యావరణంపై రేకుర్తి రాజశ్రీగార్డెన్స్‌లో మంగళవారం ప్రజా భిప్రాయ సేకరణ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, తెలంగాణ కాలుష్యనియంత్రణమండలి అధికారులు నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ ప్రాజెక్టు వల్ల ఎలాంటి నష్టం లేదని ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, రైతులు అభిప్రాయాలను వెలిబుచ్చారు. కాంగ్రెస్, సీపీఐ, రైతు సంఘాల నాయకులు ప్రాజెక్టు నిర్మాణంపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించకుండా, అనుమతులు లేకుండా ప్రజాభిప్రాయసేకరణ చేపట్టడం సరికాదని, ఈ కార్యక్రమాన్ని వాయిదావేసి అన్నివర్గాల సమక్షంలో, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి స్వేచ్ఛాయుత వాతావరణంలో తిరిగి ప్రజాభిప్రాయసేకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగం...

జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ



కాళేశ్వరం ప్రాజెక్టు అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుంది. బతుకు దెరువుకు ఇతర ప్రాంతాలకువెల్లిన వారు తిరిగి వస్తారు. ఈ ప్రాజెక్టును 13 జిల్లాల ప్రజలు పూర్తి కావాలని కోరుకుంటున్నారు.

తెలంగాణకు వరప్రదాయిని...

కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్



తెలంగాణ రైతుల కష్టాలను తెలుసుకుని నిర్మిస్తున్న కాళేశ్వరం ప్రాజెక్టు వరప్రదాయినిగా మారనుంది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు ఎగువన మహారాష్ట్ర బాబ్లీ ప్రాజెక్టు నిర్మించడంతో గడ్డు పరిస్థితి ఎదుర్కొంటున్నాం. రైతుల బాధలు తెలిసిన కేసీఆర్, మంత్రి హరీష్ రావు మేడిగడ్డ నుంచి రివర్స్ పంపింగ్ ద్వారా గోదావరిని సజీవంగా ఉంచేందుకు ప్రణాళిక రూపొందించారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రాజెక్టుల్లో నీరు నిలువ ఉండడమే కాకుండా చెరువులను కూడా నింపుకోవచ్చు. రైతులు పూర్తి స్థాయిలో పంటలు పండించుకోవచ్చు.

తెలంగాణకు జీవగడ్డ..

మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



గతంలో రైతుల కళ్ళల్లో కన్నీళ్ళే కనబడేవి. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక కాళేశ్వరం ప్రాజెక్టు కనబడుతుంది. ఇది మేడిగడ్డ కాదు, తెలంగాణ జీవగడ్డ. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి అధికారులు కూడా సహకరించాలి.

ప్రాజెక్టు పూర్తయితే రైతులే రారాజులు...: చొప్పదండి ఎమ్మెల్యే బొడిగె శోభ



కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయితే చొప్పదండి నియోజక వర్గ రైతులు రాజులవుతారు. కాళేశ్వరం ప్రాజెక్టు కడితేనే రైతుల సమస్య తీరుతుంది. ప్రాజెక్టు నిర్మాణంపై ఎవరికీ ఎలాంటి అభ్యంతరం లేదు.

ప్రజాభిప్రాయ సేకరణ వాయిదా వేయాలి... డీసీసీ అధ్యక్షుడు కటకం మృత్యుంజయం



కాళేశ్వరం ప్రాజెక్టుపై పర్యావరణ విషయంలో ప్రజాభిప్రాయ సేకరణ కు ముందు పాటించాల్సిన విధివిధానాలు పూర్తిస్థాయిలో లేనందున వాయిదా వేయాలి. ప్రాజెక్టు నిర్మాణ వ్యయం 80 వేల కోట్లపైన ఉన్నందున దీని ప్రభావం రాష్ట్ర ఆర్థిక, పర్యావరణ, సామాజిక అభివృద్ధిపై విపరీత ప్రభావం ఉంటుంది. బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలి. ముసాయిదా ఈఐఏ నివేదిక తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి వెబ్‌సైట్‌లో పెట్టామని చెప్పినప్పటికి స్పష్టంగా ఎక్కడ చూడాలో తెలియకుండా పెట్టారు. ఈఐఏ నివేదిక తెలుగులో లేనందున ప్రజలు తమ అభిప్రాయం తెలపడం కష్టం. సమావేశాల వేదికలు ప్రజలు సులభంగా చేరుకునే విధంగా లేవు. పూర్తిస్థాయి భద్రతలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి, సమావేశాలు వీడియో రికార్డు చేసి కేంద్ర మంత్రిత్వశాఖ ప్రతినిధుల సమక్షంలో ప్రజాభిప్రాయ సేకరణ సమావేశాలు నిర్వహించాలి.

ప్రజాభిప్రాయ సేకరణ చట్ట విరుద్ధం...

వర్ణ వెంకట్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, తెలంగాణ రైతు సంఘం



కాళేశ్వరం ప్రాజెక్టుపై, పర్యావరణంపై నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణ చట్టవిరుద్ధమని, వాయిదా వేయాలి. ప్రజాభిప్రాయ సేకరణకు ముందుగా ప్రాజెక్టు కార్యనిర్వాహక సారాంశం తెలుగు, ఆంగ్లం ప్రతులను గ్రామ పంచాయతీలకు నెల రోజుల ముందు పంపాల్సి ఉండగా అలా చేయకుండా నిర్వాసితుల హక్కు లను కాలరాసే ప్రయత్నం చేశారు. ఇంత పెద్ద ప్రాజెక్టు, పర్యావరణంపై నిర్వహిస్తున్న ప్రజా భిప్రాయ సేకరణ నివేదిక దాచి పెట్టాల్సిన అవసరం ఏముంది.

ప్రాజెక్టు పనులు మొదలు పెట్టడం చట్ట విరుద్ధం...

రాయికంటి శ్రీనివాస్, వడ్ల రాజు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం

ప్రజాభిప్రాయ సేకరణ జరిపే వరకు ప్రాజెక్టు పనులు మొదలు పెట్ట కూడదు కాని ప్రభుత్వం నిర్వాసిత హక్కులను కాలరాసి ప్రాజెక్టు పనులను మొదలు పెట్టుడం పూర్తిగా చట్టవ్యతిరేకం.. పర్యావరణ, అటవీశాఖ, సీడబ్ల్యు సీ, వైల్డ్‌లైఫ్ నుంచి ఎలాంటి అనుమతులు కాళేశ్వరం ప్రాజెక్టుకు రాలేదు. ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా ప్రాజెక్టు నిర్మాన పనులు చేపట్టడం నిర్వాసితుల హక్కులను కాలరాయడమే. ప్రజాభిప్రాయ సేకరణ వాయిదా వేయాలి.

పరిహారం చెల్లింపులో అన్యాయం చేయవద్దు...: కాచె శశిభూషన్



కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోతున్న వారికి ప్రభుత్వం నష్ట పరిహారంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలి. ప్రాజెక్టు నిర్మాణంతో ప్రతి గ్రామంలో చెరువులు కుంటలు నిండుతాయి.

ప్రజలను చైతన్యవంతులను చేసిన తర్వాతే ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించాలి

కొత్తూరి వెంకటరాజయ్య, బద్దిపడగ రాజారెడ్డి, పైడిపెల్లి రాజు, కాల్వ నర్సయ్య, సంతోష్‌చారి, బుచ్చన్న యాదవ్, వివిధ సంఘాలు, సీపీఐ నేతలు

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల కలిగే సామాజిక, ఆర్థిక ప్రభావాల పూర్తి స్థా యి రిపోర్టు తెలుగులో ప్రజ ల ముందుంచి వారిని చైతన్యవంతులను చేసిన తర్వాతనే ప్రజాభిప్రాయ సేకరణ ని ర్వహించాలి. ప్రజలకు అవగాహన కల్పించకుండా నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణ ను వాయిదా వేయాలి.

పంటలు పెరిగితే పరిశ్రలు వస్తాయి..:

కరీంనగర్ ఎంపీపీ వాసాల రమేష్



నీరు సమృద్ధిగా ఉండి పంటలు బాగా పండితే పరిశ్రమలు కూడా వస్తాయి. ఎవరికి ఆక్షేపాలు ఆటంకాలు ఉండవద్దు. ఈ ప్రాజెక్టుతో లాభాలే తప్ప నష్టా లు లేవు. ప్రతి ఒక్కరూ ప్రాజెక్టు నిర్మాణానికి సహకరిస్తారు.

ప్రతిచెరువుకు నీరందుతుంది..:

రామడుగు జడ్పీటీసీ వీర్ల కవిత



రివర్స్ పంపింగ్ ద్వారా చెరువులు, కుంటలు నిండు తాయి. ప్రస్తుతం ఎస్సా రెస్పీ నీటిని విడుదల చేస్తేనే పం టలు పండుతున్నాయి. ఈ ప్రాజెక్టు వల్ల నీటి మట్టం పెరుగుతుంది.

తెలంగాణ సస్యశ్యామలం...:

మంద రాజమల్లు, దుర్శేడ్ సింగిల్ విండో చైర్మన్



కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణ భూములు సస్యశ్యామలంగా మారుతా యి. వేలాది క్యూ సెక్కుల నీరు వృథాగా గోదారి నుంచి సము ద్రంలో కలుస్తున్నాయి. సీఎం కేసీఆర్ నిర్ణయం చరిత్రాత్మకం. వరద కాలు వ ద్వారా మెట్ట ప్రాంతాలను సస్యశ్యామలం చేసేందుకు కంకణం కట్టుకున్నారు. ఇప్ప టికే 30 గజాల లోతు భూగర్భ జలాలు చేరకు న్నాయి. ఈ ప్రాజెక్టుతో భూగర్భ జలాలు పెరుగుతాయి.

ఎలాంటి నష్టం లేదు..: గాండ్ల అంజయ్య, చేగుర్తి నీటి సంఘం అధ్యక్షుడు



కాళేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్టుతో ఎవరికి నష్టం లేదు. ప్రాజెక్టు నిర్మాణంతో కరీంనగర్ ఉమ్మడిజిల్లాల ప్రజలకు ఎంతో లాభదాయ కం. ప్రస్తుతం ఎస్సారెస్పీ నీళ్లు మా గ్రామానికి చేరడం లేదు. ఈ ప్రా జెక్టు నిర్మాణంతో చెరువులు, కుంటలు నిండుతాయి.

పర్యావరణ అనుమతులివ్వాలి..:

కృష్ణమూర్తి, రిటైర్డ్ సీఈ



కాళేశ్వరం ప్రాజెక్టుతో పర్యావరణానికి ఎలాంటి ఇబ్బంది లేదు. ప్రాజెక్టులో ఎప్పటికీ నీరు నిల్వ ఉంటుంది. పర్యావరణ అనుమతులు ఇచ్చి ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలి.

అడ్డుపడితే ఊరుకోం..:

ఉప్పు శ్రీనివాస్, బద్దిపెల్లి



కాళేశ్వరం ప్రాజెక్టును అడ్డు పడితే ఊరుకోబోము, ప్రజల సమస్య పరిష్కరించడంలో సీఎం కేసీఆర్ భగీ రథ ప్రయత్నం చేస్తుంటే కాంగ్రెస్ నాయకులు కేసులు వేసి అడ్డుకోవడం పద్ధతి కాదు.

ప్రాజెక్టుల నిర్మాణం భగీరథ యత్నం..

బోయినపల్లి ప్రభాకర్‌రావు, తోటపల్లి



సీఎం కేసీఆర్ ప్రతి ఎకరాకు నీరందించే లక్ష్యంగా ప్రాజె క్టుల నిర్మాణం చేపట్టడం భగీ రథ ప్రయత్నం. సమైక్య పాల నలో ప్రాజెక్టుల విషయంలో తెలంగాణకు అన్యాయం జరిగింది. గోదావరి నీరు వృథా పోకుండా కాళేశ్వరం వద్ద ప్రాజెక్టు కట్టడం వల్ల ఉత్తర తెలంగాణ ప్రజలకు ఎంతో ఉపయోగం.

అడ్డువస్తే ఊర్కొనేది లేదు....

బండ గోపాల్‌రెడ్డి, రైతు సంఘం నాయకుడు



ప్రాజెక్టు నిర్మాణంలో ఎవరైనా అడ్డు వస్తే ఊర్కోబోం. ఈ ప్రాజెక్టుతో ఎందరో రైతులకు ఎంతో లాభ దాయకం. ప్రాజెక్టు వద్దనే కూర్చుని పూర్తయ్యే వరకు ఉంటాము. ఎవ రూ అడ్డు వచ్చిన ప్రాజెక్టు నిర్మాణాలు ఆపవద్దు.

ప్రజాభిప్రాయ సేకరణ వాయిదావేయాలి

డీసీసీ అధ్యక్షుడు కటకం మృత్యుంజయం

కరీంనగర్ టౌన్: కాళేశ్వరం ప్రాజెక్టు పర్యావరణ విషయంలో నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయసేకరణ సమావేశాలను వాయిదా వేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కటకం మృత్యుంజయం డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆ యన జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్‌ను కాంగ్రెస్‌శ్రేణులతో కలి సి ప్రజాభిప్రాయసేకరణపై వినతిపత్రంసమర్పించారు. బహిరంగ ప్రజా విచారణకు ముందు పాటించాల్సిన విధివిధానాలనుపూర్తిస్తాయిలో చేయలేదని, అందుకే వాయిదా కోరుతున్నామన్నారు. కాళేశ్వరం మొత్తం ప్రాజెక్టు వ్యయం 80వేల కో ట్లకుపైగా ఉన్నందున రాష్ట్ర ఆర్థిక, పర్యావరణ, సామాజిక అభివృద్ధిపై తీవ్ర ప్రభావం పడుతుందని, బహిరంగ ప్రజాభిప్రాయసేకరణ కొన్ని ప్రాంతాలకే కా కుండా రాష్ట్రవ్యాప్తంగానిర్వహించాల్సి ఉంటుందని అన్నారు. ప్రజాభిప్రాయసేకరణలో ఆయా ప్రాంత ప్రాజెక్టు అంశాలను చర్చిస్తామని, అయితే ప్రాజెక్టుల అంచనా రిపోర్టులను ప్రజల ముందుకు పెట్టకుండా, కనీసం ముసాయిదా ఈఐఎ అయినా అందుబాటులో పెట్టకుండా ప్రజలకు ఎలా అవగాహన కలుగుతుందని, ఏం అభిప్రాయం చెబుతారని ప్ర శ్నించారు. కేంద్ర మంత్రిత్వశాఖ నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం ముసాయిదా ఈఐఎ నివేదిక, సారంశం లేదని, ప్రాజెక్టుకుసంబంధించిన సమగ్ర సమాచారం, ప్రభావితం చేసే అంశాల అంచనాలు నివేదికలో పొందుపరచలేదని అన్నారు. అధికార టీఆర్ఎస్‌పార్టీ పోలీసులతో ప్రజలను, భయభ్రాంతులకు గురిచేస్తూ నిరంకుశ ధోరణితో శాంతియుతంగా జరిపే ప్రజా ఉద్యమాలను అణచిస్తుందని, ముఖ్యంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పోలీసుల విధిస్తున్న ఆంక్షలతో ప్రజలు నిర్భయంగా, తమ అభిప్రాయాన్ని చెప్పుకునే పరిస్థితి ప్రస్తుతం లేదని అన్నారు. వీటిని పరిశీలించి ప్రస్తుతం నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయసేకరణ వాయిదావేసి తిరిగి నిర్వహించే తేదీలను ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కర్ర రాజశేఖర్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ ఆకుల ప్రకాశ్, లీగల్‌సెల్ చైర్మన్ ఒంటెల రత్నాకర్, అధికార ప్రతినిధి శశిభూషణ్‌కాచె, బీసీసెల్ అధ్యక్షుడు డిండిగాల మధు, రహమత్ హుస్సేన్, ముస్తాఖ్ అహ్మద్, మూల జైపాల్ పాల్గొన్నారు.



జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్‌కు వినతిపత్రం అందజేస్తున్న మృత్యుంజయం, కాంగ్రెస్ నాయకులు

చోరీ కేసులో నిందితుడి అరెస్టు

● 4.51 లక్షల బంగారు ఆభరణాలు, బైక్స్, సెల్‌ఫోన్స్ స్వాధీనం.. ● వివరాలు వెల్లడించిన కరీంనగర్ పోలీస్ కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి

కరీంనగర్ క్రైం : తాళం వేసిన ఇళ్లలో చోరీలకు పాల్పడుతూ తప్పించుకుతిరుగుతున్న జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం వెల్లుల్ల గ్రామానికి చెందిన రాత్రి కన్నపు దొంగ బొడసు మహేశ్ (24)ను చొప్పదండి పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. దొంగిలించిన బంగారు ఆభరణాలు, బైక్‌లను విక్రయించేందుకు చొప్పదండికి వస్తున్నట్లు అందిన సమాచారం మేరకు చొప్పదండి సీఐ రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు నిఘా పెట్టి అరెస్టు చేశారు. పట్టుబడిన దొంగ నుంచి 4.51 లక్షల విలువ చేసే బంగారు ఆభరణాలు, మూడు మోటార్ సైకిళ్లు, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరులసమావేశంలో పోలీసు కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి వివరాలను వెల్లడించారు.

బొడాసు మహేశ్ తల్లిని 2007లో అతని తండ్రి హత్యచేసి జైలుకు వెళ్లాడు. దీంతో మహేష్ నిజామాబాద్ జిల్లాలోని భీంగల్‌కు వెళ్లి బంధువుల ఇంట్లో ఆశ్రయం పొందాడు. అక్కడే 8వ తరగతివరకు చదువుకున్నాడు. 2016 నుంచి దొంగతనాలు చేయడంప్రారంభించాడు. తాళం వేసి ఉన్న ఇళ్లను గుర్తించి అర్ధరాత్రి చోరీకి పాల్పడేవాడు. అవి అమ్ముకుని వాటితో జల్సాలకు అలవాటు పడ్డాడు. కరీంనగర్ జిల్లాలో ఏడు, జగిత్యాలలో నాలుగు, నిజామాబాద్‌లో మూడు దొంగతనాలకు పాల్పడ్డాడు. మహేశ్ అరెస్టు ద్వారా 14 దొంగతనాలు చేదించామని సీపీ విబి కమలాసన్ రెడ్డి తెలిపారు. కరీంనగర్ రూరల్ ఏసీపీ వి తిరుపతి ఆధ్వర్యంలో నిందితుడిని పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన చొప్పదండి సీఐ సీహెచ్ రమేశ్, ఎస్ఐ చంద్రశేఖర్, క్రైం బృందంలోని కానిస్టేబుళ్లు లక్ష్మిపతి, కోటి, శ్రీనివాస్, సంతోష్, ప్రదీప్‌లకు కమిషనర్ అభినందిస్తూ నగదు రివార్డులను అందజేశారు.



అరెస్టు వివరాలు వెల్లడిస్తున్న సీపీ విబి కమలాసన్‌రెడ్డి

● ఇళ్లకు తాళం వేసి వెళితే పోలీసులకు సమాచారం అందించాలి...

ఇళ్లకు తాళం వేసి ఇతర ఊళ్లకు వెళ్లే సందర్భంలో ఇంటి యజమానులు పోలీసులకు సమాచారం అందించాలని కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి కోరారు. ఊళ్లకు వెళ్లేటప్పుడు ఇంట్లో విలువైన వస్తువులు, లేకుండా చూసుకోవాలన్నారు. ఇతర ఊళ్లకు వెళ్లిన సందర్భాల్లో బంధువులు, నమ్మకస్తులను ఇంట్లో ఉంచాలని సూచించారు.

● సీసీ కెమెరాల ఏర్పాటు కోసం 1.5 లక్షల విరాళం..

చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామంలో నేను సైతం కార్యక్రమంలో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు కోసం సర్పంచ్ గంటల అనిత రమణారెడ్డి, ఎంపీటీసీ కోమళ్ల రాజేశ్వరి రాజేశంలు మంగళవారం కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డికి 1.50 లక్షల విరాళాన్ని చెక్కు ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ ఏసీపీ వి తిరుపతి, చొప్పదండి సీఐ సీహెచ్ రమేశ్, ఎస్ఐ చంద్రశేఖర్, వార్డు సభ్యులు ఎనగందుల మల్లికార్జున్, యువజన సంఘం ప్రతినిధి విద్యాసాగర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

● కరుడు గట్టిన నేరస్తులపై పీడీ యాక్టు అమలు..

తరచూ నేరాలకు పాల్పడే కరుడు గట్టిన నేరస్తులపై పీడీ యాక్టు అమలు చేస్తామని పోలీస్‌కమిషనర్ అన్నారు. ఇప్పటికే అనేక మంది దొంగలపై పీడీ యాక్టును అమలు చేశామన్నారు. పీడీయాక్టు అమలు వల్ల దోపిడీ, దొంగతనాలు నియంత్రణలోకి వచ్చాయని తెలిపారు. కిరాయిదారులకు ఇళ్లకు అద్దె విషయంలో ఇంటి యజమానులు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కిరాయిదారుల వివరాలను తెలియజేస్తూ పోలీసులకు దరఖాస్తు అందజేసినట్లయితే సదరు వ్యక్తులు దేశంలో ఎక్కడైనా నేరాలకు పాల్పడ్డారా లేదా తెలియజేస్తామన్నారు. ఈ సేవలు ఉచితంగా అందజేస్తామన్నారు. పోలీసు శాఖ ఉచితంగా అందజేస్తున్న ఈసేవలను అన్ని వర్గాల ప్రజలు సద్వినియోగంచేసుకోవాలని కోరారు.

మతిస్థిమితం లేని బాలిక ఆత్మహత్య

కొడిమ్యాల : మతిస్తిమితం సరిగా లేక ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకొని ఓ బాలిక మృతి చెందిన సంఘటన కొడిమ్యాలలో మంగళవారం జరిగింది. కొడిమ్యాల ఎస్సై కిరణ్‌కుమార్ కథనం మేరకు కొడిమ్యాల గ్రామానికి చెందిన కొత్తూరి మరియ(17) ఇంట్లో ఎవరూ లేని సమయంలో కిరోసిన్ పోసుకొని నిప్పు అంటించుకుంది. మంటలకు తాళలేక కేకలు వేయడంతో చుట్టు పక్కల వారు వచ్చి చూసే సరికి అప్పటికే కాలిపోయింది. 12 ఏళ్ల క్రితం మృతురాలి తల్లి మృతి చెందింది. అప్పటి నుంచి మరియను అమ్మమ్మ రామంచ హన్మవ్వ పోషిస్తున్నది. మరియ మేడిపెల్లి మండలం కల్లూరు మాడల్ కళాశాలలో ఇంటర్మీడియెట్ రెండో సంవత్సరం చదువుతోంది. నెల రోజుల క్రితం అనారోగ్యానికి గురికావడంతో ఆమెను కొడిమ్యాలకు అమ్మమ్మ తీసుకవచ్చింది. ఈ క్రమంలోనే ఆత్మహత్యకు పాల్పడింది. ఎస్సై కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి

మెట్‌పల్లి: మండలంలోని ఆరపేట శివారులో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో చల్ల సోమయ్య(60) అను వృద్ధుడు మృతి చెందినట్లు మెట్‌పల్లి ఎస్ఐ అశోక్ తెలిపారు. సిరిసిల్ల ప్రాంతంలోని సీర్లవంచ గ్రామానికి చెందిన చల్ల సోమయ్య కుటుంబం కొంతకాలంగా మెట్‌పల్లి మండలం ఆరపేట శివారులో గుడిసెలు వేసుకొని నివాసముంటోంది. మెట్‌పల్లిలో జ్యోతిష్యం చెప్పుకుంటూ జీవనోపాధి పొందుతున్నాడు. ఆరపేట శివారులో జాతీయ రహదారిని దాటుతుండగా కోరుట్ల వైపు నుంచి మెట్‌పల్లి వైపు వెళుతున్న ఓ కారు అతివేగంతో అదుపు తప్పి వచ్చి సోమయ్యను ఢీకొంది. సంఘటనలో సోమయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు.



ప్రమాదంలో మృతి చెందిన సోమయ్య

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

హుజూరాబాద్ రూరల్: మండలంలోని జూపాక గ్రామ పంచాయతీ పరిధిలోని బొత్తలపల్లి గ్రామానికి చెందిన రూపిరెడ్డి ప్రదీప్‌రెడ్డి (40) అనే రైతు అప్పుల బాధతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు టౌన్ సీఐ వీవీ రమణామూర్తి మంగళవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ప్రదీప్‌రెడ్డి అప్పుల బాధ తట్టుకోలేక తన ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి వద్ద అప్పులు ఎవరెవరికి ఇవ్వాలో తెలియజేసే లేఖను ప్రదీప్‌రెడ్డి రాశారు. అయితే సూసైడ్‌నోట్ ఆధారంగా అప్పులతోనే మృతి చెందినట్లు భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. మృతుడికి భార్య అనిత, ఇద్దరు కుమార్తెలున్నారు. జూపాక గ్రామానికి చెందిన బక్కారెడ్డి-సరోజన దంపతుల కుమారుడైన ప్రదీప్‌రెడ్డి బొత్తలపల్లి గ్రామంలోని సుంకరి ప్రభాకర్‌రెడ్డి ఇంటికి 20 సంవత్సరాల క్రితం ఇల్లరికం వెళ్లాడు. మృతుడి మామ ప్రభాకర్‌రెడ్డి అప్పుల బాధతోనే ప్రదీప్‌రెడ్డి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.



ప్రదీప్‌రెడ్డి మృతదేహం

చెక్ బౌన్స్ కేసులో ఆరునెలల జైలు శిక్ష

జగిత్యాల టౌన్ : చెక్ బౌన్స్ కేసులో ఒకరికి ఆరునెలల జైలు శిక్షతో పాటు రూ. 1,75,000 జరిమానా విదిస్తూ జగిత్యాల రెండవ అదనపు మెజిస్ట్రేట్ సతీష్ కుమార్ మంగళవారం తీర్పునిచ్చారు. కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన కొట్టాల తిరుపతి రెడ్డి తన మిత్రుడైన ఏనుగు లక్ష్మారెడ్డికి 2014 సంవత్సరంలో లక్ష 20వేల రూపాయలను అవసరం నిమిత్తం ఇచ్చాడు. ఆరునెలల తర్వాత రూ. 1,33,500గాను లక్ష్మారెడ్డి చెక్కును తిరుపతి రెడ్డికి అందజేశాడు. బ్యాంక్ అకౌంట్‌లో నగదు లేకపోవడంతో చెక్ బౌన్స్ అయింది. దీంతో తిరుపతిరెడ్డి తరపున న్యాయవాది మధన్‌మోహన్ కోర్టులో కేసు దాఖలు చేశారు. మంగళవారం జడ్జి సతీష్ కుమార్ కేసును పరిశీలించి నేరం రుజువు కావడంతో లక్ష్మారెడ్డికి ఆరునెలల జైలు శిక్షతో పాటు రూ. 1,75,000 జరిమానా విదిస్తూ తీర్పునిచ్చారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

ఇల్లంతకుంట : మండలంలోని కందికట్కూర్ గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో బిగుళ్ల ప్రేమ్‌సాగర్ (25) అనే యువకుడు మంగళవారం గాయపడ్డాడు. ప్రేమ్‌సాగర్ ఆర్టీసీలో కాంట్రాక్ట్ పద్ధతిలో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. విధులు ముగించుకొని ద్విచక్రవాహనంపై ఇంటికి వస్తుండగా ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టడంతో ప్రేమ్‌సాగర్ తీవ్రంగా గాయపడ్డాడు. కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ లక్ష్మారెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

138 మంది మత్స్యకార్మికుల పై కేసు నమోదు

కమాన్‌పూర్ : మండల మత్సపారిశ్రామిక సంఘం మాజీ అధ్యక్షుడు గడప కృష్టమూర్తితో పాటు 137 మంది కమిటీ సభ్యులపై సెక్షన్ 447, 500, 504, 506, ఆర్‌డబ్లు34, 156(3) కేసు నమోదైనట్లు ఎస్సై మధుసూదన్‌రావ్ మంగళవారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇటీవల కమాన్పూర్ మండల పెద్దచెరువులోని శిఖం భూమిని గ్రామానికి చెందిన పిల్లి చంద్రశేఖర్ ఆక్రమించుకున్నాడని, అందులో చేపల చెరువు ఏర్పాటు చేసుకుంటున్నాడని కమాన్‌పూర్ మండల మత్సపారిశ్రామిక సంఘం మాజీ అధ్యక్షుడితో పాటు 137 మంది కమిటీ సభ్యులు పిల్లి చంద్రశేకర్ పట్టాభూమిలో ఏర్పాటు చేసుకున్న చెరువు కట్టలను ధ్వంసం చేసి దాడికి పాల్పడ్డారు. దీనిపై పిల్లి చంద్రశేకర్ కోర్టు నుంచి ఫిర్యాదుచేయగా కోర్టు విచారణలో చంద్రశేకర్ ఏలాంటి ఆక్రమణకు పాల్పడలేదని తేలింది.

దీంతో మాజీ అధ్యక్షుడు గడప కృష్టమూర్తితో పాటు 137 మంది సభ్యులపై కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు.

విద్యుత్ విజిలెన్స్, ఆపరేషన్ అధికారుల తనిఖీలు

● మండలంలో 65కేసులు నమోదు

సైదాపూర్: మండలంలోని అన్ని గ్రామాలలో విజిలెన్స్, ఆపరేషన్ అధికారులు మంగళవారం పోలుటూ పోల్ సర్వే చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ చౌర్యం చేస్తున్న వారికి ఈ సందర్భంగా విజిలెన్స్ అధికారుల తనిఖీలలో 42విద్యుత్ చౌర్యందారులు దొరకగా ఆపరేషన్ అధికారులకు 23 పట్టుకున్నారు. మండలంలో 65మంది విద్యుత్ చౌర్యం కేసులను నమోదు చేసినట్లు ఏఈ రాములు తెలిపారు.

మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య

మల్యాల : సోదరితో వివాహేతర సంబంధం అంటగట్టడంతో మనస్థాపం చెందిన ఓ యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మల్యాల ఎస్సై నీలం రవి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మల్యాల మండల కేంద్రానికి చెందిన గడ్డం జలంధర్(30) అనే యువకుని చెల్లెలికి కొన్ని రోజుల క్రితం విడాకులు కావడంతో ఇంటి వద్దే ఉంటోంది. దీంతో అతడి ఇంటి సమీపంలోని కొందరు సోదరితో వివాహేతర సంబంధం ఉందంటూ అపవాదు మోపారు.

ఆగ్రహించిన జలంధర్ వారం రోజుల క్రితం వారితో గొడవపడ్డాడు. ఇది పోలీస్‌స్టేషన్ వరకు వెళ్లింది. అక్కడ మందలించి వదిలివేయగా, తనపై మోపిన నిందను తలుచుకుంటూనే తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. మంగళవారం వ్యవసాయ పనులకు వెళ్లిన జలంధర్ సంఘటనను గుర్తు తెచ్చుకుని తట్టుకోలేకపోయాడు. జీవితంపై విరక్తి చెంది తమ పశువుల కొట్టంలో ఉరి వేసుకున్నాడు. తండ్రి నర్సింగ్ వెళ్లి చూసేవరకు ఉరి వేసుకుని కనిపించాడు. తమ కొడుకు మృతికి సిరికొండ మల్లేశం, లక్ష్మి, వినయ్‌లే కారణమని, వారు నింద మోపడంతోనే ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులకు మృతుడి తండ్రి నర్సింగ్ ఫిర్యాదు చేశాడు. దీంతో ఆ ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రవి తెలిపారు.



మృతి చెందిన జలంధర్

కరీంనగర్ బాలసదన్ నుంచి ఇద్దరు బాలికల అదృశ్యం

ఆర్మూర్‌లో అదుపులోకి తీసుకున్న పోలీసులు

కరీంనగర్ క్రైం : కరీంనగర్ బాలసదన్ గృహం నుంచి ఇద్దరు బాలికలు అదృశ్యమయ్యారు. కరీంనగర్‌లోని క్రిస్టియన్ కాలనీలో ఉన్న బాలసదన్‌లో ఆశ్రయం పొందుతున్న 17 ఏళ్లు, 13 ఏళ్లు వయస్సు ఉన్న ఇద్దరు బాలికలు సోమవారం అర్ధరాత్రి అదృశ్యమైనట్లు బాలసదన్ బాధ్యులు గుర్తించారు. ఇటీవల చైల్డ్ వెల్ఫేర్ సొసైటి అధికారులు అనాధగా ఉన్న 17 ఏళ్ల బాలికను చేరదీసి బాలసదన్‌లో చేర్పించారు. 20 రోజుల కిందట కరీంనగర్‌లోని ఒక వ్యభిచార గృహంపై దాడి చేసిన పోలీసులకు 13 ఏళ్ల వయస్సున్న ఒక బాలిక పట్టుబడింది. ఆమె సంరక్షణ కోసం పోలీసులు బాలసదన్‌లో చేర్పించారు. ఈ ఇద్దరు కలిసి సోమవారం అర్ధరాత్రి బాలసదన్ నుంచి అదృశ్యమవటం అనుమానాలు తావిస్తోంది. బాలసదన్‌కు ప్రహరీగోడ, గేట్‌కు తాళం వేసి ఉండగా ఆయా, ఇతర పర్యవేక్షకుల కళ్లుగప్పి బాలికలు ఏలా అదృశ్యమయ్యారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బాలసదన్ ఉగ్యోగుల నిర్లక్ష్యం మూలంగానే ఇద్దరు బాలికలు అదృశ్యమైనట్లు విమర్శలు వస్తున్నాయి. ఈ మేరకు బాలసదన్ నుంచి బాలికలు అదృశ్యమయ్యారని కరీంనగర్ రెండవ ఠాణాలో బాలసదన్ ఇన్‌చార్జి సూపరిటెండెంట్ సంతోషి మంగళవారం ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని సిఐ మహేష్‌గౌడ్ తెలిపారు. బాలికలు నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో ఉన్నట్లు గుర్తించామని, వారిని అదుపులోకి తీసుకుని కరీంనగర్‌కు తీసుకువస్తున్నామని సిఐ తెలిపారు.

కాళేశ్వరం తెలంగాణకు వరప్రదాయిని

● గోదావరికి జలకళ తీసుకవచ్చే ప్రాజెక్టు ● పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ సభలో అన్ని వర్గాల డిమాండ్



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు, చొప్పదండి ఎమ్మెల్యే బొడిగె శోభ, జడ్పీటీసీ వీర్ల కవిత

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: 'కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వరప్రదాయిని.. గోదావరి నదిని సజీవంగా ఉంచడంతోపాటు వట్టిపోయిన ప్రాజెక్టులన్నింటికి జలకళ తీసుకువచ్చి రాష్ట్రంలోని మెట్ట ప్రాంతాలన్నింటిని సస్యశ్యామలం చేసే జీవధార.. 36 లక్షల ఎకరాలకు సాగునీరందించి రాష్ట్రాన్ని అన్నపూర్ణగా మార్చే ఈ ప్రాజెక్టును వీలైనంత త్వరలో నిర్మించాలి.. ఎన్ని అడ్డంకులొచ్చిన ఈ ప్రాజెక్టును నిర్మించి తీరాలి'.. అని ప్రజలు డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ నేపథ్యంలో పర్యావరణంపై పడనున్న ప్రభావంపై ప్రజల అభిప్రాయాన్ని సేకరించడానికి ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రజలు ముక్తకంఠంతో ఈ ప్రాజెక్టును నిర్మించాల్సిందేనని డిమాండ్ చేశారు. మంగళవారం కరీంనగర్ జిల్లా రేకుర్తిలోని రాజశ్రీ గార్డెన్‌లో కాలుష్య నియంత్రణ మండలి, తెలంగాణ నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కాలుష్య నియంత్రణ మండలి ఇంజనీర్ రవిదాస్, కాళేశ్వరం ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ ఎన్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ప్రాణహిత నదిలో తుమ్మడిహెట్టి వద్ద 44 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉంటుందన్నారు. దానికి బదులు గోదావరిలో ప్రాణహిత కలిసిన తర్వాత కాళేశ్వరం త్రివేణి సంగమ కేంద్రానికి దిగువన మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల గ్రామాల వద్ద వరుస బ్యారేజీలను నిర్మించి రివర్స్ పంపింగ్ ద్వారా రోజుకు రెండు టీఎంసీల చొప్పున 90 రోజులపాటు 180 టీఎంసీల నీటిని తరలించే అవకాశం ఉన్న ఈ ప్రాజెక్టు రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తుందని ప్రజలు అభిప్రాయపడ్డారు. తెలంగాణలోని 13 జిల్లాలకు సాగు, తాగునీటితో పాటు పరిశ్రమలకు అవసరమైన నీరు కూడా ఈ ప్రాజెక్టు ద్వారా సమకూరుతుందని ప్రజలు అభిప్రాయపడ్డారు. వీలైనంత త్వరలో ఈ ప్రాజెక్టును నిర్మించి శ్రీరాంసాగర్, తదితర వట్టిపోయిన ప్రాజెక్టుల ఆయకట్టును స్థిరీకరించి జలకళ తీసుకరావాలని ప్రజలు డిమాండ్ చేశారు. ప్రాజెక్టుకు అడ్డు తగులుతున్న వారు ఇకనైనా ఆ ప్రయత్నాలు మానుకోవాలని వారు సూచించారు.

తెలంగాణ జిల్లాలకు ఒకప్పుడు వరప్రదాయినిగా ఉన్న శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పది సంవత్సరాలుగా నిండకుండా వట్టిపోతుండడంతో ఈ ప్రాంతంలో వలసలు పెరిగాయి. కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి రివర్స్ పంపింగ్ ద్వారా నీటిని ఎగువ జిల్లాలకు తరలించడంతోపాటు శ్రీరాంసాగర్‌ను కూడా నింపవచ్చని, దీంతో 18.50 లక్షల కొత్త ఆయకట్టుతోపాటు 18 లక్షల పాత ఆయకట్టుకు సాగునీరందించవచ్చని ప్రజలు అభిప్రాయపడ్డారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే దుబాయి, బొంబాయి, తదితర ప్రాంతాలకు వలసవెళ్లినవారు తిరిగివచ్చే అవకాశాలుంటాయని ప్రజలు అభిప్రాయపడ్డారు. ప్రాజెక్టు నిర్మాణంతో 120 కిలోమీటర్ల నిడివిలో నీరు నిల్వ ఉండి గోదావరి సజీవంగా ఉంటుందని, మత్స్య సంపద పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ నేతలు ఈ ప్రాజెక్టుకు అడ్డుపడకుండా ఇప్పటికైనా అభివృద్ధికి సహకరించాలని ప్రజలు కోరారు.

● నిరసన ధ్వనులు..

కాళేశ్వరం ప్రాజెక్టు పర్యావరణ ప్రభావంపై ఈ నెల 22 నుంచి 26 వరకు జరుగుతున్న ప్రజాభిప్రాయ సేకరణ చట్ట విరుద్ధంగా జరుగుతున్నదని, దీన్ని వాయిదా వేయాలని తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కలెక్టర్‌ను కోరాయి. ప్రాజెక్టు నిర్మాణ పనులు చేపట్టక ముందే ప్రజాభిప్రాయాలను సేకరించాల్సి ఉన్నదని, ఒకవైపు ప్రాజెక్టు నిర్మాణ పనులు కొనసాగిస్తూ మరోవైపు ప్రజాభిప్రాయ సేకరణ అనడం మొక్కుబడి వ్యవహారమేనని వారు అభిప్రాయపడ్డారు. ప్రాజెక్టు కారణంగా నిర్వాసితులవుతున్న వారి హక్కులను హరించి వేస్తున్నారన్నారు. ముంపునకు గురవుతున్న భూములకు ఇప్పటికి ధర నిర్ణయించకుండానే, సేకరణ పూర్తి కాకుండానే పనులు కొనసాగిస్తున్నారని వారు నిరసించారు. నిర్వాసితుల హక్కులను కాపాడడానికి పర్యావరణ అభిప్రాయ సేకరణను వాయిదా వేయాలని వారు డిమాండ్ చేశారు.

● ప్రాజెక్టు నిర్మాణం వల్ల కలిగే సామాజిక, ఆర్థిక ప్రభావాల పూర్తి స్థాయి నివేదికను తెలుగులో ప్రచురించి ప్రజలను చైతన్యవంతులను చేసిన తర్వాతనే ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించాలని సీపీఐ, అనుబంధ సంఘాలు డిమాండ్ చేశాయి.

● కాళేశ్వరం ప్రాజెక్టు, పర్యావరణ విషయంలో ప్రజాభిప్రాయ సేకరణకు ముందు పాటించాల్సిన విధివిధానాలు సరిగా లేనందున వాయిదా వేయాలని కాంగ్రెస్ పార్టీ కలెక్టర్‌ను కోరింది. ప్రాజెక్టులకు అనుమతులు లేకుండా పనులు మొదలు పెట్టడం, టెండర్లు, కాంట్రాక్టులు ఇవ్వడం, పర్యావరణ అనుమతుల ప్రక్రియను ప్రహసనంగా మార్చడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతులను, ప్రజల భాగస్వామ్యాన్ని పెంచే పాలనావేదికలను నిర్వీర్యం చేస్తుందని కాంగ్రెస్ ఆరోపించింది.

సమావేశంలో జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్, మానకొండూర్ శాసనసభ్యుడు రసమయి బాలకిషన్, చొప్పదండి శాసనసభ్యురాలు బొడిగె శోభ, ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామాల ప్రజలు, రైతు సంఘాలు, సాగునీటి సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రులపై నమ్మకం పెరుగుతోంది

● పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ● మంత్రి లక్ష్మారెడ్డితో కలిసి బీఎస్సీ నర్సింగ్ కళాశాల, మాతా, శిశు సంరక్షణ ఆసుపత్రికి శంకుస్థాపన



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్

సిరిసిల్ల, ఆగస్టు22 (ఆంధ్రజ్యోతి) : "నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అని పాటలు పాడుకునే రోజుల నుంచి నేను సర్కారు దవాఖానకే పోతా అని అంటున్నారని" కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందని పురపాలక, ఐటీశాఖ మంత్రి కె తారకరామరావు స్పష్టం చేశారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన డయాలసిస్ కేంద్రం, ఐసీయూ, బ్లడ్ బ్యాంక్‌తోపాటు మాతా శిశు సంరక్షణ ఆసుపత్రి, ప్రభుత్వ బీఎస్సీ నర్సింగ్ కళాశాలను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డితో కలిసి మంగళవారం ఆయన ప్రారంభించారు.

అనంతరం సిరిసిల్ల పద్మనాయక కల్యాణ మండపంలో జరిగిన బహిరంగ సభలో మంత్రి కేటీఆర్ మాట్లాడారు. తెలంగాణ వస్తే ఏం వస్తుందని అన్నవాళ్ల నోర్లు మూతపడేలా మూడేళ్లలో ప్రభుత్వం విప్లవాత్మకమైన మార్పులను తెచ్చిందన్నారు. సిరిసిల్ల లాంటి కేంద్రాల్లో కూడా ఐసీయూ, బ్లడ్‌బ్యాంక్, డయాలసిస్ కేంద్రం, అత్యవసర పరిస్థితుల్లో ఆక్సిజన్ అందించడానికి వెంటిలేటర్లను కూడా ఏర్పాటు చేసుకున్నామన్నారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా 40 కేంద్రాల్లో డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేసి కిడ్నీ వ్యాధిగ్రస్థులకు సాంత్వన కల్పించామన్నారు. ప్రసూతికి వస్తే సురక్షితమైన డెలివరీ కోసం మూడు నెలల ముందు, తర్వాత విశ్రాంతి పొందేలా నెలకు 2 వేల చొప్పున 12 వేలు ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. ఆడబిడ్డ పుడితే వెయ్యి అదనంగా ఇస్తున్నామన్నారు. ఆసుపత్రుల్లో మరిన్ని సౌకర్యాలు కల్పించడానికి సిరిసిల్లలో రూ.50 కోట్లతో పనులు చేపడుతున్నామన్నారు.

సిరిసిల్లలో మాతా శిశు సంరక్షణ కేంద్రం, 50 పడకలతో ఏర్పాటు కాబోతోందని, వచ్చే సంవత్సరం నుంచి కోర్సులు ప్రారంభమయ్యేలా నర్సింగ్ కళాశాల కూడా ఏర్పాటు అవుతోందని చెప్పారు. రోగులను ఇతర ప్రాంతాలకు పంపించకుండా ప్రత్యేక వైద్య నిపుణులు సేవలు అందించడానికి వీలుగా సిరిసిల్లలో మెడికల్ పీజీ, డిప్లమా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. డయాగ్నోస్టిక్ కేంద్రం, తెలంగాణ ఔషధ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. కార్యక్రమంలో టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, కలెక్టర్ కృష్ణ భాస్కర్, డీఆర్వో శ్యాంప్రసాద్‌లాల్, సెస్ చైర్మన్ దోర్నాల లక్ష్మారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సామల పావని, ఏఎంసీ చైర్మన్ జిందం చక్రపాణి, గ్రంథాలయ చైర్మన్ అకునూరి శంకరయ్య, జిల్లా వైద్యాధికారి డా రమేష్, మహిళా సంక్షేమ ఆర్గనైజర్ గుగులోతు రేణ, మున్సిపల్ వైస్‌చైర్మన్ తవుటు కనకయ్య, జడ్పీటీసీలు ఆగయ్య, శరత్‌రావు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ దార్నం లక్ష్మీనారాయణ, సెస్ వైస్‌చైర్మన్ లగిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

మా అమ్మంటే ఇజ్జత్ పోయింది..

\- మంత్రి కేటీఆర్

మా అమ్మ ఈ మధ్య ఓ ఫంక్షన్ కోసం సిరిసిల్లకు వచ్చింది. చాలా రోజుల తర్వాత సిరిసిల్ల వెళ్లింది కదా అని మున్సిపల్ మంత్రిగా సిరిసిల్ల ఏట్లా ఉందని అమ్మను అడిగిన... 'రోడ్లు పెద్దగా అయినయి, పందులు గట్లనే ఉన్నాయని అంది'. ఇన్ని నిధులిచ్చినా ఆ మాటంటే ఇజ్జత్ పోయింది. మున్సిపల్‌లో పందులు తొలగించాలని ఆదేశించా. పందుల వల్ల పిల్లలకు అనేక ఇబ్బందులు వస్తాయి.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 7



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విందు వినోదాలు, వేడుకలకు ఖర్చులు అంచనాలు మించుతాయి. ఆరోగ్యం, ఆహార విషయాలపై శ్రద్ధ చూపించాలి. రిటైల్, హోటల్, వైద్య రంగాల వారికి వృత్తిపరంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతములతో ఉల్లాసంగా వేడుకల్లో పాల్గొంటారు. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. పెట్టుబడుల్లో నిదానం అవసరం. లాభిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.




మిథునరాశి: (మే21-జూన్21): ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. రియల్ ఎస్టేట్, రిటైల్, గృహనిర్మాణ రంగాలు పట్టుదలతో లక్ష్యాలు సాధిస్తారు. కుటుంబ సభ్యుల వైఖరి ఆవేదన కలిగిస్తుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సోదరీ సోదరులు, బంధుమిత్రులను కలుసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాల్లో కొంత అసౌకర్యానికి గురవుతారు. ఒక సమాచారం కలవరపెడుతుంది. ప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట23): ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పెట్టుబడుకు సంబంధించిన నిర్ణయాలు వాయిదా వేయండి. షాపింగ్‌లో వస్తువుల నాణ్యత గమనించండి.



కన్యారాశి: (ఆగస్ట24-సెప్టెంబర్23): బృందకార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. వ్యక్తిగత అవసరాల కోసం ఖర్చు చేస్తారు. కీలక నిర్ణయాలు వాయిదా వేయండి. మీ నిర్ణయాలను సమీక్షించుకుంటారు. మనశ్శాంతి లోపిస్తుంది.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పూజలు, వేడుకలు, సంస్మరణల్లో పాల్గొంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. పెట్టుబడుల్లో నిదానం అవసరం. ప్రయాణాల్లో చికాకులు తప్పకపోవచ్చు. సినీ రాజకీయ రంగాలవారికి ప్రోత్సాహకరం.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. బృందకార్యక్రమాల్లో అసౌకర్యానికి గురవుతారు. స్నేహితులు, ప్రియతముల కోసం ఖర్చులు అధికం.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ మర్యాదలకు భంగం కలిగే అవకాశంఉంది. కుటుంబ పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సమావేశాలు, బృందకార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. ప్రయాణాలు,చర్చలు సత్ఫలితాలను ఇవ్వకపోవచ్చు. ఒక సమాచారం ఆందోళన కలిగిస్తుంది. న్యాయ,బోధన, కన్సల్టెన్సీ రంగాల వారికి శుభప్రదం.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. మనసును ఏదో వెలితి వెంటాడుతుంది. పూజలు, వేడుకలు, సంస్మరణల్లో పాల్గొంటారు. క్రయవిక్రయాలలో నాణ్యత గమనించండి.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బంధుమిత్రులతో వేడుకలు, విందుల్లో పాల్గొంటారు. కొత్త పరిచయాలు లాభిస్తాయి. సాహస ప్రయత్నాలకు, పందాలకు అనుకూల సమయం కాదు. ఖర్చులు అంచనాలు మించుతాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ



దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మి - కొత్తపేట్ 11.00,2.00,6.15,9.15

శివపార్వతి - కూకట్‌పల్లి 11.15,2.15,6.15,9.15

వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS 1.00,3.30,8.15,10.45
PVR 11.35,2.20,7.35,10.20
PVR బంజారాహిల్స్ 1.50,7.45,11.00
PVR - పంజాగుట్ట 4.55,7.40,10.20
PVR 11.10,1.50,5.00,7.35,10.50
INOX 11.00,4.40,7.20,10.00
INOX - కాచిగూడ 10.20,5.25,9.50
BIG Cinemas AMEERPET ఎ/సి - 11.00,1.50,7.40

BIG Cinemas SHAMEERPET - శామీర్‌పేట్ 1.50,7.40
Cinépolis - కూకట్‌పల్లి 11.40,2.15,7.50
Cinépolis - 11.00,2.20,7.55,10.45
Cinépolis ఎ/సి - 11.10,2.00,7.35
Cine Planet - కొంపల్లి 10.50,4.00,7.40
ఎ/సి - 11.40,2.20,7.40
T ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,9.15
ASIAN ఉప్పల్ 11.00,4.50,7.50

ASIAN - కూకట్‌పల్లి 10.50,4.50
ASIAN - అత్తాపూర్ 4.40,10.40
ASIAN RADHIKA రాధిక - కాప్రా 1.50,7.40
MULTIPLEX BVK ఎ/సి - 11.15,4.45,10.15
ASIAN శ్రీదేవి - హన్మకొండ
GEETHA ASIAN ఎ/సి - నిజామాబాద్
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.15,2.30,9.30
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 1.50,4.30,7.10
సినీటౌన్ - మియాపూర్ 11.30,6.30,9.30
గంగ ఎ/సి - గడ్డిఅన్నారం 2.15,9.15
షెహన్ షా - హెచ్ఎంటి చింతల్ 11.30AM
స్వప్న - అబిడ్స్ 11.30,2.30,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

అంబ - మెహిదీపట్నం 11.15,2.15,6.15,9.15
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
సాయిపూజ - సూరారం 11.00,2.00,6.00,9.00

శుక్రవారం నుండి:

SVR శివశక్తి 70 ఎంఎం ఎ/సి - కాప్రా
సెలక్ట్ 70 ఎంఎం ఎ/సి - మచ్చబొల్లారం

జెమిని కాంప్లెక్స్ - వరంగల్	సాయికృష్ణ - కరీంనగర్	శ్రీదేవి ఎ/సి - నిజామాబాద్	దుర్గా కళామందిర్ - జగిత్యాల
సుందర్ మ్యాక్స్ - ఖమ్మం	శ్రీనివాస - మహబూబ్‌నగర్	కృష్ణప్రియ ఎ/సి - కోదాడ	విశ్వరూప ఎ/సి - కొత్తగూడెం
రేపటి నుండి:	శుక్రవారం నుండి:	రంగా 70 ఎ/సి - వనపర్తి	కేజేఆర్ - భువనగిరి
సీతారామా - మణుగూరు	వెంకటేశ్వర - నల్గొండ	భవాని ఎ/సి - పరిగి	బాలాజీ - సిద్దిపేట

తెలుగు ప్రేక్షకుల్ని ఫిదా చేస్తున్న BLOCKBUSTER



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PRASADS 11.30,5.00,8.15
PVR - మాదాపూర్ 1.00,7.25
PVR - బంజారాహిల్స్ 4.00PM
PVR - పంజాగుట్ట 11.00AM, 7.15PM
PVR - కూకట్‌పల్లి 11.00,7.45,10.30
BIG Cinemas AMEERPET ఎ/సి - అమీర్‌పేట్ 7.30PM
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 4.50PM
Cinépolis - మల్కాజ్‌గిరి 4.40PM
Cinépolis ATTAPUR - అత్తాపూర్ 7.35PM
TIVOLI 11.00,10.00PM
Cine Planet - కొంపల్లి 1.50,7.40PM
మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 4.40PM
ASIAN - ఉప్పల్ 1.45,7.45

T ఇసిఐఎల్ - 2.15,9.15
INOX - బంజారాహిల్స్ 2.25,7.25
INOX ఎంపి - కాచిగూడ 4.20PM
ASIAN - కూకట్‌పల్లి 7.30PM
ASIAN - అత్తాపూర్ 1.30PM
ASIAN RADHIKA - కాప్రా 1.40,7.30
ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
MULTIPLEX BVK - ఎల్‌బినగర్ 2.00,7.30
Cinetown - మియాపూర్ 2.30PM
ASIAN - హన్మకొండ - 4.50PM
GEETHA ASIAN నిజామాబాద్ - 4.40PM
ఎస్2 సినిమాస్ - 2.05,7.35

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30,6.15
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
మహేశ్వరి- మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ - కరీంనగర్ | SVC దేవి - జనగాం | SVC రామకృష్ణ - షాద్‌నగర్

వరంగల్
రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్

ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామా - మణుగూరు

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల

నిజామాబాద్
విజయ ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
పరమేశ్వరి - కొత్తకోట

నల్గొండ
తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్

మెదక్
సీతారామ ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
మోహన్ -జహీరాబాద్

రంగారెడ్డి
లక్ష్మీ ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి

సూక్తి

మనకోసం చేసే పని
మనతోనే
అంతరించిపోతుంది.
పరుల కోసం చేసేది
శాశ్వతంగా నిలుస్తుంది.

జంబ్లింగ్ వర్డ్స్

1. LMIK ▸ ....
2. DYUT ▸ ....
3. ALTS ▸ ....
4 RCKO ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

ఔనా!

2007లో ఓ గూఢచర్యం
కేసులో 14 ఉడతలను
ఇరాన్ పోలీసులు
అరెస్టు చేశారు.



పదాలు కనుక్కోండి

F	I	E	L	K	C	U	S	Y	E	N	O	H
N	P	B	C	A	G	Z	Q	T	T	P	F	Y
G	B	N	L	R	Z	I	Q	D	A	I	S	Y
P	O	I	F	G	O	Y	T	E	L	O	I	V
R	L	G	D	I	H	C	R	O	L	J	B	Q
H	E	A	E	L	Q	B	U	G	X	I	B	X
H	Y	W	V	R	O	V	Q	S	Q	Y	L	I
Q	S	F	O	E	A	G	M	P	F	S	Y	Y
U	L	U	S	L	N	N	I	R	Q	N	X	A
M	R	Q	W	X	F	D	I	R	O	A	C	S
L	T	U	L	I	P	N	E	U	A	P	E	T
C	K	V	C	E	X	S	U	R	M	M	X	E
D	A	F	F	O	D	I	L	S	D	M	S	R

ASTER, CROCUS, DAFFODIL, DAISY, GERANIUM
HONEYSUCKLE, LAVENDER, LILAC, LILY, MARIGOLD
ORCHID, PANSY, SUNFLOWER, TULIP, VIOLET

దారి కనుక్కోండి



మీకు తెలుసా?



మీరు చంద్రుడి
పైకి వెళితే..
మీరు మీ
బరువులో 16.5
శాతమే
ఉంటారు.

పాండాలకు ఓ ఆసుపత్రి



నలుపు, తెలుపు రంగుల్లో ముద్దుగా కనిపించే పాండాలంటే.. చాలామందికి ఇష్టం. పాండాలను అంతరించిపోతున్న జాతులలో ఒకటిగా గుర్తించారు. వీటిని పరిరక్షించడానికి పర్యావరణవేత్తలతో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు ఎన్నో చర్యలు తీసుకుంటున్నాయి. అందులో భాగంగానే 'చైనా కన్జర్వేషన్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఫర్ ది గెయింట్ పాండా (సీసీఆర్‌సీజీపీ) పనిచేస్తుంది. రోజు రోజుకీ తగ్గిపోతున్న పాండాల సంఖ్యను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో చైనా ప్రభుత్వం 'డుజియాంగ్యాన్' నగరంలో పాండాల కోసమే ప్రత్యేకంగా ఓ ఆసుపత్రిని 2012లో ప్రారంభించింది. ఇది ప్రపంచంలోనే తొలి పాండా ఆసుపత్రి.

జలుబు చేసినా.. జ్వరం వచ్చినా.. డాక్టరు దగ్గరకు వెళుతుంటాం. మరి పాండాలకు జబ్బు చేస్తే? అనారోగ్యంతో అవి బాధపడుతుంటే? అందుకే వాటికోసం ప్రత్యేకంగా ఓ ఆసుపత్రి ఉంది. అందులో పాండాలను ఎంతో బాధ్యతగా చూసుకుంటారు. ప్రతి రోజూ హెల్త్ చెకప్‌లు చేస్తారు.. మంచి భోజనాన్ని అందిస్తారు. ఇది పాండాల పునరావాస కేంద్రం కూడా. అంతేకాదు ఇక్కడ పాండాలపై పరిశోధనలు చేస్తారు.

పాండాలపై పరిశోధన చేసిన తొమ్మిదిమంది వైద్యులు ఈ హాస్పిటల్‌లో పని చేస్తున్నారు. ఈ వైద్య బృందం పాండాలకి ఎలాంటి వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటుంది. పాండాలు వ్యాధుల బారినా పడితే తక్షణమే వాటికి వైద్యం చేస్తారు. పాండాల సంతతిని అభివృద్ధి చెందేలా ఆసుపత్రి వైద్యులు కృషి చేస్తారు. అత్యున్నత సాంకేతిక వ్యవస్థ ఈ ఆసుపత్రిలో ఉంది. ఇది కేవలం పాండాల ఆరోగ్యాన్ని పరిరక్షించే ఆసుపత్రి మాత్రమే కాదు ఇది పాండాల ఉనికిని కాపాడే సంస్థగా కూడా పనిచేస్తుంది. ఈ ఆసుపత్రిలో మొత్తం 33 పాండాలు ఉన్నాయి. 'పాన్ పాన్' అనే పాండా అన్నింటికన్నా వయసులో పెద్దది. దాని వయసు 33 సంవత్సరాలు. పాండాల కోసం ఈ ఆసుపత్రి చేసిన కృషి వల్లే పాండాల సంఖ్య 17 శాతానికి పెరిగింది.

- పాండాల కోసం క్యారెట్లు, పాలు, కార్న్ బ్రెడ్ వంటి ఆహారపదార్థాల్ని అందిస్తారు.
- మనుషులతో ఎలా ప్రవర్తించాలో పాండాలకు చక్కగా నేర్పుతారు.
- అడవుల్లో ఒంటరిగా సంచరించే పాండాలను, ప్రకృతి వైపరీత్యాల వల్ల కష్టాల్లో పడిన పాండాలను ఆసుపత్రికి తీసుకువచ్చి వాటిని సంరక్షిస్తారు.
- పాండాలకి ఇష్టమైన ఆహారం వెదురు చెట్లని తెలుసు కదా. పాండాల ఆహారం కోసమే ఆసుపత్రి యజమాన్యం వేల వెదురు చెట్లను పెంచుతుంది. పాండాలు హాయిగా అందులో విహరిస్తాయి. చక్కగా ఆడుకుంటాయి.



మీకు తెలుసా

- పాండా బరువు 100 నుంచి 120 కేజీల మధ్యలో ఉంటుంది.
- వీటి సగటు వయస్సు 20 సంవత్సరాలు.
- ఇప్పటి వరకూ 'బసి' అనే పాండా గరిష్ఠంగా 37 సంవత్సరాలు జీవించింది.
- పాండాలు తమ పిల్లలకి పాలిచ్చి పెంచుతాయి.
- ప్రపంచ వ్యాప్తంగా 1,864 పాండాలు మాత్రమే ఉన్నాయి.

టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.

చెప్పగలరా?

మందులో ఉన్నా
కానీ మందులో లేను
దాతలో ఉన్నా
కానీ పీతలో లేను
రంగులో ఉన్నా
కానీ చెంగులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జంతర్‌మంతర్

1. వ్యభవిత్తు ▸ ....
2. మాణంరాయ ▸ ....
3. వృఅభిద్ధి ▸ ....
4. సంవరత్స ▸ ....


నవ్వుల్ నవ్వుల్

టీచర్ : కోడి మాంసాహారా? శాకాహారా?
బిట్టు : మాంసాహారికి ఆహారం టీచర్!
టీచర్ : !!!!!!!!

జవాబులు

చెప్పగలరా? : మందారం
జంతర్‌మంతర్ :
1. భవిష్యత్తు
2. రామాయణం
3. అభివృద్ధి
4. సంవత్సరం
జంబ్లింగ్ వర్డ్స్ :
1. MILK
2. DUTY
3. SALT
4 ROCK

బొమ్మ గీయండి



రంగులు వేయండి



రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

PRASADS 9.15,10.00,10.40,1.00,4.00,7.00,10.30
తమిళ్: 10.45,1.15,7.15, బిగ్ స్క్రీన్: 9.15PM
PVR మాదాపూర్ 10.20,11.35,1.30,4.40,7.50,11.00
PVR బంజారాహిల్స్ 10.15,1.00,7.25,11.00
PVR పంజాగుట్ట 10.00,1.10,4.20,7.30,10.30
PVR 10.00,11.05,1.10,1.40,4.20,5.10,7.30,10.40, తమిళ్: 4.00PM
INOX బంజారాహిల్స్ 10.00,11.15,12.45,4.10,6.50,10.10
INOX 10.20,12.40,3.40,4.45,6.40,10.20
Cinemas అమీర్‌పేట్ 10.40,1.40,4.20,7.50,10.40
Cinemas ఎ/సి - శామీర్‌పేట్ 10.40,4.40,10.40

Cinépolis 10.20,4.30,10.40, తమిళ్: 1.25,7.35
Cinépolis 10.00,1.05,4.10,7.15,10.20, తమిళ్: 2.00,5.25
Cinépolis 10.00,1.05,4.10,7.15,10.20, తమిళ్: 2.00,8.00
TIVOLI సికింద్రాబాద్ 10.40,1.30,4.25,7.25
Cine Planet - కొంపల్లి 10.30,1.20,7.40,10.20
దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,5.00,8.00,10.20
ఎ/సి -ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN - ఉప్పల్ 10.45,1.40,4.35,7.30,10.25
లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్
ASIAN - కూకట్‌పల్లి 10.40,4.35,7.35,10.20

ASIAN - అత్తాపూర్ 10.30,1.25,4.35,7.00,10.30
ASIAN RADHIKA రాధికా - కాప్రా 10.50,4.30,10.30
ASIAN గంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15
Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00,2.15
ASIAN ఎ/సి - చింతల్ 11.30,6.30,9.30
ASIAN - హన్మకొండ 10.40,1.40,4.10,7.05
GEETHA ASIAN - నిజామాబాద్ 10.40,1.35,4.35,10.30
ప్రతిమ ఎ/సి - కరీంనగర్
- వరంగల్ 11.30,3.00,6.30,9.30

MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 10.45AM, 7.30PM
మహాలక్ష్మి ఎ/సి - కొత్తపేట 11.15,2.15
సప్న ఎ/సి - అబిడ్స్ 11.15,2.15,6.00,9.00
గెలాక్సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
శ్రీనివాస - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00
కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
శారదా - కాప్రా 11.00,2.00,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

ఒక్క రోజు మాత్రమే:

సత్యం - అమీర్‌పేట్ 11.45,2.45,6.45,9.45
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
విమల్ - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీరామా - బహుదూర్‌పుర 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

కిషోర్ ఎ/సి - సూర్యాపేట్	మనోజ్ ఎ/సి - దేవరకొండ	కేజేఆర్ ఎ/సి - భువనగిరి	సాయికృష్ణ ఎ/సి - పరిగి
కిన్నెరసాని ఎ/సి - ఖమ్మం	సాయికృష్ణ ఎ/సి - కోదాడ	రాఘవేంద్ర ఎ/సి - జడ్చర్ల	వెంకటేశ్వర - తిరుమలగిరి
వెంకటేశ్వర - నల్గొండ	శాంతి ఎ/సి - కామారెడ్డి	శాంతి ఎ/సి - మర్రిపెడ	రఘు పిక్చర్ ప్యాలెస్ - చర్ల

ఈ నెల 25న బ్రహ్మాండమైన విడుదల



వెంకటరమణ మెగాప్లెక్స్ ఎ/సి కాచిగూడ

INDRA రామకృష్ణ 70ఎంఎం ఎ/సి - అబిడ్స్

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ
Cinemas బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్
Cinemas లియోనియో - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి

మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN షా షహెన్‌షా ఎ/సి చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
INDRA స్వప్నమాల్ ఎ/సి - బీదర్

షమా ఎ/సి - జహనుమా	యాదగిరి - సంతోష్‌నగర్
ప్రియా 70 ఎ/సి - మల్లేపల్లి	సెన్సేషన్ ఇన్సోమ్నియా - ఖైరతాబాద్
శ్రీసాయిరాజా - ముషీరాబాద్	మరియు మీ అభిమాన థియేటర్లలో

నేడే చూడండి



తెలుగు వెర్షన్

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00

శ్రీక్రిష్ణ - మహబూబ్‌నగర్ | తిరుమల - కరీంనగర్ | ఆదిత్య 70 ఎంఎం - ఖమ్మం

ఇంగ్లీష్ వెర్షన్

తారకరామ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

ప్రసాద్ మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్ 12.00,2.30,5.00,10.45
పివిఆర్ ఫోరంమాల్ - కూకట్‌పల్లి 11.00,1.35,2.55,4.50,7.45,10.40
పివిఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.10,1.40,5.00,10.20
పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.30,2.25,7.40,10.30
పివిఆర్ ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 1.35 & 8.00PM
ఐనాక్స్ జివికె మాల్ - బంజారాహిల్స్ 10.35,2.10,5.30,7.45,11.00
ఐనాక్స్ ఎంపి మాల్ - కాచిగూడ 10.20,3.05,8.00,10.20

సినీపోలీస్ మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.30,2.10,4.55,7.40,10.20
సినీపోలీస్ మంత్రమాల్ - అంత్తాపూర్ 11.40,2.00,4.55,7.25,9.45
సినీపోలీస్ సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి 12.00,2.20,4.55,7.50,9.50
బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట 11.30,5.00,10.50PM
బిగ్‌సినిమాస్ లియోనియో - శామీర్‌పేట్ 12.00,5.20,10.40PM
మీరజ్ శాలినీశివాని - దిల్‌సుఖ్‌నగర్ 5.10,7.50,10.30PM
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 11.00AM & 10.25PM

సినీటౌన్ ఎ/సి - మియాపూర్ 11.30AM & 6.30PM
టివోలీ సినిమాస్ - సికింద్రాబాద్ 11.00AM & 4.30PM
ఏషియన్ ఎంక్యూబ్ - అత్తాపూర్ 11.00AM & 7.45PM
ఏషియన్ సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 1.50 & 10.40PM
ఏషియన్ లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట 2.30 & 9.20PM
ఏషియన్ శ్రీదేవి మాల్ - హన్మకొండ
ఏషియన్ గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ - వరంగల్

హిందీ వెర్షన్:

సంతోష్ 70 ఎంఎం - అబిడ్స్ 11.30,2.30,6.15,9.15
శ్రీరామా ఎ/సి - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00

ఇంద్ర స్వప్న మాల్ - బీదర్ | ముక్తా ఎ2 సినిమాస్ - గుల్బర్గా | శెట్టి మల్టీప్లెక్స్ - గుల్బర్గా | మీరజ్ సినిమా - గుల్బర్గా

A WARNER BROS. PICTURES RELEASE

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్ : ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు

ఇండేన్, హెచ్‌పీ : ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు. తిరిగి 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు

ఏజన్సీ పేరు	ఫోన్ నంబర్లు	ఆన్‌లైన్ బుకింగ్ నెంబర్లు
గంగా(హెచ్‌పీ)	2228274	9666023456
భార్గవి (హెచ్‌పీ)	2240751	9666023456
ప్రశాంత్(ఇండేన్)	2240764	9848824365
నిర్మల(భారత్)	2229144	9440156789
ఓం శ్రీ సాయిరాం(భారత్)	2225222	9440156789

వసుంధర(భారత్)
ఫోన్ : 2259599
బు.నె : 9440156781
ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకునేందుకు అన్ని ఏజెన్సీలలో 24 గంటల సౌకర్యం

-కరీంనగర్, క్రైం

పంట సాగుపై రైతులకు అవగాహన


పత్తి పంటను పరిశీలిస్తున్న అధికారులు

కరీంనగర్ రూరల్: వయ్యారి భామ సమస్యాత్మక కలుపు మొక్కల అవగాహన వారోత్సవాల సందర్భంగా మండలంలోని చేగుర్తి గ్రామంలో రైతులకు మంగళవార అవగాహన సదస్సు నిర్వహించారు. ఏరువాక కేంద్ర శాస్త్రవేత్త డాక్టర్ అరుణశ్రీ అవగాహన కల్పించారు. వ్యయారిభామ హానికరమైన మొక్క అని దాన్ని జంతువులు, మనుషులు తినడం వల్ల అనారోగ్యం వస్తుందని తెలిపారు. పంటలలో 40 శాతం పశుగ్రాసం, పంటలో 90 శాతం దిగుబడిని ఈ వయ్యరిభామ కలుపు తగ్గిస్తుందని వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భాగ్యలక్ష్మి ఆనందరావు, పీడీ ఆత్మ తేజోవతి, డీపీడీ ప్రియదర్శిని, మండల వ్యవసాయ అధికారిణి ప్రణీత, బాలయ్య, సత్యనారాయణ, ఉపసర్పంచ్ అరుణ; వీఆర్‌ఓ జాకబ్, మల్లేశం, సంపత్ పాల్గొన్నారు.

● ఇరుకుల్లలో పత్తి పంటలలో గులాబి రంగు పురుగు నివారణకు ఏర్పాటు చేసిన లింగకర్షక బుట్టలను వ్యవసాయ అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, రైతులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

10 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత


పట్టుబడిన రేషన్ బియ్యం

కరీంనగర్ రూరల్: మండలంలోని ఎలబోతారం గ్రామం నుంచి అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని మంగళవారం అధికారులు పట్టుకున్నారు. కొత్తపల్లి మండలంలోని రేకుర్తి గ్రామానికి చెందిన వ్యక్తి ఎలబోతారం రేషన్ డీలర్ బి కమల నుంచి 10 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని క్వింటాలుకు 1000 రపాయల చొప్పున కొనుగోలు చేసి ఆటోలో తరలిస్తున్నారని సమాచారంతో అధికారులు దాడి చేశారు. 18 సంచుల బియ్యాన్ని, ఆటోను పట్టుకున్నారు. అక్రమ రవాణ చేస్తున్న వారితో పాటు డీలర్ల పై కేసు నమోదు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ దాడులో డీటీసీఎస్ హజీహస్సేన్, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ అన్వర్, ఆర్ఐ నర్సయ్య, వీఆర్‌ఓ కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

జాగృతి ఆధ్వర్యంలో బతుకమ్మ పాటల పోటీలు

కొత్తపల్లి: మండలంలోని మల్యాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో విద్యార్థినిలకు బతుకమ్మ పాటల పోటీలను నిర్వహించరు. జిల్లాకో కన్వీనర్ అంకం శివరాణి బతుకమ్మ ప్రాముఖ్యతను తెలిపారు. మండల విద్యాధికారి కల్లెం చొక్కారెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ కాసారపు శ్రీనివాస్, ఎంపీటీసీ ఈశ్వర్‌గౌడ్, సిటి కన్వీనర్ పిన్నింటి సంగీతా, కలకుంట జలజ, ఎనుగంటి స్వాతి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

విద్యార్థులకు రుబెల్లా టీకాలు


విద్యార్థులకు టీకాలు ఇస్తున్న వైద్య సిబ్బంది

కరీంనగర్ రూరల్: మండలంలోని మొగ్దుంపూర్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మంగళవారం 15 సంవత్సరాల లోపు గల విద్యార్థులకు తట్టు, రుబెల్లా టీకాలను వైద్యులు వేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి లక్ష్మీశ్రీనివాస్‌గౌడ్ హాజరై మాట్లాడుతూ ముందస్తుగా విద్యార్థులకు తట్టు, రుబెల్లా టీకాలు వేయడంవల్ల పిల్లలకు రుబెల్లా వ్యాధులను నిర్మూలించవచ్చని తెలిపారు కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పద్మావతి, విన్నమరియ, అంగన్‌వాడీ టీచర్స్ రమాదేవి, ఆశవర్కర్లు వైద్య సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎస్‌జిఎఫ్ బ్యాడ్మింటన్ పోటీలలో అల్ఫోర్స్ విద్యార్థుల ప్రతిభ

కొత్తపల్లి: ఇటీవల నగరంలోని ప్రభుత్వ సైన్స్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీలలో వావిలాల పల్లిలోని అల్ఫోర్స్ ఈటెక్నో ఏసీ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. బి శ్రీఅన్షు ప్రథమ స్థానం, కొత్తపల్లి గ్రామంలోని అల్ఫోర్స్ ఈటెక్నో ఏసీ కళాశాలకు చెందిన బి అద్భుతి, శ్రీవైష్ణవ్, ద్వితీయ సంవత్సరం, నాల్గో స్థానంలో, సిహెచ్ లయ, ద్వితీయ సంవత్సరం ఐదో స్థానంలో నిలిచిందని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి నరేందర్‌రెడ్డి తెలిపారు. వారిని అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలను పూజించాలని విద్యార్థుల ర్యాలీ


ర్యాలీ నిర్వహిస్తున్న ప్యారడైజ్ విద్యార్థులు

కొత్తపల్లి: మండలంలోని రేకుర్తి గ్రామంలోని ప్యారడైజ్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు మట్టి గణపతిలనే పూజించాలని కోరుతూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పాతిమారెడ్డి, ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, పిఓ, పిఇటి జగన్, సతీబీర్ సింగ్, నదీమ్ పాల్గొన్నారు.

రాష్ట్ర త్రోబాల్ జట్టుకు నగునూర్ విద్యార్థి ఎంపిక


విద్యార్థినిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

కరీంనగర్ రూరల్: 24 నుంచి కర్ణాటక రాష్ట్రంలో నిర్వహించే త్రోబాల్ చాంపియన్‌షిప్ జూనియర్ విభాగం జాతీయస్థాయి పోటీలకు కరీంనగర్‌రూరల్ మండలంలోని నగునూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన సాయిల్లసాగర్ ఎంపిక కాగా మంగళవారం పాఠశాల ఆవరణలో విద్యార్థిని అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ సుమలత, ఎంపీటీసీ భద్రయ్య,చంద్రయ్య,ఉపసర్పంచ్ వినయ్‌సాగర్, ప్రధానోపాధ్యాయులు ఆచార్య ప్రద్యుమ్న, పీటీ కృష్ణ, ఎస్ఎంసీ చైర్మన్ కిషన్, జిల్లా త్రోబాల్‌అసోసియేషన్ కార్యకర్తలు శ్రీనివాసరావు, సెక్రటరీ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

రాజాబహద్దూర్ వెంకటరామారెడ్డి జయంతి వేడుకలు

కొత్తపల్లి: మండలంలోని సీతరాంపూర్ గ్రామంలో ఆర్‌బివిఆర్‌ఆర్ విజ్ఞాన పరిషత్ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాజాబహద్దూర్ వెంకటరామారెడ్డి 149వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ వైద్యుడు డాక్టర్ భూంరెడ్డి ఆయన విగ్రహానికి పూల మాల వేశారు. ఉపాధ్యక్షుడు దామెర మహేందర్‌రెడ్డి మాట్లాడారు. పేద విద్యార్థులకు నగదు పురస్కారం అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకట్ రెడ్డి, ముద్దసాని లక్ష్మారెడ్డి, గంగారెడ్డి, వెంకటరమణారెడ్డి, రవీందర్‌రెడ్డి, ప్రిన్సిపల్ నల్ల సుదర్శన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఐసీ డైమండ్ జూబ్లీ వేడుకలు

టవర్‌సర్కిల్: నగరంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో మంగళవారం ఎల్ఐసీ డైమండ్ జూబ్లి సంవత్సరపు వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీనియర్ డివిజనల్ మేనేజర్ వై వెంకటేశ్వర్లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్య క్రమానికి ప్రధాన ఆకర్షణగా నిలువగా జబర్దస్త్ ఫేం బుల్లెట్ భాస్కర్, మహేశ్‌లు ఆహుతులను అలరించారు. కార్యక్రమంలో ఎల్ఐసీ అధికారులు, ఏజంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.



శివ : జయ జానకి నాయక
వెంకటేశ్వర : నేనే రాజు నేనే మంత్రి
రాజాడీలక్స్ :ప్రతిక్షణం
సాయికృష్ణ : ఆనందోబ్రహ్మ
తీరందాజ్ : ఫిదా
శ్రీ తిరుమల : నేనే రాజు నేనే మంత్రి
మమత : లై

ప్రతిమ మల్టీప్లెక్స్


స్క్రీన్-1: నేనే రాజు నేనే మంత్రి (తె): 11ఉ, 7.35రా,ఫిదా (తె): 1.55మ, 4.45సా, ఆనందోబ్రహ్మ (తె): 10.30రా

స్క్రీన్-2: జయ జానకి నాయక (తె): 11.15ఉ, 5సా, లై (తె): 2.10మ, 10.20రా, ఆనందోబ్రహ్మ (తె): 7.50రా,

అత్యవసరం

ఎమర్జెన్సీ	108
సివిల్ ఆసుపత్రి	2243580
ప్రతిమ అంబులెన్స్	2235465
అంతిమ సంస్కార్ అంబులెన్స్	2241208
బ్లడ్ బ్యాంకులు..	
సివిల్ ఆసుపత్రి	2240337
ప్రతిమ మెడికల్ కాలేజి	2216500/2216555
చల్మెడ మెడికల్ కాలేజి	2285565/2285130
సంజీవిని బ్లడ్ బ్యాంక్	2232343
లైఫ్ లైన్ బ్లడ్ బ్యాంక్	2265843
రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్	08786451199
	2233077

బ్రాయిలర్ ధరలు



	వెన్‌కాబ్	సుగుణ
ఫారం ధర	105.00	108.00
విత్‌స్కిన్	146.00	146.00
స్కిన్‌లెస్	170.00	176.00
బోన్‌లెస్	350.00	360.00

కోడిగుడ్ల ధరలు

రైతు ధర (100)340.00
రిటేల్ (100) 360.00

బులియన్



బంగారం
(24క్యారెట్లు): 30,300
(22క్యారెట్లు): 27,760
వెండి(కిలో) : 41,200



పేరు	కిలో ధర. రూ.
టమాటలు	50.00
బెండకాయలు	40.00
పచ్చి మిర్చి	40.00
బీరకాయలు	40.00
కాకరకాయలు	40.00
ఉల్లి(తెల్లది)	15.00
క్యాబేజీ	30.00
వంకాయలు	30.00
బీన్స్	50.00
దొండకాయలు	40.00
గోరుచిక్కుడు	60.00
కూరఅలసంద	30.00
చిక్కుడు కాయ	60.00
కాలిఫ్లవర్	60.00
క్యారెట్	80.00
సొరకాయ(ఒకటి)	20.00
ఆలుగడ్డ	20.00
గంగవాయిలికూర	20.00
చుక్కకూర	50.00
చామగడ్డ	40.00
పాలకూర	40.00
తోటకూర	30.00
కొత్తిమీర	160.00
కీరదోసకాయ	40.00
మటన్(పొట్టేలు)	500.00
శనగపప్పు	120.00
కంది పప్పు	100.00
పెసర పప్పు	80.00
మినప పప్పు	110.00
గోధుమ పిండి	32.00
గోధుమ రవ్వ	35.00
మైసూర్‌పప్పు	75.00
శనగ పిండి	130.00
చింతపండు	100.00
ఎల్లిగడ్డలు	160.00
అల్లం	60.00
చక్కెర	42.00

బియ్యం ధరలు (క్వింటాలుకు..)

రకాలు	పాతవి	కొత్తవి
బీపీటీ	4200	3800
హెచ్‌ఎంటీ	4400	3900
ఎర్రమల్లెలు	3000	2800
స్వర్ణమసూరి	3400	2500
జై శ్రీరాం	5000	4200



సోలార్ శ్మశాన వాటిక, స్నాన ఘట్టాల పరిశీలన

గంగాధర: మండలంలోని కురిక్యాల గ్రామంలో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన సోలార్ శ్మశాన వాటిక నిర్మాణం, స్నాన ఘట్టాల నిర్మాణాలను డీఆర్‌డీఏ, డ్వామా పీడీ వేంకటేశ్వర్‌రావు, ఈజీఎస్ ఏపీడీ మంజులదేవి పరిశీలించారు. ప్రభుత్వ పరంగా మంజూరైన 9,70,000లతో చేపట్టిన సోలార్ శ్మశాన వాటిక, స్నాన ఘట్టాల నిర్మాణాలను చేపట్టారు. అయితే పైలట్ ప్రాజెక్టుగా తీసుకుని చేపడుతున్న శ్మశాన వాటిక, స్నాన ఘట్టాల నిర్మాణాలను పీడీ పరిశీలించి పలు సూచనలు చేశారు. వారి వెంట సర్పంచ్ నేరెళ్ల భూమాగౌడ్, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

జోరుగా గణనాథుడి ప్రతిమల అమ్మకాలు

● వివిధ రూపాల్లో ఆకట్టుకుంటున్న వినాయక విగ్రహాలు

గంగాధర: గణనాథుడి ప్రతిమల అమ్మకాలు గంగాధర చౌరస్తాలో జోరందుకున్నాయి. చౌరస్తా కేంద్రంగా తయారు చేసిన వివిధ రూపాల్లోని వినాయకుడి ప్రతిమలను గ్రామాల్లో పెట్టడానికి గణేశ్ మండపాల నిర్వాహకులు గత నాలుగు రోజుల నుంచి కొనుగోలు చేస్తున్నారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 25వ తేదీన మండపాల్లో కొలువుదీరనున్న గణనాథుడి ప్రతిమలు ఎత్తు, రూపాన్ని బట్టి ధరలు నిర్ణయించి అమ్మకాలు చేస్తున్నారు. గంగాధర చౌరస్తా కూడలి కేంద్రంగా వినాయకుడి ప్రతిమలను పలు రూపాల్లో తయారు చేసి విక్రస్తుండగా, వివిధ ప్రాంతాల్లో తయారు చేసిన గణనాథుడి ప్రతిమలను ఇక్కడికి దిగుమతి చేసుకుని కొందరు వ్యాపారులు అమ్మకాలు చేపడుతున్నారు. గంగాధర, బోయినపల్లి, కొడిమ్యాల, పెగడపల్లి, రామడుగు మండలాల ప్రజలు వినాయకుడి ప్రతిమలు కొనుగోలు చేసి గ్రామాల్లోకి తీసుకెళ్తున్నారు. ఇళ్లలో పెట్టుకుని పూజించే చిన్న వినాయక ప్రతిమలను కూడా దుకాణదారులు అమ్ముతున్నారు. మట్టి ప్రతిమలను పెట్టుకుని పూజించడం వల్ల ఆర్థిక భారం తగ్గడంతోపాటు కాలుష్యాన్ని నియంత్రించవచ్చనే భావనలో ఉన్న కొందరు ఇళ్లలో పెట్టే ప్రతిమలను పలు సంస్థలు, వ్యక్తులు స్వల్ప ధరలకు విక్రయిస్తుండగా, కొన్ని చోట్ల ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ఈ యేడు గణనాథుడి ప్రతిమలను పెట్టడానికి 175 దరఖాస్తులు ఠాణాలో సమర్పించారని ఎస్సై స్వరూప్ రాజ్ వివరించారు. అయితే గత ఏడాది 130 వరకు వినాయక ప్రతిమలు పెట్టగా ఈ యేడు విగ్రహాల సంఖ్య భారీగా పెరుగనుంది.



అమ్మకానికి సిద్ధంగా ఉన్న గణనాథుడి ప్రతిమలు

గ్రామ పంచాయతీ విద్యుత్ బిల్లు చెల్లింపు



చెక్‌ను అందజేస్తున్న సర్పంచ్ శ్రీలక్ష్మి

చొప్పదండి: చొప్పదండి మేజర్ గ్రామ పంచాయతీ విద్యుత్ బిల్లు రూ.5 లక్షలను సర్పంచ్ శ్రీలక్ష్మి చెల్లించారు. మంగళవారం పంచాయతీ కార్యాలయంలో ఏఈకి సర్పంచ్ ఆరెల్లి శ్రీలక్ష్మి 5 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. వీధి దీపాలు, మంచినీటి బావి కనెక్షన్లు, పంచాయతీ కార్యాలయానికి సంబంధించిన బిల్లులను చెల్లించారు. గత మూడేళ్లుగా పంచాయతీ నుంచి 39 లక్షల రూపాయల బిల్లులను విద్యుత్ సంస్థకు చెల్లించినట్లు ఈ సందర్భంగా సర్పంచ్ తెలిపారు.

విద్యార్థులకు మీజిల్స్, రుబెల్లా టీకాలు

గంగాధర: మండలంలోని నారాయణపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం వైద్య సిబ్బంది మీజిల్స్, రుబెల్లా టీకాలను వేశారు. పాఠశాలలో 72 మంది విద్యార్థులకు టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల శాఖ అధ్యక్షుడు బావు మల్లేశం, హెచ్‌ఎం గోనె శ్రీనివాస్, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అల్లూరి సీతారామరాజు కరపత్రం విడుదల



కరపత్రాన్ని విడుదల చేస్తున్న ఉపాధ్యాయులు

చొప్పదండి: అల్లూరి సీతారామ రాజుపై ప్రభుత్వ ఉపాధ్యాయుడు వైరాగ్యం ప్రభాకర్ రూ పొందించిన కరపత్రాన్ని మండలంలోని భూ పాలపట్నం యూపీఎ స్‌లో మంగళవా రం విడుదల చేశారు. ఈ సందర్భంగా వైరాగ్యం ప్రభాకర్ మాట్లాడాఉతూ విప్లవజ్వాల అల్లూరి సీతారామరాజు ఆగస్టు 22న పోలీస్ స్టేషన్‌పై దాడి చేశాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సముద్రాల అంజయ్య, వైరాగ్యం ప్రభాకర్, మోహియొద్దీన్, పుష్పలత, కొండాల్ రెడ్డి, భార్గవాచార్యులు, త్రివేణి, విద్యార్థులు పాల్గొన్నారు.

పునరావాస కిరాణా షాపు ప్రారంభం

రామడుగు: మండలంలోని లక్ష్మీపూర్‌లో పునరావాసంలో భాగంగా కిరాణ దుకాణాన్ని ప్రారంభించారు. గ్రామంలో గుడుంబా విక్రయించే జనగం చంద్రయ్య అనే వ్యక్తిని ఆ వృత్తిని ఎక్సైజ్ పోలీసులు మాన్పించారు. ఆయన ఉపాధి కోసం రూ.2 లక్షలు ప్రభుత్వం మంజూరి చేయగా కిరాణా దుకాణాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. షాపును సీఐ తిరుమలత, సర్పంచ్ జంకె దీప్తిలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వీడీసీ చైర్మన్ జంకె రాంచంద్రారెడ్డి, కార్యదర్శి చిట్టి, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు..

'బ్యాంక్‌లను వినియోగించుకోవాలి'

రామడుగు: ఆర్థిక స్వావలంబన కోసం బ్యాంక్‌లను వినియోగించుకోవాలని సర్పంచ్ తడగొండ సత్యరాజ్‌వర్మ అన్నారు. మండలంలోని తిర్మలాపూర్‌లో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ బూర్గుపల్లి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మల్లయ్య, మేనేజర్ మనోహర్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు

తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధిగా సత్యం



పానుగంటి సత్యం

గంగాధర: మండల కేంద్రానికి చెందిన పానుగంటి సత్యంను తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధిగా నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రమేశ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా తన నియామకానికి కృషి చేసిన నాయకులు సత్యం కృతజ్ఞతలు తెలిపారు.

కాళేశ్వరం ప్రాజెక్టు నీటితో వరద కాలువ నింపాలి

● జిల్లా కలెక్టర్‌కు ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధుల వినతిపత్రం



కలెక్టర్‌కు వినతి పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే శోభ, గంగాధర మండల ప్రజాప్రతినిధులు

గంగాధర: రివర్స్ పంపింగ్ ద్వారా గంగాధర మం డలంలోని వరద కాలువను కాళేశ్వరం నీటితో నింపాలని మంగళవారం జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్‌కు ఎమ్మెల్యే శోభ ఆధ్వర్యంలో మండల ప్రజాప్రతినిధులు వినతి పత్రం సమర్పించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నీటిని వరద కాలువల ద్వారా ఎస్సారెస్పీలోకి మళ్లింపు చేయడానికి వీలుగా కరీంనగర్ పట్టణంలో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన ఈ ప్రాంత సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, టీఆర్‌ఎస్ నాయకులు వినతిపత్రం అందించారు. వరద కాలువల తవ్వకాల వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోయాయని, దీంతో వరద కాలువను ఆనుకొని ఉన్న భూములు బీడుగా మారి రైతులు ఆందోళన చెందుతున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. రివర్స్ నీటి మళ్లింపు చేసి వరద కాలువను ఆనుకొని ఉన్న భూముల రైతులను ఆదుకోవాలని వారు కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సర్పంచ్ నేరెళ్ల భూమాగౌడ్, చింతల మలేశం, టీఆర్‌ఎస్ నాయకులు, రైతులు ఉన్నారు.

ఎస్‌జీఎఫ్ క్రీడలు ప్రారంభం



పీడీ నర్సయ్యను సన్మానిస్తున్న సర్పంచ్

గంగాధర: మండల కేంద్రంలో మంగళవారం ఎస్‌జీఎఫ్ క్రీడలు ప్రారంభమయ్యాయి. అండర్-14, 17 బాల బాలికలకు ఖోఖో, వాలీబాల్, కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలు 23, 24 తేదీల్లో కూడా కొనసాగుతాయని పీడీ రాజగోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వైద రామానుజం, ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ నర్సయ్య, పీడీలు పాల్గొన్నారు.

పీడీ నర్సయ్యకు సన్మానం

ఎస్‌జీఎఫ్ క్రీడ సెక్రెటరీగా నియామకమ్మైన గంగాధర పీడీ నర్సయ్యను సర్పంచ్ వైద రామానుజం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

టీడీఎఫ్ పోస్టర్ల ఆవిష్కరణ

గంగాధర: మండల కేంద్రంలో మంగళవారం డీటీఎఫ్ పోస్టర్లను ఆ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. సెప్టెంబర్ 1 వ తేదీని పెన్షన్ విద్రోహదినంగా ప్రకటిస్తూ డీటీఎఫ్ ఆధ్వర్యంలో మండల కేంద్రాల్లో తలపెట్టిన ధర్నాలు, నిరసన కార్యక్రమాల రూపకల్పనపై పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ నాయకులు కిషన్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, కుమారస్వామి, శ్రీనివాస్, రాజేశ్వర్, మహేశ్, సురేందర్‌రావు పాల్గొన్నారు.

బీజేపీలో చేరికలు

చొప్పదండి: మండలంలోని భూపాలపట్నం గ్రామానికి చెందిన పలువురు యువకులు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు చేపూరి సత్యనారాయణ గౌడ్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు భాస్కర్ ఎంపిక



పెరుక భాస్కర్

గంగాధర: మండల కేంద్రానికి చెందిన పెరుక భాస్కర్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాడు. ఇటీవల బీజేవైఎం ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి ఖేల్ భారత్ కబడ్డీ పోటీల్లో ప్రతిభను చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా భాస్కర్‌ను బీజేవైఎం అధ్యక్షుడు పెంచాల చందు, నాయకులు వేముల అంజి, శ్రవణ్, తిరుపతి తదితరులు అభినందించారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలను నాటాలి

● ఎంపీపీ మార్కొండ కిష్టారెడ్డి

రామడుగు: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఎంపీపీ మార్కొండ కిష్టారెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని లక్ష్మీపూర్‌లో మంగళవారం కొబ్బరి మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మట్లాడుతూ మొక్కలను ప్రతి ఇంటి ఆవరణలో నాటుకొని పెంచాలని సూచించారు. గోపాల్‌రావుపేట, తిర్మలాపూర్, కిష్టాపూర్ తదితర గ్రామాల్లో కొబ్బరి మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పూడూరి మణెమ్మ, సర్పంచులు దాసరి సత్తమ్మ, జంకె దీప్తి రాంచంద్రారెడ్డి, తడగొండ సత్యరాజ్‌వర్మ, ఎంపీటీసీ పెంచాల మల్లయ్య, ఏపీవో చంద్రశేఖర్ నేరల్ల రాజు, రాజేందర్‌రెడ్డి, అరుణ్‌కుమార్ ,మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను పరిశీలించిన డీఆర్‌డీవో

రామడుగు మండలం వెలిచాలలో డీఆర్‌డీవో పర్యటించి పలు పనులను పరిశీలిచారు.. ఈ సందర్భంగా ఆయన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హరిత హారంలో నాటిన మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మొక్కలను సంరక్షించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం ఉపాధిహామీలో చేపడుతున్న మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలించి, మొక్కలను నాటారు. ఆయన వెంట డీఈవో రాజీవ్, ఏపీడీ మంజుల, ఏపీవో చంద్రశేఖర్, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఇఫ్‌కో ఆధ్వర్యంలో..

చొప్పదండి: ప్రముఖ ఎరువుల కంపెనీ ఇఫ్‌కో ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా చొప్పదండి సహకార సంఘం పరిధిలోని పెట్రోల్ పంపు, గోదాములో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఇఫ్‌కో ఏరియా మేనేజర్ రవీంద్రనాథ్, సంఘం చైర్మన్ పద్మాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ కర్రె సురేందర్, సీఈవో తిరుపతిరెడ్డి, డైరెక్టర్లు నందిరెడ్డి, మల్లయ్య, లచ్చయ్య, కృష్ణారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



గోపాల్‌రావుపేటలో మొక్కలను పంపిణీ చేస్తున్న నాయకులు



చొప్పదండిలో మొక్కలు నాటుతున్న ఇఫ్‌కో డైరెక్టర్

విజయవంతమైన 2వ వారం



శాంతి 70 ఎంఎం ఏ/సి - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎంఎం ఏ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ ఏ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 ఎంఎం ఏ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

ASIAN LAKSHMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30

ASIAN - కూకట్‌పల్లి 10.40,1.30,7.30,10.30

ASIAN అత్తాపూర్ 10.40,1.40,4.20,7.40,10.30

ASIAN RADHIKA కాప్రా 10.30,1.25,7.25,10.30

ASIAN SIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00,9.00

ASIAN - ఉప్పల్ 10.30,1.30,4.40,7.20,10.20

ASIAN SHAH SHAHENSHAH ఏ/సి - చింతల్ 11.15,6.15

PRASADS 10.45,2.30,5.00,7.30,10.30

PVR 10.20,1.30,4.40,7.50,11.00

PVR బంజారాహిల్స్ - 10.30,7.30,11.00

PVR ఏ/సి - 10.20,1.30,7.50,11.00

PVR 10.20,11.15,1.30,4.40,7.50,10.20,11.00

INOX 11.15,1.00,4.10,7.25,10.40

INOX 10.50,12.55,4.00,7.05,10.10

Cinemas AMEERPET 10.10,4.00,7.10,10.20

Cinemas SHAMEERPET ఏ/సి - 10.50,4.30,7.10,10.30

Cinépolis 11.10,1.50,4.30,7.15,10.25

Cinépolis 10.10,1.15,4.20,7.25,10.30

Cinépolis 10.40,1.40,4.20,7.40,10.30

TIVOLI ఏ/సి - 1.20,7.00,10.15

Cine Planet కోంపల్లి 10.30,1.30,4.30,7.30,10.20

11.30,2.30,8.00,11.00

ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00

MULTIPLEX 11.00,4.30,7.30,10.00

ASIAN - హన్మకొండ 10.40,1.40,4.40,7.30,10.25

GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.20,7.20,10.30

- వరంగల్ 12.45,3.55,7.05,10.15

SVC ప్రతిమ - కరీంనగర్ 11.00,7.35

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.15 PM

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

రాజ్యలక్ష్మి ఏ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

రంగ 70 ఏ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

శారద 70 ఏ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00

స్వప్న 70 ఎంఎం ఏ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00

అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

సెన్సేషన్ ఇస్నాపూర్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00

నర్తకి 70 ఏ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

ఆరాధన ఏ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00

BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00


విజేత 70 ఏ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00

సూపర్ ఏ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00

రుక్మిణి ఏ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

శ్రీప్రేమ ఏ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00



సంధ్య 70 ఎంఎం ఏ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 1.45,8.15

PVR మాదాపూర్ - 11.05,2.10,7.45

PVR బంజారాహిల్స్ - 10.25,4.25

PVR పంజాగుట్ట - 12.00,4.10

PVR 10.35,1.15,7.25,10.15

INOX బంజారాహిల్స్ - 4.25,10.25

INOX కాచిగూడ - 4.30,10.30

Cinemas AMEERPET అమీర్‌పేట్ - 10.20,5.00

Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 2.20,7.50

Cinépolis కూకట్‌పల్లి ఏ/సి - 1.55,7.30

Cinépolis మల్కాజ్‌గిరి - 11.10,5.00,10.55

Cinépolis అత్తాపూర్ ఏ/సి - 1.55,7.30

ASIAN కూకట్‌పల్లి - 1.40,7.40

ASIAN అత్తాపూర్ ఏ/సి - 1.40,7.20

ASIAN RADHIKA కాప్రా ఏ/సి - 4.40,10.40

ASIAN ఉప్పల్ - 10.50,4.30,10.30

Cine Planet కోంపల్లి - 1.25,4.15,10.15

- దిల్‌సుఖ్‌నగర్ 10.45,5.15

ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,6.15

MULTIPLEX ఏ/సి - 2.00,4.40,7.30

ASIAN హన్మకొండ - 1.40,7.40

GEETHA ASIAN నిజామాబాద్ - 1.30,10.20

SVC కరీంనగర్ - 6.15,9.15

వరంగల్ - 12.40,3.45,9.20

లక్ష్మీకళ ఏ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45

టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 2.00,4.50,7.40

సినీటౌన్ మల్టీప్లెక్స్ ఏ/సి - మియాపూర్ 2.15,9.45

గంగ మల్టీప్లెక్స్ ఏ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15PM

షెహన్ షా 70 ఏ/సి - హెచ్ఎంటి చింతల్ 2.30,9.30

రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15

శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీనివాస 70 ఏ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

స్వప్న 35 ఎంఎం ఏ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00

జగదాంబ ఏ/సి - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00

కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00

సెలక్ట్ ఏ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00

జ్యోతి ఏ/సి - ఐడిఏ బొల్లారం 11.00,2.00,6.00,9.00

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

విమల్ ఏ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00

శ్రీదేవి ఏ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీ కళామందిర్ ఏ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00

ముకుంద్ ఏ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?

మెంటల్ ఎబిలిటీ


Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

1. ఒక కోడ్ భాషలో PEACEను FEDIUగా రాశారు. అదే కోడ్‌లో FAITH ను ఎలా రాస్తారు?
ఎ) IVLEK బి) KLEVI
సి) EIKLK డి) ఏదీకాదు

2. ఒక కోడ్‌లో GENIUSను TVJOFHగా రాశారు. అదే కోడ్‌లో NATUREను ఎలా రాస్తారు?
ఎ) OBUSVF బి) FSVUBO
సి) UBOVFS డి) ఏదీకాదు

3. ఒక కోడ్‌లో GOODను 76గా రాశారు. అదే కోడ్‌లో HEARను ఎలా రాస్తారు?
ఎ) 67 బి) 58 సి) 49 డి) ఏదీకాదు

4. ఒక కోడ్‌లో STUDENTను FPWDRRRగా రాశారు. అదే కోడ్‌లో TEACHERను ఎలా రాస్తారు?
ఎ) XCUGISC బి) SCXCUGI
సి) IGUCSCX డి) ఏదీకాదు

(5 - 7) ఒక కోడ్ భాషలో
nic sac tic అంటే all are good
sac mic mec అంటే good luck people
tic mec rac అంటే all people nice
పై కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.

5. sac నకు సరైన కోడ్?
ఎ) good బి) luck సి) are డి) ఏదీకాదు

6. rac నకు సరైన కోడ్?
ఎ) luck బి) nice సి) all డి) people

7. mec నకు సరైన కోడ్?
ఎ) all బి)good సి)people డి) luck

8. 10, 5.5, 6.5, 15, 64, -------
ఎ) 520 బి) 256 సి) 128 డి) 156

9. 600, 120, 30, 10, 5, -------
ఎ) 6 బి) 8 సి) 4 డి) 5

10. 68, 14, 85, 13, 93, 12, 89, ----
ఎ) 15 బి) 16 సి) 17 డి) 18

11. 5, 6, 11, 17, 28, 45, -------
ఎ) 73 బి) 75 సి) 78 డి) 81

(12 - 14) భిన్నమైన దానిని తెలపండి?

12. ఎ) LOP బి) KPO సి) TGW డి) IRM

13. ఎ) 347 బి) 819 సి) 628 డి) 529


14. ఎ) రాగి బి) తగరం సి) తుత్తినాగం డి) జింక్

15. FAME : GOCH :: KING : --------
ఎ) IPKM బి) IKMP సి) PMKI డి) ఏదీకాదు

16. గడియారంలో సమయం గం7.30నిలు అయింది. నిమిషాల ముల్లు ఈశాన్యాన్ని చూపిస్తోంది అనుకొంటే గంటల ముల్లు ఏ దిక్కును సూచిస్తుంది?
ఎ) పడమర బి) దక్షిణం సి) ఉత్తరం డి) తూర్పు

17. విజయ్ కాలేజీకి వెళ్లాలనుకొన్నాడు. అతను తన ఇంటి నుంచి బయలుదేరాడు. అతని ఇల్లు తూర్పున ఉంది. ఆ రోడ్డు కూడలికి వచ్చిన తరవాత ఎడమవైపున ఆడిటోరియం ఉంది. అతని ఇంటికి ఎదురు రోడ్డులో బ్యాంక్ ఉంది. అయితే కాలేజ్ ఏ దిశలో ఉంది?
ఎ) దక్షిణం బి) ఉత్తరం సి) పడమర డి) తూర్పు

18. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?




ఎ) 260 బి) 220 సి) 280 డి) 240

19. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?

L_8	N_4	M_{80}
M_4	L_3	N_{25}
N_6	M_8	?

ఎ) L_{100} బి) N_{80} సి) M_{60} డి) L_{120}

20. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్య?



ఎ) 172 బి) 186 సి) 144 డి) 196

21. ఫొటోలో ఉన్న ఒక వ్యక్తిని చూపిస్తూ అజయ్ ఇలా చెబుతున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్తకు కుమార్తె కొడుకు'. అయితే ఫొటోలోని వ్యక్తి అజయ్‌కు ఏమవుతాడు?
ఎ) మేనమామ బి) మేల్లుడు
సి) అల్లుడు డి) సోదరుడు

22. ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అవినాష్ ఇలా చెబుతున్నారు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కుమారుడి సోదరి భర్త భార్యకు ఏకైక సోదరుడు.' అయితే ఫొటో లోని వ్యక్తికి అవినాష్ ఏమవుతాడు?
ఎ) అల్లుడు బి) సోదరుడు సి) తండ్రి డి) కుమారుడు

23. AA, BE, FI, OO, -------------
ఎ) EU బి) EV సి)FU డి) FV

24. AZ, CX, FT, JN, --------------
ఎ) DE బి) OF సి) FO డి)EP

25. TE, SF, QI, NN, ----------
ఎ) JU బి) KU సి) IV డి) TV

26. a - c - cbc - b - ca - cbab - a -
ఎ) babacac బి) baaabcc
సి) ababacc డి) ఏదీకాదు

27. aab - dab - cdabc - d - bc - d
ఎ) abcdc బి) bcdcd సి) cbcad డి) ఏదీకాదు

28. వికాస్ దక్షిణానికి 7మీ. నడిచిన తరవాత ఎడమ వైపునకు తిరిగి 9 మీటర్లు నడిచాడు. చివరకు మరల కుడివైపునకు తిరిగి 5మీ. నడిచాడు. అయితే ఇప్పుడు వికాస్ బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 15 మీ నైరుతి బి) 15 మీ వాయవ్యం
సి) 15 మీ ఆగ్నేయం డి) 15 మీ ఈశాన్యం

29. ఒక వరసలో అనిల్ కుడివైపునుంచి 24వ స్థానంలోను, ఎడమవైపునుంచి 17వ స్థానంలోను ఉన్నాడు. అదే వరసలో సునీల్ ఎడమవైపు నుంచి 26వ స్థానంలో ఉంటే కుడి వైపు నుంచి సునీల్ స్థానమెంత?
ఎ) 15 బి) 18 సి) 16 డి) 19

30. ఒక వరసలో నిశాంత్ కుడివైపునుంచి 18వ స్థానంలోను, ఎడమవైపు నుంచి 13వ స్థానం లోను ఉన్నాడు. అదే వరసలో నిరంజన్ తన కుడివైపునకు 5 స్థానాలు జరిగాడు ప్రస్తుతం అతను ఎడమవైపు నుంచి 22వ స్థానంలో ఉన్నట్లయితే కుడివైపు నుంచి నిరంజన్ మొదటి స్థానం ఎంత?
ఎ) 16 బి) 14 సి) 18 డి) ఏదీకాదు

31. ఇంటర్వ్యూని నిర్వహించడానికి మేనేజింగ్ డైరెక్టర్ గం. 10 కంటే 15 నిలు ముందుగా వచ్చారు. ఈ మేనేజింగ్ డైరెక్టర్, ఛైర్మన్ కంటే 30 నిలు ముందుగా వచ్చారు. ఛైర్మన్ ఇంటర్వ్యూ సమయం కంటే 45నిలు ముందు వచ్చారు. అయితే ఆయన ఏ సమయంలో ఇంటర్వ్యూ నిర్వహించదలచారు?
ఎ) గం. 11.00ని. బి) గం. 11.02ని.
సి) గం. 11.15 ని. డి) గం. 11.30ని.

32. అజయ్‌కు అతని తల్లిదండుల పెళ్లి రోజు నవంబరు 11, 15ల మధ్య అని గుర్తు. అతని సోదరి ఆర్తికి నవంబరు 13, 17ల మధ్య అని గుర్తు. అయితే వారి తల్లి దండ్రుల పెళ్లి రోజు ఎప్పుడు?
ఎ) నవంబరు 15 బి) నవంబరు 13
సి) నవంబరు 14 డి) ఏదీకాదు

33. (36 X 1/4) of 4 ÷ 6 x 2 - 8+6ను సూక్ష్మీకరించండి?
ఎ) 36 బి) 10 సి) 42 డి) ఏదీకాదు

34. P అంటే ÷, Q అంటే x, R అంటే -, S అంటే + అయితే 36P4Q5R8S4 విలువ ఎంత?
ఎ) 41 బి) 39 సి) 45 డి) ఏదీకాదు

35. కింది వానిలో సరైన దానిని తెలపండి
ఎ) $18 \div 3 \times 4 - 5 + 3 = 20$
బి) $25 \div 5 \times 3 - 6 + 4 = 15$
సి) $35 \div 7 \times 6 - 4 + 7 = 33$ డి) ఏదీకాదు

36. SHIPCYS పదంలోని అక్షరాల స్థానాలను మార్చగా ఒక పాఠ్యాంశం పేరు వస్తుంది. ఆ పేరులోని మొదటి అక్షరం ఏమిటి?
ఎ) H బి) P సి) I డి) ఏదీకాదు


37. కింది పదాలను నిఘంటువు ప్రకారం అమర్చిన తరవాత మధ్య ఏర్పడే పదాన్ని తెలపండి?
1. Mango 2. Music 3. Margin
4. Marble 5. Medium
ఎ) Music బి) Mango సి) Medium డి) Margin

38. ఈ రోజు నవంబరు 29 ఆదివారం. ఇది లీపు సంవత్సరమైతే మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?
ఎ) బుధవారం బి) గురువారం
సి) మంగళవారం డి) ఏదీకాదు

39. సెప్టెంబరు నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదే వారం వచ్చే తదుపరి నెల ఏది?
ఎ) నవంబరు బి) డిసెంబరు
సి) జనవరి డి) ఏదీకాదు

40. గడియారంలో సమయం గం.2.30 నిలు అయితే గంటల ముల్లు, నిముషాల ముల్లు మధ్య కోణమెంత?
ఎ) 100^0 బి) 90^0 సి) 105^0 డి) ఏదీకాదు

(41-45)



పై రేఖాచిత్రంలో దీర్ఘచతురస్రం భారతీయులను, వృత్తం సైనికులను, త్రిభుజం పురుషులను సూచిస్తుంది. పై రేఖాచిత్రం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

41. భారతీయులైన పురుషులను సూచించే అక్షరం?
ఎ) C బి) G సి) F డి) ఏదీకాదు

42. భారతీయ సైనికులను సూచించే అక్షరం?
ఎ) G బి) D సి) E డి) ఏదీకాదు

43. పురుషులైన భారతీయ సైనికులను సూచించే అక్షరం?
ఎ) C బి) F సి) D డి) ఏదీకాదు

44. భారతీయులను సూచించే అక్షరం?
ఎ) F బి) B సి) A డి) ఏదీకాదు

45. కేవలం సైనికులను సూచించే అక్షరం?
ఎ) B బి) D సి) E డి) ఏదీకాదు

46. అద్దంలో చూసినపుడు సమయం గం.4.20 నిలు. అయితే అసలు సమయం?
ఎ) గం.7.30ని బి) గం7.40ని
సి) గం.8.40ని డి) ఏదీకాదు

సమాధానాలు

1) ఎ	8) ఎ	15) ఎ	23) ఎ	31) ఎ	39) బి
2) బి	9) డి	16) డి	24) బి	32) సి	40) సి
3) ఎ	10) సి	17) బి	25) ఎ	33) బి	41) సి
4) సి	11) ఎ	18) బి	26) బి	34) ఎ	42) బి
5) ఎ	12) సి	19) ఎ	27) సి	35) సి	43) ఎ
6) బి	13) డి	20) సి	28) సి	36) బి	44) బి
7) సి	14) సి	21) బి	29) ఎ	37) డి	45) సి
		22) డి	30) బి	38) ఎ	46) బి

JOBS ఉద్యోగాలు

బిహెచ్ఇఎల్

భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్(బిహెచ్ఇఎల్)- టెక్నీషియన్ అప్రెంటిస్‌ల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 310
అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
క్యాంపస్: బిహెచ్ఇఎల్, ఇడిఎన్, బెంగళూరు
విభాగాలు: ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ మెకానికల్/ కంప్యూటర్ సైన్స్/ సివిల్/ మెకట్రానిక్ ఇంజనీరింగ్
అర్హత: 2015 జనవరి 1 నాటికి సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
వయసు: ఆగస్టు 1 నాటికి 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
ఇంటర్వ్యూలు ప్రారంభమయ్యాయి.
ఇంటర్వ్యూలు పూర్తయ్యే తేదీ: ఆగస్టు 31
వేదిక: Bharath Heavy Electricals Limited, Electronics Division, Mysuru Road, Bengaluru - 560026
వెబ్‌సైట్: www. bheledn.com
www.bheldn.com

ఐఐటి మద్రాస్

మద్రాస్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి)- జూనియర్ టెక్నీషియన్ కేడర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 32
పోస్టులు - ఖాళీలు: రిజిస్ట్రార్ 1, సిస్టమ్స్ ఇంజనీర్ 1, సెక్యూరిటీ ఆఫీసర్ 1, జూనియర్ ఇంజనీర్ 3, స్టాఫ్ నర్స్ 4, జూనియర్ టెక్నీషియన్ 12, జూనియర్ అసిస్టెంట్ 10
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో ఎంఇ/ ఎంటెక్(కంప్యూటర్ సైన్స్) + ఎనిమిదేళ్ల అనుభవం ఉండాలి లేదా 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ(కంప్యూటర్ సైన్స్) + పదేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 27 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: రిటెన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
దరఖాస్తు హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
చిరునామా: The Assistant Registrar, Recruitment Section, Admin. Building(First Floor), IIT Madras, Chennai - 600036
వెబ్‌సైట్: www.recruit.iitm.ac.in

డిఆర్‌డిఒ

డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డిఒ)- జూనియర్ రీసెర్చ్ ఫెలోల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 11
అర్హత: ఫస్ట్ క్లాస్ మార్కులతో పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీ ఇన్ సైకాలజీ ఉత్తీర్ణత + నెట్ అర్హత పొంది ఉండాలి.
వయసు: 28 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: మొదటి రెండేళ్లు నెలకు రూ.25,000 మూడో ఏడాది నెలకు రూ.28,000 ఇస్తారు. హెచ్ఆర్ఏ + మెడికల్ ఫెసిలిటీస్ తోపాటు కంటింజెన్సీ గ్రాంట్ కింద ఏడాదికి రూ.15000 ఇస్తారు.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తుతోపాటు రూ.10ల ఇండియన్ పోస్టల్ ఆర్డర్‌ను జతచేసి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
చిరునామా: Director DIPR, Lucknow Road, Timarpur, Delhi - 110054

గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?

ఆదేశిక సూత్రాలు

1. **ఆదేశిక సూత్రాలను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశం నుంచి స్వీకరించారు?**
ఎ) ఐర్లాండ్ బి) అమెరికా సి) బ్రిటన్ డి) రష్యా
2. **ఆదేశిక సూత్రాల ముఖ్య లక్ష్యం?**
ఎ) సామ్యవాద వ్యవస్థను ఏర్పాటు చేయడం
బి) సంక్షేమ రాజ్యస్థాపన(లేదా) శ్రేయోరాజ్య స్థాపన
సి) పెట్టుబడిదారి వ్యవస్థను రూపొందించడం
డి) కమ్యూనిస్ట్ వ్యవస్థను రూపొందించడం
3. **ఆదేశిక సూత్రాలను ఐర్లాండ్ ఏ దేశం నుంచి స్వీకరించింది?**
ఎ) రోమ్ బి) అమెరికా సి) స్పెయిన్ డి) రష్యా
4. **ఆదేశిక సూత్రాలను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?**
ఎ) రెండో భాగం 5 నుంచి 11 ఆర్టికల్ వరకు
బి) మూడో భాగం 12 నుంచి 35 ఆర్టికల్ వరకు
సి) నాలుగో భాగం 36 నుంచి 51 ఆర్టికల్ వరకు
డి) 4(ఎ) భాగం, 51(ఎ) ఆర్టికల్
5. **ప్రభుత్వ విధానాలను రూపొందించడం, వాటిని అమలులో వేటిని ప్రాథమికాలుగా భావిస్తారు?**
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు
6. **ఆదేశిక సూత్రాలకు చట్ట సంరక్షణ లేదు, వీటిని కోర్టుల ద్వారా అమలు పరచడానికి వీలు లేదు అని తెలిపే అధికరణం?**
ఎ) 36వ బి) 37వ సి) 38వ డి) 39వ
7. **మన రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు వేటి ప్రభావ ఫలితం?**
ఎ) సామ్యవాద భావాలు బి) ప్రాథమిక హక్కులు
సి) ప్రాథమిక విధులు డి) పైవన్నీ
8. **మన రాజ్యాంగ పీఠికలో 'సామ్యవాద' అనే పదాన్ని ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా చేర్చారు?**
ఎ) 1956, 7వ రాజ్యాంగ సవరణ
బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
9. **సామ్యవాదాన్ని అమలుచేయడానికి రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలు?**
ఎ) విధివిధానాలు బి) ప్రాథమిక విధులు
సి) ప్రాథమిక హక్కులు డి) ఆదేశిక సూత్రాలు
10. **ఆదేశిక సూత్రాలను ఏ ప్రభుత్వమైనా విస్మరిస్తే వారు ఎన్నికల కాలంలో ప్రజల ముందు జవాబుదారిగా నిలవాల్సి ఉంటుందని వ్యాఖ్యానించింది?**
ఎ) గాంధీ బి) నెహ్రూ సి) పటేల్
డి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
11. **ఆదేశిక సూత్రాలు రాజ్యాంగ ప్రవేశికలో ఉదహరించిన ఆశయాలను పోలి ఉంటాయని అన్నది?**
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) బి.ఎన్.రావు
సి) ఎన్.గోపాలస్వామి డి) గాంధీజీ
12. **ఆదేశిక సూత్రాలు శాసన వ్యవస్థకు కరదీపం వంటిదని పేర్కొనది?**
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) ఎన్.గోపాలస్వామి
సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు
13. **ఆదేశిక సూత్రాలను వాస్తవమైన మానసిక ప్రవృత్తుల చెక్కకుంటే అని ఎవరు అన్నారు?**
ఎ) ఎం.సి.సెతల్వాడ్ బి) కె.ఎం.మున్షీ
సి) ఎం.సి.చాగ్లా
డి) ఎన్.గోపాలస్వామి అయ్యంగార్
14. **భారత ప్రభుత్వం నిర్దేశిక నియమాలను నిజాయతీగా అమలుచేస్తే భారతదేశం ఒక భూతల స్వర్గం అవుతుందని పేర్కొనది?**
ఎ) గాంధీ బి) ఎం.సి.చాగ్లా
సి) అంబేద్కర్ డి) ఎం.సి.సెతల్వాడ్
15. **బలహీనవర్గాల విద్య, ఆర్థిక స్థితిగతులు మెరుగుదల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపే నిబంధన?**
ఎ) 44వ బి) 45వ సి) 46వ డి) 47వ
16. **ఆదేశిక సూత్రాల్లో ఏ అధికరణం గ్రామపంచాయతీల ఏర్పాటును సూచిస్తుంది?**
ఎ) 40 బి) 41 సి) 42 డి) 43
17. **స్త్రీ, పురుషులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలి అని ఏ అధికరణం తెలుపుతుంది?**
ఎ) 38 బి) 39 సి) 39(డి) డి) 39(ఇ)
18. **రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు ఏ రాష్ట్రానికి వర్తించవు?**
ఎ)జమ్మూకశ్మీర్ బి) అరుణాచల్‌ప్రదేశ్
సి) సిక్కిం డి) అస్సాం
19. **గోవధను నిషేధించిన రాష్ట్రాలు?**
ఎ) ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్
బి) ఆంధ్రప్రదేశ్, కర్ణాటక
సి) తమిళనాడు, జమ్మూకశ్మీర్
డి) మహారాష్ట్ర, తెలంగాణ
20. **గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?**
ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ

21. **మత్తుమందులు, మత్తు పానీయాలను నిషేధించి ప్రజారోగ్యాన్ని సంరక్షించాలి అని తెలిపే అధికరణం?**
ఎ) 39వ బి) 47వ సి) 48వ డి) 50వ
22. **సంపూర్ణ మద్యపాన నిషేధం అమల్లో ఉన్న రాష్ట్రం?**
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
సి) తెలంగాణ డి) గుజరాత్
23. **ఒకే శిక్షాస్మృతి అమల్లో ఉన్న రాష్ట్రం?**
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కేరళ సి) గోవా డి) తెలంగాణ
24. **కార్మికులకు కనీస వేతనం, కనీస పనిగంటలు కల్పించాలని తెలిపే అధికరణం?**
ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ
25. **మహిళలకు ప్రసూతి సౌకర్యం కల్పించాలని తెలిపే అధికరణం?**
ఎ) 42వ బి) 43వ సి) 44వ డి) 45వ
26. **దేశంలోని పౌరులందరికీ ఒకే శిక్షాస్మృతిని అమలు చేయాలని తెలిపే అధికరణం?**
ఎ) 40వ బి) 44వ సి) 50వ డి) ఏదీకాదు
27. **ఆరేళ్లలోపు బాలబాలికలకు అందించే బాలబడి విద్యను ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 45వ అధికరణంలో చేర్చారు?**
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
28. **చారిత్రక కట్టడాలను, ప్రదేశాలను సంరక్షించాలని, జాతీయ వస్తువులను పరిరక్షించాలని ఏ అధికరణం తెలుపుతుంది?**
ఎ) 48వ బి) 49వ సి) 50వ డి) 51వ
29. **ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ఆదేశిక సూత్రాల్లో అదనపు సూత్రాలను చేర్చారు?**
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
30. **యువతీయువకులు, బాలబాలికలు దురలవాట్లకు లోనుకాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని తెలిపే నిబంధన?**
ఎ) 39(ఎ) బి) 39(ఇ) సి) 39(ఎఫ్) డి) 39వ
31. **రాజ్యాంగంలో ఏ అధికరణం నిరుద్యోగ భృతిని కల్పించాలని తెలుపుతుంది?**
ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ
32. **వృద్ధాప్య పెన్షన్ ఏ అధికరణం ప్రకారం కల్పించాలి?**
ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ
33. **ఆంధ్రప్రదేశ్‌లో వృద్ధాప్య పెన్షన్‌ను కల్పించిన మొదటి ముఖ్యమంత్రి?**
ఎ) కోట్ల విజయభాస్కరరెడ్డి బి) నీలం సంజీవరెడ్డి
సి) వై.ఎస్.రాజశేఖరరెడ్డి డి) ఎన్.టి.రామారావు



కొమ్ము సుందర్‌రాజు
పాలిటీ ఫ్యాకల్టీ

34. **ఆదేశిక సూత్రాలకు సంబంధించి ఆర్టికల్ 41లో లేనిది?**
ఎ) ఆశ్రయ హక్కు బి) పని హక్కు
సి) విద్య హక్కు
డి) ప్రభుత్వ సహాయ హక్కు
35. **ప్రపంచ శాంతికి కృషి చేయడం, అంతర్జాతీయ శాంతిభద్రతలను పెంపొందించుకోవాలని తెలిపే అధికరణం?**
ఎ) 50వ బి) 51వ సి) 51(ఎ) డి) ఏదీకాదు
36. **పేదలకు ఉచిత న్యాయసహాయం గురించి తెలిపే అధికరణం?**
ఎ) 38వ బి) 39వ సి) 39(ఎ) డి) 43(ఎ)
37. **యుపిఎ ప్రభుత్వం ఏ అధికరణం ప్రకారం 100 రోజుల ఉపాధి హామీ పథకాన్ని కల్పించింది?**
ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ
38. **వెట్టిచాకిరి నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?**
ఎ) 1973 బి) 1974 సి) 1975 డి) 1976
39. **నిరుద్యోగ భృతిని అందిస్తున్న రాష్ట్రాలు?**
ఎ) పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్
బి) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ
సి) కర్ణాటక, తమిళనాడు డి) మహారాష్ట్ర, బీహార్
40. **ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వికలాంగులకు ఎంత పెన్షన్ ఇస్తున్నారు?**
ఎ) రూ.500 బి) రూ.1000
సి) రూ.1200 డి) రూ.1500
41. **వికలాంగులకు భృతిని కల్పిస్తున్న రాష్ట్రాలు?**
ఎ) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, సిక్కిం
బి) మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యాన
సి) గోవా, కేరళ, నాగాలాండ్ డి) పైవన్నీ
42. **నిర్దేశిక నియమాలు రాజ్యాంగానికి ప్రాణవాయువు వంటిది అని అన్న దౌత్యవేత్త, న్యాయకోవిదుడు ఎవరు?**
ఎ) ఎల్.ఎం.సింఘ్వీ బి) కె.టి.షా
సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు
43. **ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఆదేశిక సూత్రాలకు ప్రాథమిక హక్కుల కంటే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు?**
ఎ) 1956, 7వ రాజ్యాంగ సవరణ
బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
44. **యాజమాన్యంలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించాలని తెలిపే అధికరణం?**
ఎ) 39వ బి) 39(ఎ) సి) 43(ఎ) డి) 48(ఎ)
45. **ఆదేశిక సూత్రాలను మూడు రకాలుగా వర్గీకరించిన పరిపాలన శాస్త్రవేత్త?**
ఎ) ఎం.పి.శర్మ బి) జి.ఎన్.జోషి
సి) ఎ, బి డి) ఎవరూ కాదు
46. **అడవులు, అటవీ జంతువుల సంరక్షణకు ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని తెలిపే అధికరణం?**
ఎ) 39(ఎ) బి) 43(ఎ) సి) 48(ఎ) డి) 50
47. **వ్యవసాయం, పశుగణాభివృద్ధిని శాస్త్రీయ పద్ధతుల్లో అభివృద్ధి చేయాలని తెలిపే అధికరణం?**
ఎ) 48వ బి) 48(ఎ)వ సి) 49వ డి) 50వ
48. **కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పౌరులకు పౌష్టికాహారం అందించాలని ఏ అధికరణం తెలుపుతుంది?**
ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ

సమాధానాలు

1) ఎ	8) బి	15) సి	22) డి	31) బి	40) డి
2) బి	9) డి	16) ఎ	23) సి	32) బి	41) ఎ
3) సి	10) డి	17) సి	24) సి	33) డి	42) ఎ
4) సి	11) ఎ	18) ఎ	25) ఎ	34) ఎ	43) బి
5) సి	12) సి	19) ఎ	26) బి	35) బి	44) సి
6) బి	13) డి	20) సి	27) డి	36) సి	45) సి
7) ఎ	14) బి	21) బి	28) బి	37) ఎ	46) సి
			29) ఎ	38) సి	47) ఎ
			30) సి	39) ఎ	48) బి

అడ్మిషన్స్

బిఐఆర్ఇడి

హైదరాబాద్ రాజేంద్ర నగర్‌లోని బ్యాంకర్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ అండ్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ (బిఐఆర్ఇడి)- గ్రామీణ యువకుల కోసం ఉచిత స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోంది.
శిక్షణాంశాలు: మొబైల్ సర్వీసింగ్/ యంయస్ ఆఫీస్/ అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ నెట్‌వర్కింగ్ / ఎలక్ట్రీషియన్ & వ్యవసాయ పంపుసెట్ రిపెయిర్
అర్హత: శిక్షణాంశాన్ని అనుసరించి పదోతరగతి/ ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 19 నుంచి 30ఏళ్ల మధ్య ఉండాలి. ఎంపికైన అభ్యర్థులకు ఉచిత భోజన, వసతి సౌకర్యాలను కల్పిస్తారు.
శిక్షణ కార్యక్రమాల తేదీలు: సెప్టెంబరు 13 నుంచి నవంబరు 7 వరకు
ప్రస్తుతం చదువు కొనసాగిస్తున్నవారు, బిఇడి/ ఇంజనీరింగ్/ ఎంబిఏ/ ఎంసిఏ పూర్తిచేసినవారు, ఆరోగ్య సమస్యలు ఉన్నవారు దరఖాస్తుకు అనర్హులు.
వెబ్‌సైట్: www.bired.org

JOBS ఉద్యోగాలు

ఐటిబిపిఎఫ్


ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపిఎఫ్)- సబ్ ఇన్‌స్పెక్టర్ (ఓవర్‌సీర్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21(పురుషులకు 18, మహిళలకు 3 పోస్టులు కేటాయించారు)
వయసు: సెప్టెంబరు 22 నాటికి 20 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: మెట్రిక్యులేషన్ + డిప్లొమా(సివిల్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: రిక్రూట్‌మెంట్ టెస్ట్, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 23 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22
వెబ్‌సైట్: www.recruitment.itbpolice.nic.in

పారదీప్ పోర్ట్ ట్రస్ట్

పారదీప్ పోర్ట్ ట్రస్ట్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఖాళీలు: 8
పోస్టులు: చీఫ్ మేనేజర్ 4, సీనియర్ మేనేజర్ 2, మేనేజర్ 2
విభాగాలు: ఇన్వర్మేషన్/ కమ్యూనికేషన్ & ట్రేడ్ ఫెసిలిటేట్/ఎన్విరాన్‌మెంట్ & సేఫ్టీ/ బిజినెస్ డెవలప్‌మెంట్ & ట్రేడ్ ప్రమోషన్/ కార్పొరేట్ రిలేషన్ & కమ్యూనికేషన్స్
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
చిరునామా: Secretary, Paradip port Trust, Administrative Building, Paradip - 754142, Jagatsinghpur Dt, Odisha
వెబ్‌సైట్: www.paradipport.gov.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, డిప్యూటీ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్(ఫ్లెక్సీ పూల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీ పూల్)28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in





అభివాదం చేస్తున్న జాక్టో ప్రతినిధులు

జిల్లా 'జాక్టో' ఆవిర్భావం

● 28న కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన

కరీంనగర్ టౌన్: ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం లక్ష్యంగా జిల్లా జాయింట్ ఆక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్ (జాక్టో) ఆవిర్భవించింది. స్థానిక పురాతన ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎస్‌టీయుఎస్, పీఆర్‌టీయుటి, టీడీటీఎఫ్, టీటీఎఫ్, ఎస్‌యుటీఏ, ఎస్ఎల్‌టీఏ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో జాక్టోను ఏర్పాటు చేసుకున్నారు. సమావేశంలో ఆయా సంఘాల బాధ్యులు సుంకెశీల ప్రభాకర్‌రావు, కటకం రమేశ్, పల్లెపాటి వేణుగోపాల్‌రావు, ఎస్. రాజమౌళి, బానోతు మోహన్‌నాయక్, కోల రాజమల్లు, ఎం.ఎ.ఖాద్రీ, చొల్లేటి శ్రీనివాస్, శ్రీశైలం, సర్వర్ బియాభానీ తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకులను పూజించాలి...

● జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ

కరీంనగర్ టౌన్: అందరూ మట్టితో తయారుచేసిన వినాయకులకు పూజించాలని జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ అన్నారు. మంగళవారం ఉదయం జడ్పీ సమావేశ మందిరంలో మట్టి వినాయక విగ్రహాలను రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్ రసమయి బాలకిషన్, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావుతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జడ్పీ ఆధ్వర్యంలో కాలుష్య నియంత్రణ మండలి ద్వారా 1,750 మట్టి వినాయకులను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. యువజన సంఘాలు, గణేశ్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకునే భక్తులు, కుటుంబాలు కూడా జిల్లా ప్రజా పరిషత్‌కు వచ్చి మట్టి వినాయకుల ప్రతిమలు తీసుకుపోవచ్చని సూచించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో పద్మజారాణి, రామడుగు జడ్పీటీసీ వీర్ల కవిత, బెజ్జంకి జడ్పీటీసీ తన్నీరు శరత్‌రావు, మేడిపల్లి ఎంపీపీ జమున, కరీంనగర్ డెవలప్‌మెంట్ ఫోరం అధ్యక్షుడు తుల రాజేందర్, జడ్పీ అకౌంట్ ఆఫీసర్ శ్రీనివాస్, పర్యవేక్షకులు శ్రీనివాస్, అశోక్, రాజేందర్ రెడ్డి, జగదీశ్వరాచారి, సీసీ రాజిరెడ్డి పాల్గొన్నారు.



మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు



పటిష్ట బందోబస్తు

గణేశ్ నవరాత్రోత్సవాలు, బక్రీద్ వేడుకలకు

- కరీంనగర్ రేంజ్ డీఐజీ సి రవివర్మ



సమావేశానికి హాజరైన పోలీసు అధికారులు

కరీంనగర్ క్రైం : గణేశ్ నవరాత్రోత్సవాలు, బక్రీద్ పండుగల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని కరీంనగర్ రేంజ్ డీఐజీ సి రవివర్మ పోలీసు అధికారులను ఆదేశించారు. మంగళవారం కమిషనరేట్ కేంద్రంలోని ఉమేష్ చద్ర కాన్ఫరెన్స్ హాల్‌లో కరీంనగర్, రామగుండం కమిషనరేట్లు, జగిత్యాల, సిరిసిల్ల జిల్లాలోని పోలీసు అధికారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కరీంనగర్ రేంజ్ డీఐజీ సి రవివర్మ మాట్లాడుతూ గణేశ్ నవరాత్రోత్సవాల ప్రారంభం నుంచి నిమజ్జనం వరకు శాంతి కమిటీ సభ్యుల సహకారం తీసుకోవాలన్నారు. నవరాత్రోత్సవాలు ముగిసేంత వరకు రేయింబవళ్ళు పెట్రోలింగ్ చేయాలన్నారు. నిమజ్జనం కార్యక్రమం అర్ధరాత్రి వరకు ముగిసేలా చర్యలు తీసుకోవాలన్నారు. విగ్రహాల ప్రతిష్టాపన కోసం నిర్వాహకులు అన్నిరకాల అనుమతులు తీసుకునేలా చూడాలన్నారు. ఆవుల రవాణ నియంత్రణ కోసం సరిహద్దుల్లో చెక్‌పోస్టులను ఏర్పాటు చేయాలని ఊచించారు. సమావేశంలో కరీంనగర్, రామగుండం కమిషనర్లు వీబీ కమలాసన్‌రెడ్డి, విక్రమ్‌జిత్ దుగ్గల్, జగిత్యాల, సిరిసిల్ల ఎస్‌పీలు అనంతశర్మ, విశ్వజిత్ కంపాటి, పెద్దపల్లి, మంచిర్యాల డీసీపీలు విజయేందర్‌రెడ్డి, జాన్‌వెస్లీ, ఏఎస్పీ సింధూశర్మ, ఏసీపీలు వి తిరుపతి, జె రామారావు, అశోక్‌కుమార్, ఎం రవీందర్‌రెడ్డి, చిన్నయ్య, డీఎస్పీలు మల్లారెడ్డి, చంద్రశేఖర్ అవధాని, కరుణాకర్ పాల్గొన్నారు.

ఉపాధిహామీని ఎత్తివేయాలని ప్రభుత్వం కుట్ర

● ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు జి సంజీవరెడ్డి



మాట్లాడుతున్న జాతీయ అధ్యక్షుడు జి సంజీవరెడ్డి

గణేశ్‌నగర్: గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించి ఆదుకోవాలని యూపీఏ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎత్తవేయాలని కుట్ర పన్నుతున్నాయని ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు జి సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కళాభారతిలో జిల్లా అధ్యక్షుడు వి గణేశ్‌బాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం 24 వేలు ఇవ్వాలన్నారు. వారికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఉపాధిహామీ కార్మికులకు ఏడాదికి 200 రోజులు పని కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాబర్ సలీం, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వి గణేశ్, మాజీ ఎమ్మెల్యే అరవింద్‌రెడ్డి, నర్సింగ్, యాదగిరి, శ్రీనివాస్, మొగిలి, శ్రీనివాస్, లావణ్య, పవన్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.





పత్తిలో యాజమాన్య పద్ధతులు

శంకరపట్నం: రెండు రోజులుగా భారీ వర్షాలు కురిసాయి. వర్షాలతో పంటలు దెబ్బతింటాయి. ప్రస్తుతం పత్తి పంట కు ఈ వర్షం ఉపయోగపడుతుంది. ఈ పదను 20 రోజుల వరకు పంటకు సరిపోతుందని మానకొండూర్ ఏడీఏ శ్రీనివాస్ తెలిపారు.

● తక్షణం చేపట్ట వలసిన చర్యలు:

1) అంతర కృషి చేయాలి: పత్తి చేనులో ముందుగా కలుపు తీసివేయ్యాలి. ఒక వేళ పదను ఎక్కువగా వుండి గుంటకలు లేదా మనుషుల ద్వారా కలుపు తీయ లేని ప రిస్థితిలో రసాయన కలుపు నివారణ మందు పిచికారీ చే యాలి. ఎకరానికి 250 మిల్లీ లీటర్ల హిట్ విడ్ +టార్గసూపర్ 400మి.లీ. చొప్పున 200 లీ. నీటిలో కలిపి పత్తి సాళ్ల మధ్య భూమి బాగా తడిచేటట్టుగా పిచికారీ చేయాలి. మొక్కలపై మందు పడినా ఏ మాత్రం హాని జరుగదు.

2)ఎరువుల యాజమాన్యం: కలుపు తీసిన తరువాత ఎకరానికి 25 కిలోల యూరియా+15 కిలోల పొటాష్ వేసి మట్టి కప్పేటట్లుగా గుంటక లేదా చిన్న నాగలి నడపాలి. లేకపోతే ఎరు వు ఆవిరై మొక్కకు పోషకాలు అందవు. నల్ల భూముల్లో నీరు నిలి చి పంట ఎర్రబడినప్పుడు నీటిని కాలువలు చేసి తీసి వేసి 19:19:19 10 గ్రాముల యూరియా లేదా 20 గ్రాములు ఒక లీట రు నీటికి కలిపి పిచికారి చేస్తే పచ్చబడి మాములు స్థితికి వ స్తుంది. తరువాత పై విధముగా యూరియా, పొటాష్ వేసుకోవాలి.

●ఎట్టి పరిస్థితుల్లోనూ కాంప్లెక్స్ ఎరువులను ప్రస్తు తం పత్తిలో వాడవద్దు(డీఏపీ, 17:17:17:, 28:28:0, 14: 15:14, 20:20:0 మొదలైనవి). దీంతో చెట్టు బాగా పెరిగి పూత కొంత తగ్గిపోయి, బాగా చీడపీడలు ఆశిస్తాయి.

● కొన్ని చోట్ల గులాబీ రంగు పురుగులు(పింక్ బోల్‌వామ్) పంటను ఆశిస్తున్నాయి. దీనిని గమనించడానికి ఎకరానికి 8 లింగార్షక బుట్టలు 50 మీటర్ల ఎడంగా పొలం అంతా అమర్చాలి. బుట్టల్లో రెక్కల పురుగులు పడినట్లయితే రాబోయే రోజుల్లో పంటకు పురుగు ఆశిస్తుందని తెలుసుకోవచ్చు. రోజు బుట్టలను చూడాలి. బుట్టలోని ఎర(టార్) 30 రోజులకు ఒకసారి మార్చాలి. బుట్టల్లో పురుగులు కనబడగానే వాటిని చంపివేసి పంటపై 150 పీఎమ్ వేపనూనె 5 మి.లీ ఒక లీటరు నీటి చొప్పున పంట బాగా తడిచేటట్లుగా పిచికారి చేయాలి. లేకపోతే గుడ్డి పత్తి వస్తుంది. పొలంలో బెండ, తుత్తుర మొక్కలు లేకుండా చూసుకోవాలి.

వర్షం తగ్గిన తరువాత పత్తిలో సస్యరక్షణ తీసుకోవాలి

శ్రీనివాస్, ఏడీఏ, మానకొండూర్





వర్షం తగ్గిన తరువాత పత్తిలో సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి. ఈ వర్షం కారణంగా పచ్చదోమ, తెల్లదోమ తీవ్రమవుతుంది. పత్తిలో నీరు నిల్వ ఉండడం వల్ల ఎర్రబారిపోతుంది. తక్షణమే యూరియా మందును పిచికారి చేయాలి. పత్తి పంటలో నీళ్లు లేకుండా చూసుకోవాలి.

ముంచుకొచ్చిన ముప్పు..

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : రెండు పంటలకు నీరందించిన శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి నీరు ఎప్పుడు వస్తుందా అని రైతులు ఎదురు చూసే పరిస్థితి వచ్చింది. ఎగువన గోదావరిపై ప్రాజెక్టులు నిర్మించ డంతో ఎస్సారెస్పీలోకి నీరు రావడం లేదు. వర్షాలు కురిసినా ప్రాజెక్ట్‌లోకి నీరు రాక ఒక్కోమారు ఒక్క పంటకు కూడా అందలేదు. సుప్రీంకోర్టు చొరవ తీసుకోవడంతో యేటా ఆరు మాసాల పాటు గేట్లు తెరుస్తున్నా నిల్వ నీరు లేక నారుమడులకు కూడా సరిపోవడం లేదు.



బాబ్లీ ప్రాజెక్టు

● ఎస్సారెస్పీ ఆయకట్టు రైతులకు కష్టాలు

● ఒక్కోయేడు ఒక్క పంటకు కూడా అందని సాగునీరు

● సుప్రీం కోర్టు జోక్యంతో కాస్త ఉపశమనం

ఎస్సారెస్పీ ఎగువన 12 ప్రాజెక్ట్‌లు

శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నిర్మాణం 1963లో ప్రారంభమైనప్పటికీ, 1975 నుంచి పూర్తి స్థాయిలో నీటి సరఫరా చేశారు. మహారాష్ట్రలోని నాసిక్ జిల్లా త్రయంబకేశ్వర్ వద్ద జన్మించిన గోదావరి మొత్తం 1465 కి.మీ. ప్రవహిస్తుంది. మహారాష్ట్రలో 694 కి.మీ., తెలంగాణలో 650 కి.మీ. ఆంధ్రప్రదేశ్‌లో 114 కి.మీ. ప్రవహిస్తుంది. 1980 జూలై 7న ఇచ్చిన ట్రిబ్యునల్ ప్రకారం మహారాష్ట్ర 888.90 టీఎంసీలు గోదావరి నీటిని వాడుకోవాల్సి ఉండగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 1172.78 టీఎంసీలు వాడుకోవాల్సి ఉంది. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ సామర్థ్యం 112 టీఎంసీ(1091 అడుగులు)లతో నిర్మించారు. ప్రస్తుతం ప్రాజెక్ట్ 90.31 టీఎంసీల నీటిని నిల్వ చేసే పరిస్థితి ఉంది. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ఎగువన 11.4 టీఎంసీలు నిల్వ చేసే విష్ణుపురి ప్రాజెక్ట్ ఉండగా, జైక్వాడ్ ప్రాజెక్ట్ దిగువన 12 ప్రాజెక్ట్‌లను నిర్మించారు. అప్పీగావ్(0.24 టీఎంసీలు), హిరోడ్‌పూర్, జోగ్లాదేవి(0.32 టీఎంసీలు), ముంగ్రోల్(0.83 టీఎంసీలు), రాజా తక్లీ(0.82 టీఎంసీలు), ధాలేగావ్(0.42 టీఎంసీలు), ముగ్ధల్(0.36 టీఎంసీలు), మూలీ(0.32 టీఎంసీలు), లోనీ సావంగి (1.00 టీఎంసీ), డిగ్రాస్(1.70 టీఎంసీలు), అందూరా(0.32 టీఎంసీలు), బాబ్లీ(2.74 టీఎంసీలు) ప్రాజెక్ట్‌లు నిర్మించారు. నిజానికి ఈ 12 ప్రాజెక్ట్‌ల సామర్థ్యం 9.08 టీఎంసీలే కలిగి ఉన్నప్పటికీ లిఫ్ట్‌ల ద్వారా పెద్ద ఎత్తున నీటిని తరలిస్తున్నారు. ఈ విషయంలోనే అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్ర సర్కార్‌తో గొడవకు దిగింది.

మహారాష్ట్రకు అనుకూలంగానే కోర్టు తీర్పు...

శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ఎగువ భాగంలో మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా ధర్మాబాద్ సమీపంలోని గోదావరి నదిపై అక్కడి ప్రభుత్వం బాబ్లీ ప్రాజెక్ట్ నిర్మించింది. దీనికి గేట్లు అమర్చడంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌లోకి నీరు రాకుండా పోతోందని పెద్ద ఎత్తున ఆందోళనలు జరిగాయి. రెండు రాష్ట్రాల మధ్య జల వివాదం జరుగడంతో ఈ సమస్యపై అప్పట్లో సుప్రీంకోర్టులో కేసు వేశారు. మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్(ఉమ్మడి) రాష్ట్రాల వాదనలు విన్న సుప్రీంకోర్టు 2013 ఫిబ్రవరిలో మహారాష్ట్ర ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పునిచ్చింది. దీని ప్రకారం జూలై 1 నుంచి బాబ్లీ గేట్లు 4 మాసాల పాటు ఎత్తివేయాలని, అక్టోబర్ 28న మూసివేయాలని ఆదేశించింది. ఎగువ ప్రాంతంలో నిలిచిపోయిన నీటిని మార్చి 1న బాబ్లీ ప్రాజెక్ట్ నుంచి శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌లో విడుదల చేయాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో పేర్కొంది. అప్పటి నుంచి జూలై 1న గేట్లు తెరిచి నాలుగు మాసాల పాటు నీటిని వదులుతున్నారు. ముగ్గురు సభ్యులు గల కమిటీ దీనిని పర్యవేక్షిస్తుంది.

ఎగువన ప్రాజెక్ట్‌ల నిర్మాణంతో ఆయకట్టు తగ్గింది..

బొడ్డు లక్ష్మణ్, ఎస్సారెస్పీ మాజీ చైర్మన్, జగిత్యాల



శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ఎగువ ప్రాంతంలో మహారాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్ట్‌ల వల్ల ఆయకట్టు తగ్గింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు బాబ్లీ గేట్లు ఎత్తుతున్నా అందులో నీరు నిల్వ లేకపోవడం వల్ల ఇన్‌ఫ్లో రావడం లేదు. ఒకప్పుడు వర్షాలు బాగా కురియడంతో ప్రాజెక్ట్‌లో పుష్కలంగా నీరు ఉండేది. వర్షాభావ పరిస్థితుల వల్ల ఆయకట్టు రైతుల పరిస్థితి రోజురోజుకు ఇబ్బందికరంగా మారింది.

జాడ లేని నీరు



శ్రీరాంసాగర్ ఎగువ ప్రాంతంలో మహారాష్ట్ర సర్కార్ కట్టిన ప్రాజెక్ట్‌ల వల్ల శ్రీరాంసాగర్ ఉనికి కోల్పోయే పరిస్థితి వచ్చింది. జైక్వాడ్ ప్రాజెక్ట్ దిగువన ధర్మాబాద్ మధ్య ప్రాంతంలో ఉన్న గోదావరి ప్రాంతంపై మహారాష్ట్ర ప్రభుత్వం 12 ప్రాజెక్ట్‌లను నిర్మించింది. పెద్ద మొత్తంలో లిఫ్ట్‌లను ఏర్పాటు చేసి నీటిని తోడేస్తుండటంతో ప్రాజెక్టులోకి నీరు రాలేదు. ప్రాజెక్ట్ నుంచి పూర్తి స్థాయిలో 1975 నుంచి నీటిని విడుదల చేశారు. 1985లో, 1986లో, 1987లో, 1988లో వరుసగా ప్రాజెక్ట్‌లో నీరు లేక ఇబ్బందికర పరిస్థితులు వచ్చాయి. ఆ తర్వాత 1993, 1994, 1995లో కూడా వరుసగా మూడేళ్లు వర్షాభావ పరిస్థితులతో ప్రాజెక్ట్ నుంచి పంటలకు నీరు విడుదల కాలేదు. ఇలాంటి పరిస్థితే మరోమారు 1998, 2005లో కూడా ఎదురైంది. ఆ తర్వాత 2013, 2014, 2015లో కూడా వరుసగా శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌లో నీరు లేక పంటలకు సాగునీరు అందలేదు. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ద్వారా మొదటి దశ కింద 9,68,640 ఎకరాలకు 106.95 టీఎంసీల నీరు అందించాలని నిర్ణయించారు. నిజామాబాద్ జిల్లాలోని లక్ష్మికాలువ కింద 21,866 ఎకరాలు, కాకతీయ కాలువ కింద 11,024 ఎకరాలు, ఆదిలాబాద్ జిల్లాకు సరస్వతి కాలు వ ద్వారా 34,967 ఎకరాలు, ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు కాకతీయ కాలువకు 5,36,328 ఎకరాలు, వరంగల్ జిల్లాకు కాకతీయ కాలువ ద్వారా 3,64,078 ఎకరాలకు సాగునీరు అందించాలని నిర్ణయించారు. కానీ ఎగువ ప్రాంతంలో మహారాష్ట్ర ప్రభుత్వం కట్టిన ప్రాజెక్ట్‌లకు తోడు వర్షాభావ పరిస్థితుల వల్ల 7 లక్షల నుంచి 8 లక్షల ఎకరాలకు మాత్రమే నీరందింది.

మూలనపడ్డ స్వచ్ఛభారత్ చెత్త రిక్షాలు

డంపింగ్ యార్డులు, సిబ్బంది లేక నిరుపయోగం

మంథనిరూరల్: కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీలకు మంజూరు చేసిన చెత్తను తీసుకెళ్లే రిక్షాలు మూలన పడ్డాయి. మండలంలోని గ్రామ పంచాయతీలకు 53 రిక్షాలను ప్రభుత్వం మంజూరు చేసింది. మంథని పట్ట ణానికి 10, గుంజపడుగుకు 5 రిక్షాలతోపాటు మిగతా గ్రామ పంచాయతీలకు జనాభా ప్రకారంగా ఒకటి నుంచి మూడు రిక్షాలను అధికారులు అందజేశారు. మం థని మినహా ఎక్కడ రిక్షాల వాడకం లేదు. దీంతో అధికారులు కేటాయించిన రిక్షాలు గ్రామ పంచాయతీల ఆవరణలో చెట్ల కింద, ఆరు బయట పనికి రాకుండా పోతున్నాయి. ఉపాధి హామీ పథకం కింద కూలీలను ఏర్పాటు చేసుకొని చెత్తను డంపింగ్ యార్డులకు తర లించాల్సి ఉంది. ఈ పనికి ఉపాధిహామీ కూలీలు రాకపోవడం, చెత్త డంపింగ్ యార్డులు గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేయక పోవడంతో కేంద్ర ప్రభుత్వం అందజేసిన చెత్తా రిక్షాలు నిరుపయోగంగా మారుతున్నాయి. గ్రామ పంచాయతీల్లో సపాయిల కొరత కారణంగా తాము రిక్షాలను వాడలేక పోతున్నామని సర్పంచ్‌లు తెలియజేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం గ్రామాల్లో పారిశుధ్యాన్ని పాటించి స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యం ఆదిలోనే నీరుగారి పోతోంది.



కన్నాల జీపీ ఆవరణలో నిరుపయోగంగా ఉన్న రిక్షాలు

డంపింగ్ యార్డులు లేక ఇబ్బందులు

మాచీడి రమేష్, సర్పంచ్, కన్నాల.



గ్రామాల్లో డంపింగ్ యార్డులు, సిబ్బంది లేక పోవడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. గ్రామ పంచాయతీల్లో డంపింగ్ యార్డులు లేక పోవడం, పని చేసే సిబ్బంది కొరత కారణంగా అన్ని గ్రామ పంచాయతీల్లో రిక్షాలు నిరుపయోగంగా మారాయి.

సిబ్బందిని నియమించాలి

సురేష్, లక్కెపూర్.



గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య సిబ్బందిని ప్రభుత్వం నియమించాలి. అప్పుడే ప్రభుత్వం అనుకున్న లక్ష్యం నెరవేరుతుంది. గ్రామాలకు రిక్షాలు కేటాయించారు. కాని సిబ్బంది లేక పోవడంతో చాలా చోట్ల రిక్షాలు పని చేయడం లేదు. ఉపాధిహామీ కూలీలకు బదులు ప్రత్యేక సిబ్బందిని నియమిస్తే లక్ష్యం నెరవేరుతుంది.

● ఆదర్శంగా నిలుస్తున్న పెద్దలింగాపూర్

● ప్రభుత్వ సంస్థలకు స్థలాల విరాళాలు

● ప్రతి ఏటా విద్యార్థులకు ప్రోత్సాహకాలు

ఊరికి ఉపకారులు..

ఇల్లంతకుంట : గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ఎవరో ఒకరు ముందుకు రావాలి. అలా వచ్చిన వారు మాటలతో పరిమితం కాకుండా ఆచరణలో చూపించినట్లయితేనే ప్రజల హృదయాల్లో నిలచిపోతారు. ఇలాంటి వ్యక్తులు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్‌లో కనిపిస్తారు. ఊరికి ఉపకారం చేసి పలువురి చేత మన్నన లు అందుకుంటున్నారు. గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు స్థలం కోసం 1982లో గ్రా మస్థులు సమావేశం అయ్యారు. పాఠశాల కోసం ఒలాద్రి మహేందర్‌రెడ్డి అనే వ్యక్తి తనకున్న భూమిలో నుంచి 60 గుంటల భూ మిని పాఠశాలకు తన తండ్రి అయిన వెంటరెడ్డి పేరుమీదుగా ఇవ్వడానికి ముందుకు వచ్చాడు.. దీంతో ఇదే స్థలంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఏర్పాటు చేశారు. రైతులు లోవోల్టేజి సమస్యతో బాధపడుతుండటంతో అప్పటి నాయకులు విద్యుత్ సబ్‌స్టేషన్ కావాలని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లారు. సబ్‌స్టేషన్ కోసం స్థలం ఉన్నట్లయితే పరిశీలిస్తామని అధికారులు బదులిచ్చారు. దీంతో గ్రామానికి చెందిన మాతిరెడ్డి రాంచంద్రారెడ్డి తన భూమిలో నుంచి 40 గుంటల స్థలాన్ని తన కుమార్తె రజిత పేరుమీదుగా 2003లో ప్రభుత్వానికి అప్పగించాడు. దీంతో ఈ ప్రదేశంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పడింది. ఇదే గ్రామానికి చెందిన గొల్ల మల్లారెడ్డి సెల్‌ఫోన్ టవర్ల కోసం స్థలాన్ని ఇవ్వడమే కాకుండా ఉత్తమ విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఆర్థికసాయం చేస్తున్నాడు..14సంవత్సరాల నుండి ప్రతి తరగతిలో మొదట వచ్చిన విద్యార్థులకు ప్రోత్సహకాలు ఇస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడు. ప్రతీయేట స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నగదు బహుమతిని మల్లారెడ్డి అందజేస్తుంటాడు. వీరే కాకుండా పాలకేంద్రం పక్షాన పూర్వ విద్యార్థులు పాఠశాలకు బెంచీలు వితరణ చేసి పలువురి మన్ననలు అందుకున్నారు. తోటి వారికిసాయం చేయడంలోనే ఆనందం ఉందని పేర్కొనే వీరు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.



దానం ఇచ్చిన ప్రదేశంలో నిర్మించిన సబ్‌స్టేషన్



దాతలు ఇచ్చిన స్థలంలో నిర్మించిన ఉన్నత పాఠశాల



విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న మల్లారెడ్డి (ఫైల్)

విద్యావంతులు కావాలని ఇస్తున్నాం

ఒలాద్రి మహేందర్‌రెడ్డి, స్థలదాత పెద్దలింగాపూర్



గ్రామంలో పాఠశాల ఏర్పాటుకు స్థలం లేకపోవడం వల్ల 1982లో స్థలాన్ని విరాళంగా ఇచ్చాం. విద్యావంతులు అయినప్పుడే అభివృద్ధి సాధ్యం అవుతుంది. ఉన్నత విద్యకోసం ఇతర ప్రాంతాలకు అప్పుడు వెళ్లేవారు కాదు. దీంతో గ్రామంలోనే ఉన్నత పాఠశాల ఏర్పాటుకు స్థలాన్ని విరాళంగా ఇచ్చాం.

రైతులకు అండగా నిలువాలనే లక్ష్యంతో..

మాతిరెడ్డి రాంచంద్రారెడ్డి, స్థలదాత పెద్దలింగాపూర్



రైతులు లోవోల్టేజీ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో గ్రామంలోనే సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించడంతో కుమార్తె రజిత పేరుమీదుగా స్థలాన్ని విరాళంగా ఇచ్చాం. విలువైన భూమి అయినా రైతుల ప్రయోజనాల కోసం ఇచ్చాం.. సబ్‌స్టేషన్ ఏర్పాటుతో సమస్యలు తీరాయి...

ఉత్తమ విద్యార్థులను ప్రోత్సహించాలని..:

మల్లారెడ్డి



పాఠశాలలో చదువుతున్న ఉత్తమ విద్యార్థులను ప్రోత్సహించాలని 14 సంవత్సరాలుగా కార్యక్రమాలు చేపట్టాం. విద్యలేక గ్రామంలో అనేక మంది నష్టపోయారు. దీంతో ప్రతి ఒక్కరికి ఉత్తమ విద్యార్థులుగా బహుమతులు గెలువాలనే పోటీ ఈ ఆర్థికసాయం వల్ల ఏర్పడింది. అందుకోసమే ప్రతీ సంవత్సరం నగదును అందిస్తున్నాం.